f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | గురువారం • 2-2-2023 • సంపుటి:7 • సంచిక:3 • పేజీలు:12 • వెల:రూ.5


HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

మాఘమాసం, గురువారం, తిథి: ద్వాదశి, సా.4.26 వరకు, నక్షత్రం: ఆరుద్ర, పూర్తిగా, వర్జ్యం: మ.12.48-2.36 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.27-11.13, మ.3.01-3.47 వరకు, రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వేతన జీవులకు ఊరట

2 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానం

రూ.7లక్షల వరకూ పన్ను రాయితీ



## 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ'కి కేటాయింపుల్లో కోత

2




# బడ్జెట్ రూ.45.03 లక్షల కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అమృత్ కాలానికి ఇది తొలి పద్దు అని వెల్లడించారు. సప్తర్షి(సప్త రుషుల) రీతిలోనే బడ్జెట్‌లో ఏడు అంశాలకు (సమ్మిళత వృద్ధి, చిట్ట చివరి వ్యక్తికి కూడా లబ్ధి చేకూరాలి, మౌలిక సదుపాయాలు- పెట్టుబడులు, సామర్థ్యాలను వెలికితీయడం, హరిత వృద్ధి, యువ శక్తి, ఆర్థిక రంగం బలోపేతం) ప్రాధాన్యం ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. అమృత కాలంలో ప్రవేశపెడుతున్న ఈ తొలి బడ్జెట్‌లో అన్ని వర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తొమ్మిదేళ్లలో ..మిగతా 2లో

- ప్రణాళికేతర వ్యయం రూ.25.59 లక్షల కోట్లు
- ప్రణాళికా వ్యయం రూ.19.44 లక్షల కోట్లు
- సామాన్యుల సాధికారతే లక్ష్యం
- ఏడు అంశాలకు ప్రాధాన్యం
- రక్షణ శాఖకు భారీగా కేటాయింపులు
- వృద్ధి రేటు 7 శాతంగా అంచనా
- 2047 లక్ష్యంగా పథకాలు
- ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- వేతన జీవులకు కొత్త పన్ను శ్లాబులు

## దేశాభివృద్ధికి బలమైన పునాది

ఇది అందరి ఆకాంక్షల బడ్జెట్

పేదలు, మధ్యతరగతి, రైతుల కలలు సాకారం

ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైతులు,గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ నిధులు కేటాయించినట్టు చెప్పారు. చారిత్రక బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు అని అన్నారు. విశ్వకర్మలకు తొలిసారి ..మిగతా 2లో

## వచ్చే ఆదాయం..




- మొత్తం పన్నుల రూపేణా వచ్చే ఆదాయం రూ.33.61 లక్షల కోట్లు
- కేంద్ర ఆదాయంలో రాష్ట్ర పన్నుల వాటా రూ.10.22 లక్షల కోట్లు
- ఇన్‌కం టాక్స్ రూపేణా వచ్చేది రూ.9.01 లక్షల కోట్లు
- జీఎస్టీ ద్వారా కేంద్రానికి వచ్చే ఆదాయం రూ.9.57లక్షల కోట్లు
- రూపాయి పోక..
- వివిధ రంగాల్లో కేంద్ర పథకాల కోసం రూ.14.68 లక్షల కోట్లు
- పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే వాటా రూ.5.13లక్షల కోట్లు

## శాఖల వారీగా కేటాయింపులు

- రక్షణశాఖ - రూ.5.94 లక్షల కోట్లు
- రోడ్డు, హైవేలు - రూ.2.70 లక్షల కోట్లు
- రైల్వే శాఖ - రూ.2.41 లక్షల కోట్లు
- పౌరసరఫరాల శాఖ - రూ.2.06 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి శాఖ - రూ.1.6 లక్షల కోట్లు
- వ్యవసాయ శాఖ - రూ.1.25 లక్షల కోట్లు
- రాష్ట్రాలకు వడ్డీ లేని రుణం కోసం రూ.13.7లక్షల కోట్లు
- నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కోసం రూ.19,700 కోట్లు
- ఎనర్జీ ట్రాన్సిషన్ కోసం రూ.38 వేల కోట్లు
- అర్బన్ ఇన్‌ఫ్రా ఫండ్ రూ.10వేల కోట్లు
- ఈ-కోర్టు ప్రాజెక్టు విస్తరణ కోసం మూడో విడత రూ. 7 వేల కోట్లు

## తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు ఇవే!




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశ ఆర్థిక వృద్ధిలో ఎంతో కీలకమైన 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఆశాదీపం అని బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు సంస్థలకూ కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు చేశారు. మొత్తంగా చూసుకుంటే ..మిగతా 2లో

## రైల్వేకు 2.40 లక్షల కోట్లు

- భారీగా కేటాయింపులు..
- ప్రీమియర్ రైళ్లలో మెరుగైన సదుపాయాలు
- ట్రాక్‌ల సామర్థ్యం పెంపునకు రూ.17,296 కోట్లు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: బడ్జెట్‌లో రైల్వేకు ఈ సారి కేంద్రం భారీగా కేటాయింపులు జరిపింది. గత బడ్జెట్‌లో రూ.1.4 లక్షల కోట్లు కేటాయించగా.. ఈసారి ఏకంగా రూ.2.40 లక్షలు కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2013-14లో జరిపిన కేటాయింపులతో పోలిస్తే 9 రెట్లు అధికమని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈసారి బడ్జెట్‌లో కొత్త రైళ్ల ప్రస్తావన లేనప్పటికీ.. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు భారీగా నిధులు వెచ్చించనున్నారు.రాజధాని, శతాబ్ది, హంసఫర్, తేజస్ వంటి ప్రీమియం రైళ్లలో సౌకర్యాల మెరుగుకు ఈ సారి బడ్జెట్లో పెద్దపీట వేశారు. ప్రయాణికులకు ఆహ్లాదకర ప్రయాణాన్ని అందించేందుకు దాదాపు వెయ్యికి పైగా కోచ్‌లను ఆధునికీకరించనున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ రైళ్ల కోసం వేగానికి ..మిగతా 2లో

## రైతులకు రూ.20 లక్షల కోట్ల రుణాలు

- పంట రుణాల లక్ష్యం 11 శాతం పెంపు
- శ్రీఅన్న కేంద్రంగా భారత్
- ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగానికి 'పీఎం-ప్రణామ్'
- వ్యవసాయ అంకురాలకు ప్రత్యేక నిధి

2



## కేంద్రానిది రైతు వ్యతిరేక బడ్జెట్


పేదలకు అన్యాయం, కార్పొరేట్లకు న్యాయం

తెలంగాణపై నిర్లక్ష్యం చూపారు: రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): కేంద్ర బడ్జెట్ పూర్తిగా రైతులకు, పేదలకు వ్యతిరేకంగా ఉన్నదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకానికి, పేదల ఆహార భద్రత కార్యక్రమానికి నిధుల్లో దాదాపు 30 శాతం కోత విధించడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఎరువుల సబ్సిడీని తగ్గించి రైతులపై అదనపు భారం మోపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణపై ఎప్పటిమాదిరిగానే నిర్లక్ష్యం చూపారన్నారు. పేదలకు మాత్రం అన్యాయం చేస్తూ, కార్పొరేట్లకు మాత్రం అనుకూలంగా బడ్జెట్‌ను రూపొందించారని చెప్పారు. బీజేపీ హయాంలో ఇప్పటికే రికార్డు స్థాయి అప్పులు చేశారని, ఈ ఏడాది దేశాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టాలని చూడడం దురదృష్టకరమన్నారు. విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు కేంద్రం పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. విభజన హామీల గురించి కనీస ప్రస్తావన కూడా లేదని వాపోయారు. రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అడిగితే ఇవ్వలేదన్నారు. ఏ ఒక్క రంగానికి కూడా సంపూర్ణ న్యాయం చేయలేదని, ఇదొక భ్రమల బడ్జెట్ అని మంత్రి విమర్శించారు.

## ఏ వస్తువుల ధరలు తగ్గుతాయి..? ఏవి పెరుగుతాయి..?



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు పూర్తిస్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వం కొన్నింటిపై దిగుమతి సుంకాల రాయితీ కల్పించగా, మరి కొన్నింటిపై పన్ను భారం వేయడంతో కీలక వస్తువుల ధరల్లో మార్పులు రానున్నాయి. బడ్జెట్-2023 ప్రకారం.. ఏయే వస్తువుల ధరలు తగ్గుతాయి..? వేటిపై భారం పడనుందనే విషయాన్ని ఓసారి పరిశీలిస్తే..

- కెమెరా లెన్సులపై కస్టమ్స్ సుంకంపై ఏడాది పాటు మినహాయింపు ..మిగతా 2లో

## కొన్ని రాష్ట్రాలకే ఈ బడ్జెట్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇవాళ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కొన్ని రాష్ట్రాలకు చెందిన బడ్జెట్‌లా ఉందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మోదీ ప్రభుత్వం విఫలం అయ్యిందనడానికి ఈ బడ్జెటే ఉదాహరణ అని ఆమె అన్నారు. 10 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పిస్తారని ఆశించామని, ఎందుకంటే తెలంగాణలో ఉద్యోగులకు మంచి జీతాలు ఇస్తున్నామని, ప్రస్తుతం మంత్రి ప్రకటించిన రిబేట్ ఎవరికీ ఉపయోగపడదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు లేదా బీజేపీ పాలిత రాష్ట్రాలకు మాత్రం లబ్ధి చేకూరేలా కేంద్రం డెవలప్మెంట్ ప్రాజెక్టులను ప్రకటించిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మౌలిక సదుపాయాల కల్పన కోసం పదివేల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారని, కానీ ఎటువంటి మౌలిక సదుపాయాలో ఆ బడ్జెట్లో వెల్లడించలేదని ఆమె విమర్శించారు. సుమారు వెయ్యి కోట్ల వరకు కేంద్రం తమకు రుణపడి ఉందని, ఆ బాకీలు చెల్లించాలని ఆర్థికమంత్రిని కోరుతున్నట్లు కవిత తెలిపారు.

## దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు విద్య

- విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్
- కేజీ టు పీజీ క్యాంపస్ ప్రారంభం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీ టు పీజీ క్యాంపస్ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేజీ టు పీజీ వరకు ఒకే ఆవరణలో నెలకొల్పుతామని 2004లోనే కేసీఆర్ చెప్పారు. ఆనాటి మాట కేసీఆర్ నిలబెట్టుకున్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా విద్యకు పెద్దపీట వేశామన్నారు. కేజీ నుంచి పీజీ దాకా చక్కటి ప్రమాణాలతో బ్రహ్మాండమైన విద్యను అందిస్తున్నాం. మన పిల్లలను ప్రపంచంతో పోటీ పడే విధంగా తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు స్థాపించాం అని కేటీఆర్ తెలిపారు. గురుకుల విద్యార్థులకు సంబంధించి ఒక్కొక్కరిపై రూ. లక్షా 20 వేలు ఖర్చు పెడుతున్నాం. విద్య అనేది మన నుంచి దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు. విద్య ద్వారా సమకూరే జ్ఞానాన్ని ఎవరూ కూడా తస్కరించలేరు. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన ..మిగతా 2లో

## తెలంగాణకు అన్యాయం జరిగింది

బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరూ దొషులే

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. 2014లో విభజన చట్టంలో తెలంగాణకు కేటాయించిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీల గురించి ఈ బడ్జెట్లో ప్రస్తావించనే లేదని మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధి ..మిగతా 2లో

**మంచిమాట**

నిలబడి ఆలోచిస్తే
అద్భుతాలు జరగవు.
నిరంతరం శ్రమిస్తేనే
విజయం నిన్ను
వరిస్తుంది.

**శుభోదయం**

## ఈ నెల 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు



- మన పనితీరు దేశానికే ఆదర్శం
- ప్రతి అంశంపై సమగ్రంగా చర్చ
- సభ హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుందాం
- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి
- ఉన్నతాధికారులతో సమీక్ష

2

## సీసీ టీవీల నిర్వహణలో తెలంగాణ అగ్ర స్థానం

హోం మంత్రి మహమూద్ అలీ



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. ప్రభుత్వ సహకారంతో సీసీ టీవీల ఏర్పాటు, నిర్వహణలో తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తుండడం వల్ల రాష్ట్రంలో శాంత భద్రతలు అదుపులో ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి ..మిగతా 2లో

## ఎరువుల సబ్సిడీకి మంగళం పాడేందుకు కేంద్రం కుట్ర

వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అని, కేంద్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలుతోందనది వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్లో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జ్పై ఆయన స్పందించారు. వ్యవసాయరంగానికి ..మిగతా 2లో

# బడ్జెట్.. రూ.45.03 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించామని చెప్పారు.దేశం వృద్ధిరేటు శరవేగంగా పెరుగుతోందని.. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. ప్రపంచ సవాళ్లను భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొని నిలబడిందన్నారు. జీ20 అధ్యక్ష బాధ్యతలతో భారత్ కీలక ప్రస్థానాన్ని ప్రారంభించిందన్నారు. వృద్ధి రేటు 7శాతం ఉంటుందని అంచనా వేస్తున్నామని నిర్మలా సీతారామన్ అన్నారు. 'భారత్ ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. దేశంలో గత తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయ్యింది. అంతర్జాతీయంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంది. భారత్‌లో డిజిటల్ యూపీఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. ఈపీఎఫ్‌వోలో ఉద్యోగుల సంఖ్య రెట్టింపు అయ్యింది. ఆత్మనిర్భర్ భారత్‌లో చేనేత వర్గాలకు లబ్ధి చేకూరింది. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్. కొవిడ్ సమయంలోనూ ఎవరూ ఆకలితో బాధపడకుండా చూశాం. ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగుతోంది. వంద కోట్లమందికి 220 కోట్ల వ్యాక్సిన్ డోసులు అందించాం. భారత ఆర్థిక వ్యవస్థ సరైన దారిలో పయనిస్తోంది'' అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బడ్జెట్లో ఏడు అంశాలకు ప్రాధాన్యతనిచ్చామన్న కేంద్ర మంత్రి.. రైతులు, మహిళలు,యువత, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేలా సంస్కరణలు తీసుకొస్తామన్నారు. మహిళల అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు.

**వ్యవసాయాభివృద్ధి కోసం..**

రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధిని మరింత పెంచుతున్నామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. వ్యవసాయ రంగంలో సవాళ్లు ఎదుర్కొనేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తామన్నారు. కరువు ప్రాంత రైతులకు 5వేల 300 కోట్లు కేటాయించారు.

**2047 లక్ష్యంగా పథకాలు**

అమృత కాల విజన్‌పై ఆర్థిక మంత్రి వివరించారు. 2047 లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నామన్నారు. ప్రపంచంలో అత్యధికంగా 7 శాతం వృద్ధిరేటు ఉన్న ఆర్థిక వ్యవస్థ భారత్‌దేనన్నారు. సామాజిక భద్రత, డిజిటల్ పేమెంట్లలో చక్కటి వృద్ధి సాధించామన్నారు. సామాన్యుల సాధికారితకు ఈ బడ్జెట్ దోహదపడుతుందన్నారు. హరిత అభివృద్ధి దిశగా అనేక విధానాలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యానికి మరింత ప్రాధాన్యత పెంచుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 157 నర్సింగ్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. పీఎం మత్స్యసంపద యోజనకు అదనంగా రూ.6 వేల కోట్లతో ప్రత్యేక పథకం తీసుకోస్తామన్నారు.

**పేదల సంక్షేమం కోసం..**

దళితుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు తీసుకొస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. పీఎం ఆవాస్ యోజనకు రూ.79 వేల కోట్ల కేటాయించారు. యువత కోసం నేషనల్ డిజటల్ లైబ్రరీల ఏర్పాటు చేస్తామన్నారు. 81 లక్షల సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఫార్మా రంగ అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ పరిశోధనల కోసం ప్రత్యేక ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సికిల్సెల్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక తోడ్పాటు అందిస్తామన్నారు. చిట్టచివరి వ్యక్తి వరకు లబ్ధి చేకూరాలన్నదే రెండో లక్ష్యమని మంత్రి ప్రకటించారు.

రాష్ట్రాల కోసం..

రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలు పథకం కోసం 13.7 లక్షల కోట్లు కేటాయించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. గిరిజన మిషన్ కోసం 10 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 50 ఎయిర్‌పోర్టులు, పోర్టుల పునరుద్ధరణ జరుగుతుందన్నారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కింద ఏటా రూ.10 వేల కోట్లు కేటాయించారు. చిన్నారులు, యువత కోసం జాతీయ స్థాయిలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామన్నారు. కీలకమైన వంద మౌలిక వసతుల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు కేటాయించారు. మూలధన వ్యయాలు మొత్తం రూ.10 లక్షల కోట్లుగా మంత్రి వివరించారు. నేషనల్ హైడ్రోజన్ మిషన్‌కు రూ.19,700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు.

**ఎంఎస్‌ఎంఈలకు ఊరట**

63 వేల సొసైటీల కంప్యూటరీకరణకు రూ.2,516 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 5జీ ప్రోత్సాహకానికి యాప్‌లఅభివృద్ధి కోసం వంద ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. లద్దాఖ్‌లో 13 గిగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.20,700 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఎంఎస్‌ఎంఈలకు ఊరట లభించింది. కొవిడ్ కాలంలో పూర్తిచేయలేని పనులకు డిపాజిట్ చేసిన మొత్తం తిరిగి చెల్లించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ-కోర్టుల ఏర్పాటుకు రూ.7 వేల కోట్ల నిధులు కేటాయిస్తామన్నారు. ఎంఎస్‌ఎంఈలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారసంస్థలకు డిజిలాకర్ సేవల విస్తరిస్తామన్నారు. కృత్రిమ వజ్రాల తయారీ, అభివృద్ధికి ఐదేళ్ల పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. రవాణా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు

ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం మిషన్ కర్మయోగిని ఏర్పాటు చేస్తామన్నారు. రవాణా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.75 వేల కోట్లు కేటాయించారు. కృత్రిమ మేథ అభివృద్ధికి 3 సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సు ఏర్పాటు చేయనున్నామన్నారు. సాగు, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల కోసం కృత్రిమ మేథ అభివృద్ధి జరగాలన్నారు. ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక విభాగం ఏర్పాటు అవుతుందన్నారు. డిజిటల్ ఇండియాకు అనుగుణంగా వన్స్టాప్ ఐడెంటిటీ కేవైసీ విధానం రానుంది.

## దేశాభివృద్ధికి బలమైన పునాది

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్‌లో స్థానం దక్కిందని.. బడ్జెట్‌లో అనేక ప్రోత్సహాకాలు ప్రకటించామని మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. అమృత్ కాల్‌లో ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్ భారతదేశ అభివృద్ధి కోసం బలమైన పునాదిని నిర్మిస్తుందని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ బడ్జెట్ పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలు, రైతులతో సహా అందరి ఆకాంక్షలను, కలలను నెరవేరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ భారత అభివృద్ధితోపాటు గొప్ప సంకల్పాన్ని నెరవేరుస్తుందన్నారు. మహిళల కోసం ప్రత్యేక పొదుపు పథకాన్ని ప్రారంభించామని.. మహిళా సాధికారత కోసం ఎన్నో చర్యలు చేపట్టినట్లు ప్రధాని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వివరించారు.దేశం కోసం కష్టపడి పనిచేసిన 'విశ్వకర్మ' ఈ దేశ సృష్టికర్త అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తొలిసారిగా 'విశ్వకర్మ' శిక్షణ, సహాయానికి సంబంధించిన పథకాన్ని బడ్జెట్లో తీసుకొచ్చినట్లు వివరించారు. ?ƒs విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ ద్వారా సంప్రదాయ వృత్తుల వారికి చేయూతను అందించనున్నట్లు వివరించారు.ఈ బడ్జెట్ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ గ్రోత్, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ జాబ్లను మరింత ప్రోత్సహించేలా స్థిరమైన భవిష్యత్తు కోసం రూపొందించినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. బడ్జెట్లో సాంకేతికత, కొత్త ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించామమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.. మహిళా స్వయం సహాయక సంఘాలు వారి జీవితాన్ని మరింత మెరుగుపరుస్తాయి. ఇళ్లలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రత్యేక పొదుపు పథకం ప్రారంభించనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

## వేతన జీవులకు ఊరట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్లో మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట లభించింది. వ్యక్తి పన్ను పరిమితిని రూ.7లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి ఈ సారి బడ్జెట్‌లో కీలక మార్పులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఇక నుంచి రిటర్నులు దాఖలు చేసే సమయంలో 'కొత్త ఆదాయ పన్ను విధానం' డీఫాల్ట్ ఆప్షన్‌గా వస్తుంది. పాత పన్ను విధానంలో ఉన్న వారు ఎప్పటిలా అందులో పొందుతున్న రాయితీలను మునుపటిలా కొనసాగించవచ్చు. వారు కోరుకుంటే కొత్త పన్ను పరిధిలోకి రావచ్చు. కొత్త పన్ను విధానానికి సంబంధించి బడ్జెట్‌లో చేసిన మార్పులు ఈ విధంగా ఉన్నాయి. కొత్త పన్ను విధానంలో గతంలో రూ.5 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ ఇచ్చేవారు. కానీ, ఈ సారి ఆ రిబేట్ పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని రూ.7లక్షలకు పెంచారు. రూ.7లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. పాత పన్ను విధానంలో ఎటువంటి మార్పు చేయలేదు.కొత్త ఆదాయ పన్ను విధానంలోని శ్లాబుల సంఖ్యను కూడా తగ్గించారు. గతంలో 6 శ్లాబులు ఉండగా.. వాటిని తాజాగా 5కు కుదించారు. రూ.3 లక్షల వరకు ఎటువంటి పన్ను విధించరు.

రూ.3-6 లక్షల వరకు 5 శాతం పన్ను విధిస్తారు.

రూ.6-9 లక్షల వరకు 10 శాతం పన్ను చెల్లించాలి.

రూ.9-12 లక్షలకు 15 శాతం, రూ.12-15 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20 శాతం పన్ను కట్టాలి.కొత్త విధానంలో రూ.15 లక్షల ఆదాయం దాటిన వారిపై అత్యధికంగా 30 శాతం పన్ను రేటు విధిస్తారు. ఉదాహరణకు 'ఎ' అనే వ్యక్తి ఏడాదికి రూ.7 లక్షల ఆదాయం పొందితే.. తొలి 3 లక్షలకు ఎలాంటి పన్ను ఉండదు. తర్వాత 4 లక్షలకు పై శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ, ఈ సారి ఆ మొత్తంపై రిబేట్ ఇచ్చారు. దీంతో రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

వార్షికాదాయం రూ.15 లక్షలు ఉంటే రూ.1.5లక్షల వరకు పన్ను చెల్లించాల్సి రావచ్చు. గతంలో ఇది రూ.1.87 లక్షల వరకు ఉంది. అత్యధిక ఆదాయపన్నుపై సర్‌చార్జ్ రేటును 37 శాతం నుంచి 25 శాతానికి తగ్గించారు. కొత్త పన్ను విధానంలో రూ.15.5 లక్షల ఆదాయం దాటితే స్టాండర్డ్ డిడక్షన్ రూ.52,500గా ప్రకటించారు.

## 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ'కి కేటాయింపుల్లో కోత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గ్రామీణాభివృద్ధి శాఖ, 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాని'కి ఈ బడ్జెట్లో కేటాయింపులను కుదించారు. గ్రామీణాభివృద్ధి శాఖకు ఈసారి రూ.1,57,545 కోట్లను కేటాయించారు. క్రితం బడ్జెట్‌తో పోలిస్తే ఇది 13 శాతం తక్కువ.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకానికి కేటాయింపులను దాదాపు మూడోవంతు కుదించడం గమనార్హం. నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం.. ఈ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించారు. క్రితం బడ్జెట్‌లో దీనికి రూ.73,000 కోట్లు అలాట్ చేశారు. కానీ, సవరించిన అంచనాల ప్రకారం ఈ ఏడాది ఈ పథకానికి రూ.89,400 కోట్లు ఖర్చయ్యాయి. మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే ప్రకారం.. ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ కింద ఉపాధి కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారి సంఖ్య కొవిడ్ పూర్వ స్థాయికి చేరుకుంది. మహమ్మారి సంక్షోభం నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుందనడానికి ఇదే నిదర్శమని సర్వే పేర్కొంది. 2021-22లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌కు రూ. 73,000 కోట్లు కేటాయించగా.. ఆ ఆర్థిక సంవత్సరం ప్రభుత్వం రూ.98,467.85 కోట్లు ఖర్చు చేసింది. 2020-21లో రూ.1,11,169 కోట్లు ఈ పథకం కోసం ప్రభుత్వం వెచ్చించింది.

## రైల్వేకు 2.40 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగా ట్రాకుల సామర్థ్యాన్ని పెంచేందుకు బడ్జెట్‌లో రూ.17,296 కోట్లు కేటాయిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలున్నప్పటికీ.. ట్రాకుల సామర్థ్యం సరిగా లేకపోవడంతో వందే భారత్ రైళ్ల వేగం ప్రస్తుతం 130 కిలోమీటర్లుగా ఉంది. బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాల వంటి వాటి రవాణా కోసం 100 క్లిష్టమైన రవాణా మౌలిక ప్రాజెక్టులు గుర్తించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. ప్రాధాన్య ప్రాజెక్టులుగా గుర్తిస్తూ వీటికి మొత్తం రూ.75వేల కోట్లు కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. ఇందులో రూ.15వేల కోట్లు ప్రైవేట్ మార్గాల నుంచి రానున్నాయని చెప్పారు. బడ్జెట్లో ప్రకటించిన నిధులను రైల్వే ట్రాకులు, వ్యాగన్లు, విద్యుదీకరణ, సిగ్నలింగ్, స్టేషన్ల సౌకర్యాల కల్పన, ప్రయాణికుల భద్రత కోసం వినియోగించనున్నారు.ప్రాంతీయ కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రం గత కొన్నేళ్లుగా పెద్దపీట వేస్తోంది. ఉడాన్ స్కీమ్ ఇందులో భాగమే. దీనికి కొనసాగింపుగా 50 ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టులు, వాటర్ ఎరోడ్రోమ్స్, అడ్వాన్స్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌ను మెరుగు పరచనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఉడాన్ స్కీమ్ కింద గడిచిన ఆరేళ్లలో 1.15 కోట్ల మంది ప్రయాణాలు చేశారన్నారు. 2014లో 74గా ఉన్న ఎయిర్‌పోర్టుల సంఖ్య 147కు పెరిగిందని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఏవియేషన్ మార్కెట్‌గా భారత్ అవతరలించిందని తెలిపారు.

## సీసీ టీవీల నిర్వహణలో తెలంగాణ అగ్ర స్థానం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి సీఎం కేసీఆర్ నేతృత్వంలో పోలీస్ శాఖకు అధునాతన వాహనాలను సమకూర్చారని, టెక్నాలజీ వ్యవస్థను మరింత బలోపేతం చేశారని కొనియాడారు. సీసీ టీవీల ఏర్పాటుతో నేరాల దర్యాప్తు, నేరాల నియంత్రణ సులభతరమైందని వెల్లడించారు. రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌నగరంలో ట్రాఫిక్ సమస్య లేకపోవడం వల్లే సాఫ్ట్ వేర్ రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. డీజీపీ అంజని కుమార్ మాట్లాడుతూ పోలీసులు నిబద్ధత, సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయ లక్ష్మి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు రూ.20 లక్షల కోట్ల రుణాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: వచ్చే ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల లక్ష్యాన్ని 11 శాతం పెంచి రూ.20 లక్షల కోట్లకు చేర్చుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. భారత్‌ను చిరుధాన్యాల (శ్రీఅన్న) కేంద్రంగా మారుస్తామని తెలిపారు. ప్రత్యామ్నాయ ఎరువుల వినియోగాన్ని పెంచడం కోసం పీఎం-ప్రణామ్ పేరిట ప్రత్యేక పథకాన్ని ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలోని అంకుర సంస్థల కోసం ప్రత్యేక నిధిని ప్రకటించారు. బడ్జెట్ 2023ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన మంత్రి.. వ్యవసాయం, అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక ప్రకటనలు చేశారు.

రూ.20 లక్షల కోట్ల రుణాలు..

వ్యవసాయ రుణ వితరణ లక్ష్యాన్ని రూ.20 లక్షల కోట్లకు పెంచుతున్నట్లు సీతారామన్ ప్రకటించారు. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. స్వల్పకాల పంట రుణాలను 7 శాతం వడ్డీరేటుకే అందజేస్తామన్నారు. చిన్న, సన్నకారు రైతుల కోసం తనఖాలేని రుణ పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.1.6 లక్షలకు పెంచారు.

'శ్రీఅన్న' కేంద్రంగా భారత్..

చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రపంచానికి పరిచయం చేయడంలో భారత్ ముందుందని సీతారామన్ తెలిపారు. చిరుధాన్యాలను మంత్రి తన ప్రసంగంలో 'శ్రీఅన్న'గా వ్యవహరించడం గమనార్హం. వీటి వినియోగం ద్వారా పోషకాహారం, ఆహార భద్రతతో పాటు రైతుల సంక్షేమం కూడా సాధ్యమవుతుందని ప్రధాని మోదీ గతంలో చెప్పినట్లు గుర్తుచేశారు. భారత్‌లో జొన్న, రాగి, బాజ్రా, సామలు.. సహా పలు రకాల చిరుధాన్యాలను పండిస్తున్నట్లు తెలిపారు. వీటి వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలు ఉంటాయని గుర్తుచేశారు. శతాబ్దాలుగా దేశ ఆహార పద్ధతుల్లో ఇవి భాగంగా ఉన్నాయన్నారు.

భారత్‌ను ప్రపంచ శ్రీఅన్న కేంద్రంగా మార్చడంలో భాగంగా హైదరాబాద్‌లో ఉన్న 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్'ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చనున్నట్లు ప్రకటించారు. తద్వారా శ్రీఅన్న సాగుకోసం మేలైన పద్ధతులు సహా ఇతర పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

ప్రత్యామ్నాయ ఎరువుల కోసం పీఎం ప్రణామ్..

ప్రత్యామ్నాయ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'పీఎం- ప్రణామ్' పథకాన్ని ప్రకటించింది. దీంట్లో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం కోటి మంది రైతులకు సహకారం అందిస్తామన్నారు. అందుకోసం 10 వేల బయో-ఇన్‌పుట్ రీసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు.

వ్యవసాయ అంకురాలకు ప్రత్యేక నిధి

'అగ్రికల్చర్ యాక్సిలరేటర్ ఫండ్' ద్వారా వ్యవసాయ సంబంధిత అంకుర సంస్థలకు నిధుల ప్రోత్సాహాన్ని అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువ ఆవిష్కర్తలు ఏర్పాటు చేసే అంకురాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రైతులు ఎదుర్కొనే సవాళ్లకు నవీన, అందుబాటులో ఉండే పరిష్కారాలను చూపే స్టార్టప్‌లకు ఈ నిధులను అందజేస్తామన్నారు. సాగు పద్ధతులను ఆధునికీకరించే సాంకేతికతను వ్యవసాయంలోకి తీసుకురావడానికి కూడా ఈ నిధిని ఉపయోగిస్తామన్నారు. పంట దిగుబడి, రైతుల లాభదాయకతను పెంచేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు.

ఆత్మనిర్భర్ క్లీన్ ప్లాంట్ పథకం..

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం కోసం 'ఆత్మనిర్భర్ హార్టికల్చర్ క్లీన్ ప్లాంట్ పథకం' ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. దీని ద్వారా వ్యాధి నిరోధకత, నాణ్యత కలిగిన ప్లాంటింగ్ మెటీరియల్ను రైతులకు అందిస్తామన్నారు. దీనికోసం రూ.2,200 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

మత్స్యకారులకు..

రూ.6,000 కోట్ల పెట్టుబడి లక్ష్యంతో 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' అనే కొత్త పథకాన్ని తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీని ద్వారా మత్స్యకారులు, విక్రేతలు, ఈ రంగంలోని సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మత్స్య దాణా తయారీకి కావాల్సిన ముడి సరకుల దిగుమతులపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తామన్నారు.

పత్తి దిగుబడి కోసం..

నాణ్యమైన పత్తి దిగుబడిని పెంచడానికి, ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత, వాల్యూ చైన్ విధానాన్ని 'పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం' ద్వారా అవలంబించనున్నట్లు సీతారామన్ తెలిపారు. తద్వారా రైతులు, ప్రభుత్వం, పరిశ్రమ మధ్య సమన్వయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. క్రాప్ ఇన్‌పుట్లతో పాటు మార్కెట్‌తో అనుసంధానం సహా ఇతర అదనపు సహకారం దీంతో సాధ్యమవుతుందన్నారు.

ప్రత్యేక డిజిటల్ మౌలిక సదుపాయాలు..

వ్యవసాయం కోసం ప్రత్యేకంగా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వీటిని అభివృద్ధి చేస్తామన్నారు. పంట ప్రణాళిక, దిగుబడి అంచనా, మార్కెట్ ఇంటెలిజెన్స్, అగ్రిటెక్ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని రైతులకు అందించేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామన్నారు.

సహకార వ్యవస్థ.. చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసం సహకార వ్యవస్థ ఆధారిత ఆర్థిక నమూనాను అవలంబిస్తున్నట్లు సీతారామన్ పేర్కొన్నారు. దీనికోసం 63,000 'ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల' కంప్యూటరీకరణను చేపడుతున్నట్లు తెలిపారు. దీనికి రూ.2,516 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. పీఏసీఎస్‌లను బహుళ ఉపయోగ కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పీఏసీఎస్, ప్రాథమిక మత్స్య సొసైటీలు, డెయిరీ సహకార సొసైటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

## ఈ నెల 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఈ నెల 3 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ అధికారులతో శాసనసభలో బుధవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజన్ కుమార్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ సమావేశాల పనితీరుదేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు. శాసనసభ సమావేశాల హుందాతనాన్ని, ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా జరిగేందుకు ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలని కోరారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు వేగంగా సమాధానం ఇవ్వాలని సూచించారు. గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపాలన్నారు. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లిష్‌లో అందించాలని చెప్పారు. సమావేశాలు జరిగే రోజుల్లో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని, ప్రతి శాఖ తరఫున ఓ నోడల్ అధికారిని నియమించాలన్నారు. శాసనసభ కమిటీలకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. శాసనసభ పరిసరాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని సూచించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అద్భుతమైన పథకాలను అమలు చేస్తోందన్న ఆయన.. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వానికి పేరును తీసుకువస్తున్నారన్నారు. సభ ప్రశాంతంగా జరగాలంటే పరిసరాలు ప్రశాంతంగా ఉండాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మండలి విప్ ఎంఎస్ ప్రభాకర్ రావు, లెజిస్లేటివ్ సెక్రెటరీ నరసింహాచార్యులు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు రామకృష్ణారావు, అరవింద కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ పాల్గొన్నారు.

## ఎరువుల సబ్సిడీకి మంగళం పాడేందుకు కేంద్రం కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్ కేటాయింపులు తగ్గించడంపై మండిపడ్డారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది వ్యవసాయరంగానికి 22శాతం కేటాయింపులు తగ్గించారని, గత బడ్జెట్లో రూ.2.25 లక్షల కోట్లు కేటాయిస్తే.. ఈ సారి రూ.1.75లక్షల కోట్లకు కుదించారన్నారు. కేంద్ర ప్రభుత్వం మెల్లగా ఎరువుల సబ్సిడీకి మంగళం పాడేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ఎరువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరల పెంపుతో రైతులపై పెట్టుబడి భారం పెరిగిందన్నారు.అదే విధంగా ఉపాధి హామీ పథకానికి రూ.29,400 కోట్లు తగ్గించడం దారుణమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి రూపాయి కూడా పెంచలేదన్నారు.

కానీ, విఫలమైన పంటల బీమా పథకానికి రూ.1,249 కోట్లు పెంచారని తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కేటాయించింది కేవలం రూ.లక్ష మాత్రమేనని, దీన్ని బట్టి గమనిస్తే సీసీఐ ఇక కనుమరుగైనట్లేనని, ఇది పత్తి రైతులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. కోటి మంది రైతులను మూడేళ్లలో సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లిస్తామని, పది వేల బయో ఇన్పుట్ రిసోర్స్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, మైక్రో ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ మాన్యుఫాక్చరింగ్ నెట్వర్క్ ఏర్పాటు చేస్తామని కేంద్రం గొప్పగా ప్రకటించిందని, కానీ ఇందుకోసం బడ్జెట్లో రూపాయి కేటాయించిన దాఖలాలు లేవన్నారు.

రైతులను ప్రత్యామ్నాయ ఎరువుల వైపు మళ్లించే పీఎం ప్రణామ్ పథకానికి కూడా బడ్జెట్లో ఒక రూపాయి కేటాయించలేదన్నారు. రైతుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల కేంద్రం అనుసరిస్తున్న విధానాలు ప్రోత్సాహకరంగా లేవని, ఈ బడ్జెట్తో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఎప్పటి మాదిరే ఈ బడ్జెట్లోనూ తెలంగాణకు మొండిచేయి చూపారని, కానీ ఎన్నికలున్న కర్నాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు కేటాయించారన్నారు. తెలంగాణలో మాత్రం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు ఇవే!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా రూ. 41,338 కోట్లు కాగా, తెలంగాణ వాటా రూ. 21,470 కోట్లుగా ఉంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు కేటాయింపులు ఇలా ఉన్నాయి..

ఏపీ సంస్థలకు కేటాయింపులు..

- ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ - రూ. 47 కోట్లు
- పెట్రోలియం యూనివర్సిటీ - రూ. 168 కోట్లు
- విశాఖ స్టీల్ ప్లాంట్ - రూ. 683 కోట్లు

తెలంగాణ సంస్థలకు కేటాయింపులు..

- సింగరేణి - రూ.1,650 కోట్లు
- ఐఐటీ హైదరాబాద్ - 300 కోట్లు
- మణుగూరు, కోట భారజల కర్మాగారాలకు - రూ. 1,473 కోట్లు

తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి కేటాయింపులు..

- రెండు రాష్ట్రాల్లోని గిరిజన విశ్వవిద్యాలయాలు - రూ. 37 కోట్లు
- మంగళగిరి, బీబీనగర్ సహా దేశంలోని 22 ఎయిమ్స్ ఆసుపత్రులకు - రూ. 6,835 కోట్లు
- సాలార్జంగ్ సహా అన్ని మ్యూజియాలకు - రూ. 357 కోట్లు

ఈ గణాంకాలను చూస్తే తెలుగు రాష్ట్రాలకు పెద్దగా కేటాయింపులు జరగలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్కు జీవనాడిలా భావిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ పేరుని కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రస్తావించలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ వైజాగ్ రైల్వేజోన్కు నిధులు కేటాయించలేదు. చాలాకాలంగా ఉన్న డిమాండ్ను బడ్జెట్లో ఏమాత్రం పరిగణలోకి తీసుకోలేదు.

## ఏ వస్తువుల ధరలు తగ్గుతాయి..? ఏవి పెరుగుతాయి..?

(మొదటిపేజీ తరువాయి)

- టీవీ పార్టులపై ప్రస్తుతం ఉన్న 5 శాతం కస్టమ్స్ సుంకాన్ని 2.5శాతానికి తగ్గించారు. దీంతో వీటి ధరలు తగ్గే అవకాశం- వెండిపై దిగుమతి సుంకాన్ని పెంచడంతో వీటి ధర పెరిగే అవకాశం- లిథియం అయాన్ బ్యాటరీలకు అవసరమైన సామగ్రిపైనా కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు - రొయ్యల ఆహార ఉత్పత్తుల దిగుమతిపైనా కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు. దీంతో దేశీయంగా తయారు చేసే వాటి ధరలు తగ్గుతాయి..

## దొంగిలించలేని ఒక అపురూపమైన వస్తువు విద్య

(మొదటిపేజీ తరువాయి)

ఊరు - మన బడి పేరిట రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను మూడు దశల్లో అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ పుట్టి ఎనిమిదిన్నరేండ్లు అవుతుంది. 75 ఏండ్ల స్వతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని తెలంగాణలో తీసుకుపోతున్నాం. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, పరిశ్రమలు, వాణిజ్య రంగాల్లో వేలు పెట్టి చూపే పరిస్థితి లేదన్నారు. ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా, అభివృద్ధే మా కులం, సంక్షేమమే మా మతం, జనహితమే మా అభిమతం అనే దిశగా ముందుకు పోతున్నాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.. విద్యా ప్రమాణాలకు పెద్దపీట వేయాలన్న ఉద్దేశంతోనే మన ఊరు -మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అని కేటీఆర్ పేర్కొన్నారు. నాయకుడికి మనసు ఉంటే ఎలాంటి పనులు జరుగుతాయనడానికి ఇలాంటి కార్యక్రమాలే నిదర్శనం. డైనింగ్ హాల్ అద్భుతంగా నిర్మించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ను మనం గుర్తు చేసుకోవాలి. ఆయన పేరిట ఇప్పటికే ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అని పెట్టుకున్నాం. ఈ పాఠశాలకు ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ సూచించారు.

## తెలంగాణకు అన్యాయం జరిగింది

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు కల్పించడంలో కేంద్రం విఫలమైందని.. మోడీ ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానం మేరకు ఎలాంటి ప్రస్తావనలు లేవని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రానికి ఎన్నికలు వస్తున్నందున.. నీటి ప్రాజెక్టు కోసం నిధులు కేటాయించిందన్నారు. ఈ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా విస్మరించిందని వ్యాఖ్యానించారు. అన్ని విధాలుగా తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయంలో బీజేపీ, బీఆర్ఎస్ ఇద్దరూ దోషులేనని విమర్శించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం పట్టకుండా.. కేవలం ఎన్నికలున్న రాష్ట్రాల్లో గెలవాలన్న ప్రాతిపదికన కేటాయింపులు చేశారన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిపై ఎలాంటి స్పష్టత లేకుండా నిధులు కేటాయించారని ఫైర్ అయ్యారు. బడ్జెట్లో తెలంగాణకు ఇచ్చిన కేటాయింపులు చూసి.. తీవ్ర నిరాశ ఆవహించిందన్నారు. పేదలకు ఇళ్లు కల్పిస్తామన్న హామీని అమలు చేయలేదని.. బడ్జెట్లో ఐటీఐఆర్ కారిడార్ ప్రస్తావనే లేదని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. అసలు దేనికి ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటిని కేసీఆర్ సాధించలేదని విమర్శించారు. జరిగిన తప్పును కేంద్ర సరిదిద్దాలని తమ కాంగ్రెస్ పార్టీ జెండా డిమాండ్ చేస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్-9 విజయవంతం

**- జిల్లాలో 26 మంది బాల కార్మికుల విముక్తి**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్-9 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోన్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవ స్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవ త్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమా లను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తోన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం పోలీస్, టాస్క్ ఫోర్స్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ శాఖ, వివిధ శాఖల అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహి స్తున్నట్లు వివరించారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-9 కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 17 మంది బాలురు, తొమ్మిది మంది బాలికలను బాలకార్మికు లుగా గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. బాలల హక్కుల ను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తోన్నట్లు తెలిపారు. వీధి బాలలున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా డయల్ 100కు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని సూచించారు.

## యాదాద్రి మున్సిపల్ కౌన్సిలర్‌లకు భారీ షాక్

**అవిశ్వాస తీర్మానంపై హైకోర్టు స్టే...**

**యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా...**

**- మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధ హేమేందర్‌గౌడ్**



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 1(మనం న్యూస్): యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధ హేమేందర్‌గౌడ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మాణంపై హైకోర్టు స్టే విధించింది. మున్సిపల్ కౌన్సిలర్‌లు 11మంది కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా కౌన్సిలర్‌లను బుజ్జగించేందుకు ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చైర్మన్ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు అవిశ్వాస తీర్మాణంపై స్టే విధించింది. దీంతో కౌన్సిలర్‌లు షాక్‌కు గురయ్యారు. ఈ సంధర్బంగా కార్యాలయంలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ వేల కోట్లతో దేవస్థానంను పునర్నిర్మాణం చేశారని, దీనికి తగ్గట్టుగా గుట్ట మున్సిపాలిటీని ఎమ్మెల్యే తో కలిసి అభివృద్ధి పథంలో తీసుకువెళుతున్నామని, ఎమ్మెల్యే ముందుచూపుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, వాటిని అమలు చేసే భాధ్యత మాపై ఉందని అన్నారు. మంత్రి కేటిఆర్ మున్సిపల్ అవిశ్వాసానికి నాలుగు సంవత్సరాల గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని, ఇది ప్రస్తుతం గవర్నర్ ఆమోదం ముద్ర కోసం ఉన్నదని, ఈ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ అమోదిస్తే అవిశ్వాసం పెట్టేందుకు వీలు పడదనిఅన్నారు. కోర్టు స్టేతో నిరాశ చెందిన అసమ్మతి కౌన్సిలర్‌లు క్యాంపు నుండి ఇంటిబాట పట్టినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, కోఆప్షన్‌సభ్యులు గోర్ల పద్మ, పేర బోయినపెంటయ్య,నాయకులు కీసరి బాలరాజుగౌడ్, గుండ్లపల్లి లింగం గౌడ్, గడ్డమీది చంద్రం, ఎరుకల హేమేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట నూతన బస్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): యాదగిరిగుట్టలో 6కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆర్టీసి బస్‌స్టేషన్‌ను బుధవారం మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్ రెడ్డి, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మాణం చేయడం జరిగిందని, క్షేత్రానికి అనునిత్యం రాష్ట్రాల నుండే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తున్నారని, వారి కోసం నూతనంగా ఆర్టీసి బస్టాండ్‌ను అధునాతన పద్దతిలో నిర్మాణం చేయడం సంతోషమని అన్నారు. విప్, ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ దూరదృష్టితో ఆలయ పునర్నిర్మాణంతో పాటు భక్తుల సంఖ్య అధికంగా పెరుగుతుందని యాదాద్రి లోని రింగ్ రోడ్డులో నూతన ఆర్టీసి బస్టాండ్‌ను



నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. అధునాతన పద్దతిలో నిర్మాణం చేపట్టడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల.... కన్ను....?

**- నకిరేకల్ సెగ్మెంట్‌పై మళ్లీ నజర్**

**- పొత్తులో భాగంగా సీపీఎం కోరే అవకాశం..!**

**- 8 పర్యాయాలు గెలిచిన చరిత్ర ఎర్ర జెండాది**

**- ఎక్కడ పొగుట్టుకున్నారో... అక్కడే వెతుక్కునే యత్నం**

**- విభిన్న తీర్పుల నియోజకవర్గం ఈ సారి ఎటో....!**





సూర్యాపేట, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: భారత రాష్ట్ర సమితితో ఇంచుమించుగా పొత్తు ఖరారు కానున్న నేపథ్యంలో ఉమ్మడి న ల్లగొండ జిల్లాలోని రెండు శాసన సభ నియోజకవర్గాలలో మిత్రులతో కలిసి బరిలో దిగాలనే యోచనలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఉన్నట్లు ప్రచారం వినిపిస్తుంది. తమకు ఉమ్మడి జిల్లాలోని మిర్యాల గుడెంతో పాటు.... నకిరేకల్.... నియోజకవర్గాల నుండి సిపిఎం బరిలోకి దిగేందుకు ఆసక్తిని కనబ రుస్తున్నట్లు సమాచారం.... ఎక్కడైతే పోగుట్టుకున్నామో... అక్కడే వెతుక్కొవాలనే సిద్దాంతాన్ని బలంగా నమ్ముతున్న సిపిఎం నాయకులు...... ఆ దిశగా తమ ఆలోచనలకు పదును పెడుతున్నట్లు విశ్వనీయంగా తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీల చరిత్ర ఎవరికి తెలియనిది కాదు... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాలకు కోటగా నిలిచిన ఈ ఉమ్మడి జిల్లాలో ఎర్ర జెండా చరిత్ర అంతాఇంతా కాదు. పోరాటల గడ్డగా దేశ వ్యాప్తంగా కీర్తికెక్కిన కమ్యూనిస్టులు గతంలో ఉమ్మడి జిల్లా నుండి పలు శాసన సభ ల నియోజకవర్గాలలో విజయం సాధించి చట్ట సభలకు వెళ్లిన సందర్భాలు అనేకం ఉన్నాయి. జిల్లాలోని నకిరేకల్ శాసనసభ నియోజకవర్గానికి కూడా ఘనమైన చ రిత్రుంది....1957 నకిరేకల్ నియోజకవర్గంగా ఏర్పాటు అయింది. ఆనాటి నుండి ఇప్పటి వరకు 14 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి..... ఈ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు ఈ సెగ్మెంట్ నుండి 8 సార్లు విజయం సాధించింది..... ఈ అసెంబ్లీ కాన్సెటెన్సి నుండే 5 సార్లు విజయం సాధించిన.... కమ్యూనిస్టు యోధుడు న(ర్ర) రాఘవరెడ్డి..... ఆ పార్టీ శాసన సభ పక్ష నేతగా ఆ కాలంలో వ్యవహరించడం తెలిసిందే.... ఆ తర్వాత ఆ పార్టీ తరుపున ఇక్కడి నుండి పోటి చేసి గెలిచిన నోముల నర్సింహ కూడా ప్రతిపక్షనేతగా కొంతకాలం కొనసాగారు. ఆ తరువాత రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో నోముల నర్సింహ తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరటం విధితమే..... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవం అనంతరం జరిగిన తొలి శాసన సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారాయి. అధికార పార్టీకి అనుకూలంగా గాలులు వీచిన నేపథ్యంలో ఈ నియోకవర్గం నుండి తెరాస అభ్యర్థి తొలి అసెంబ్లీ ఎన్నికల్లో వేముల వీరేశం విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఈ నియోజకవర్గం నుండి గెలుపొందిన చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీ నుండి అభివృద్ధి పేరిట అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది శాసన సభకు జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీకి దిగేందుకు పలువురు ఆసక్తిని కనబరుస్తున్నారు. ఈ నేపథ్యంలో సీటును ఎవరికి కేటాయించాలనే విషయమై... అధికార పార్టీ మల్లగుల్లాలు పడే అవకాశం ఉందని భావిస్తున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ నియోజకవర్గం పై కన్ను ఎసినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది... గతమెంతో చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీకి నియోజకవర్గంలో ఇప్పటికి బలం తగ్గలేదనే భావంలో ఉన్న సిపిఎం పార్టీ ఆ దిశగా పోటీ చేసే విషయమై ఆలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. అయితే ఈ సాధారణ ఎన్నికలు జరిగేనాటికి పొత్తుల విషయం ఎటువైపు వెళుతుందో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏఏ స్థానాలను సిపిఎం పార్టీ నాయకత్వం బిఆర్ఎస్ కోరుతుందో వేచిచూడాల్సిందేమరి..

# పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య**

**- ఆర్. గార్లపాడులో రెండో విడత మన ఊరు-మన బడి ప్రారంభం**





అలంపూర్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): చరిత్రలో నిలిచిపోయేలా తెలంగాణ ప్రభుత్వం 'మన ఊరు - మన బడి' కార్యక్రమంలో పాఠశాలలకు అన్నీ సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి ఎనలేని కృసి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఆర్. గార్లపాడు యుపిఎస్ పాఠశాలలో 'మన ఊరు - మన బడి' రెండో విడత ప్రోగ్రాంను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహంతో కలిసి జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 'మన ఊరు - మన బడి' కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలోని అనేక పాఠశాలలకు అన్నీ సదుపాయాలు కల్పించిందని, ఇది చారిత్రాత్మక కట్టమని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటగా ఆర్.గార్లపాడు గ్రామంలో ప్రారంభించడం జరిగిందని, పిల్లలు అందరూ పాఠశాలకు వచ్చి బాగా చదవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వం మొదలు పెట్టిన 'మన ఊరు - మన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో అన్నీ వసతులు కల్పించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 160 పాఠశాలలను మొదటి విడతగా ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం ద్వారా టాయిలెట్లు, వంట గదులు, మేజర్, మైనర్ పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని, అప్పుడే గ్రామాలు సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం మాట్లాడుతూ.. ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. 'మన ఊరు - మన బడి' ద్వారా గార్లపాడు గ్రామంలో రూ. 7లక్షలా 660లు మంజూరు చేసి అన్నీ వసతులతో పాఠశాల నిర్మించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పాఠశాలకు హాజరై విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. జిల్లాలోని మిగతా పాఠశాలలకు అన్నీ వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సెలవులు వస్తే పాఠశాల ఆవరణంలో ఎలాంటి చెత్తా చెదారం ఉండకుండా,ఇతరులు కాంపౌండ్‌లోకి రాకుండా గ్రామస్తులుబాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారికి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో గోడలపై విద్యాభ్యాస బొమ్మలు విద్యార్థులను ఆకట్టుకునేలా పెయింటింగ్ వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఇఓసిరాజుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరేంద్రనాథ్,పంచాయతీరాజ్ ఎస్సీశివ కుమార్, డిఇసలాం,ఎంఇఓ రాజు, ఎంపిటిసిమల్లేష్,సర్పంచుపద్మా హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్కెలు తీర్చే కొంగు బంగారం ఫణిగిరి సీతారామచంద్రస్వామి

**- వైభవంగా ప్రారంభమైన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు**

**- ఈ నెల 5న స్వామివారి కళ్యాణ మహోత్సవం**





హుజూర్‌నగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరొందిన శ్రీ వేణుగోపాల ఫణిగిరి సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1నుండి 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హుజూర్‌నగర్ పట్టణానికి 4కి.మీ దూరంలో ఉన్న ఫణిగిరి గట్టుపై సుమారు 1000 సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో వెలసిన శ్రీ ఫణిగిరి గట్టు సీతారామచంద్రస్వామి ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం మాఘశుద్ధ ఏకాదశి నుంచి మాఘ బహుళ చవితి వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా అనవా యితీగా నిర్వహిస్తూ వస్తున్నారు.

**ముఖ్య కార్యక్రమాలు......**

ఫిబ్రవరి 1న బుధవారం పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో అధ్యయనోత్సవాలతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం, స్వామివారికి ద్రావిడ వేదపారాయణం, పల్లకిసేవ, అధ్యయనోత్సవాలు జరిగాయి.

2న ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, పల్లకిసేవలు.

3న ద్రావిడ వేదప్రభందం పూజలు, పల్లకి సేవ, పరమపదోత్సవం.

4న స్వామివారిని పెండ్లికుమారున్ని చేసి గట్టు వద్దకు చేర్చుట

5న స్వామివారికి ఎదుర్కోలు, కళ్యాణ మహోత్సవం

6న గరుడసేవ, హోమబలిహరణాలు, అన్నప్రసాద వితరణ

7న సేవాకాలం, మంగళశాసనం, దోపు ఉత్సవం

8న స్వామివార్లు పట్టణ ప్రవేశం, పుర వీధులలో వివిధ వాహనాలపై ఊరేగింపు

9న స్వామివార్లకు పవళింపు సేవ కార్యక్రమాలు.

**గట్టు వద్ద సాంస్క తిక కార్యక్రమాలు...**

ఫణిగిరి సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గట్టు వద్ద, స్థానిక రామాలయంలో ధర్మప్రచార పరిషత్తు వారిచే హరికథాగానం, సంగీతకచేరి, అన్నమయ్య ప్రాజెక్టు, తిరుమలతిరుపతి దేవస్థానం వారిచే సంకీర్తనలు, కూచిపుడి నత్యం కళా కేంద్రం వారిచే నత్య ప్రదర్శనలు, సాయిబాబా భక్తమండలిచే భజనలు, శ్రీ విష్ణుసహస్త్రపారాయణస్తోత్రములు, వికాస తరంగిణి వారిచే భజనలు, విష్ణుసహస్త్ర పారాయణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఫణిగిరి గట్టు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు....**

వారం రోజుల పాటు నిర్వహించనున్న శ్రీ వేణుగోపాల ఫణిగిరి సీతారామచంద్రస్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభంగా నిర్వహించేందుకు ఫణిగిరిగట్టు వద్ద, స్థానిక వేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహాణాధికారి గుజ్జుల కొండారెడ్డిలు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు, కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. తైబజార్, కొబ్బరికాయలు, వివిధ రకాల వస్తువులు అమ్ముటకు, మోటార్ వాహనాల పార్కింగ్‌కు, దైవదర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, తాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, పోలీస్ పహారా, గట్టు వద్దకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

సాంస్కృతి కార్యక్రమాలు.... బ్రహోత్సవాల సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ వారిచే హరికథగానం, సంగీత కచెరి, కళకారుల చే నృత్య నాటక ప్రదర్శనలు, అన్నమయ్య భజన మండలి చే భక్తి గీతాలు అలాపన కార్యక్రమాలు జరిగుతాయి.

## గత ప్రభుత్వాలతో పోలిస్తే సౌకర్యాలు భేష్: విద్యుత్ శాఖ మంత్రి



సూర్యాపేట, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర అయిన పెద్దగట్టు కు గత ప్రభుత్వాలతో పోలిస్తే ప్రస్తుత సౌకర్యాలు బేష్ అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఈ నెల 5 నుండి 9 వతేదివరకు జరుగబోయే జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జాతర అభివృద్ధి కోసం రూ. 6.50 కోట్ల నిధులను మంజురు చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేపట్టిన పనులలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. దురాజ్ పల్లి గట్టు జాతరకు 10 నుండి 15 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని వారందరికి మౌళిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు.భక్తులకుమంచినీరు, మరుగుదోడ్లు, పారిశుధ్యం, పార్కింగ్, స్నానమాచరించే స్థలాలను పరిశీలించారు. ఆయనతో పాటు అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్‌వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, వార్డు కౌన్సిలర్‌లు లక్ష్మీమ కట్‌లాల్,బాషా, ఎంపిపిలు నెమ్మాది బిక్షం, జీవన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉప్పల ఆనంద్, కాచం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మొదటి మున్సిపాలిటీ మొదటి అవిశ్వాస తీర్మానం



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): నందికొండ మున్సి పాలిటీ పరిధిలోని పైలాన్‌హిల్ కాలనీలోని జనాభా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి నందికొండ మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మాణానికి గురైంది. వివరాల్లోకి వెళితే నాగార్జునసాగర్ రెండుకాలనీలలో 12మంది వార్డు కౌన్సిలర్‌లుగా నియామకం జరిగింది. వారిలో ముగ్గురు కాంగ్రెస్ పార్టీ వారు కాగా 9మంది బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు. బీఆర్ఎస్ పార్టీ నుండి చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులు నందికొండ మున్సిపాలిటీకి అలంకరింపబ డ్డాయి. అటువంటి వారిలో రెండోవార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఇటీవల మరణించగా మిగిలిన 11మందిలో 9మంది బుధవారం నల్లగొండ కలెక్టర్ కుష్బు గుప్తాను కలిసి అవిశ్వాస తీర్మాణం ప్రకటించి ఆమెకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ మంగుతానాయక్, మూడోవార్డు కౌన్సిలర్ శిరీషమోహన్‌నాయక్, ఐదవవార్డు కౌన్సిలర్ రమేష్, ఆరోవార్డు కౌన్సిలర్ నాగరాణి, ఏడోవార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరా, 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, 9వవార్డు కౌన్సిలర్ రామకృష్ణ, పదవ వార్డు కౌన్సిలర్, 11వ వార్డు కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నేషనల్ డిఫెన్స్ కాలేజీ ప్రతినిధుల బృందం



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించడానికి వచ్చిన 19మంది సభ్యులు గల నేషనల్ డిఫెన్స్ కాలేజీ ప్రతినిధుల బృందం సభ్యులు బుధవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. బృందంలో ఐదుగురు విదేశీయులు ఉన్నారు. ఆలయ విశిష్టతలు, ఆలయ పునర్నిర్మాణ రీతులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బృందం సభ్య లకు వివరించారు. ఎక్కడలేని విధంగా సీఎం కేసిఆర్ ధృడ సంక ల్పంతోనూటికినూరుశాతం రాతి కట్టడాలతో,కృష్ణశిలలతో నిర్మితమైన దేవాలయం పనులు అమోఘమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, నేషనల్ డిఫెన్స్ కాలేజీ నోడల్ లైజనింగ్ వెంకటశరత్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



భువనగిరి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) : ప్రయివేటు కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతక్మంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాల లను అభివృద్ధి చేస్తున్నదని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారీలతో కలిసి మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అన్ని వసతులతో సర్వాంగ సుందరంగా తయారైన భువనగిరి పట్టణంలోని గాంధీ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల- 2కు ప్రారంభోత్సవం చేశారు.



పాఠశాలలోని డిజిటల్ క్లాస్, రీడింగ్ కార్నర్‌ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి సారించినందుకు గాను తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోచదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు అమరేందర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య, ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, 19వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి, 8 వవార్డు కౌన్సిలర్ స్వామి, జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడితో ప్రభుత్వ బడులకు మహర్దశ

- ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మన- ఊరు మన - బడి మన- బస్తీ మన- బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామంలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పునః నిర్మాణం చేసిన పాఠశాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మా రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 26, హనుమకొండ జిల్లాలో 28 పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా మన- ఊరు మన- బడి మన-బస్తీ మన- బడి కార్యక్రమంలో తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. తొలి విడతలో ఎంపిక చేసిన పాఠశాలల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీ గోడలు విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్‌షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, హైస్కూళ్లల్లో డైనింగ్‌హాల్స్, విద్యుత్తు సౌకర్యం, ఎల్‌ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు.


ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రామాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొనసాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలిక వసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడిందన్నారు. ఇందు కోసం 7,289 కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మొదటి దశలో దాదాపు రూ 3,497.62 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాయి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపా.ధ్యాయులు కషిచేయాలి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మన పాఠశాలలు అభివద్ధికి సిఎం కేసీఆర్ కషిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకులపల్లి మనోహర్, సుంకరి మనీషా శివ, గద్దె బాబు, జడ్పీటిసి పోలీస్ ధర్మారావు, అదనపు కలెక్టర్ శ్రీవాత్స కోట, డీఈఓ డి వాసంతి, జిల్లా సెక్టరియల్ అధికారి సుదీర్ బాబు, పిఎస్‌సిఎస్ చైర్మన్ దొంగల రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం, స్కూల్ చైర్మన్ డి అశోక్, ప్రత్యేక అధికారి మురళీధర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శంకరయ్య, ఎంఈఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు స్వరూప, విడిఈసి చైర్మెన్ మద్దెల నర్సింగం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల ఏఎంఆర్‌లో ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



మల్హార్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలకేంద్రం తాడిచెర్ల ఏఎంఆర్ పరిధిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏఎంఆర్ ఆవరణలోని ఆలయాల్లో నరేంద్రీశ్వర స్వామి, నవగ్రహ, నందీశ్వర, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, సాయినాథ, దత్తాత్రేయ, ఆంజనేయ స్వామి, సింహ వాహన, ధ్వజస్తంభ, నాగదేవత విగ్రహాలను వేద పండితుల మంత్రో చ్చారణ నడుమ అత్యంత వైభవంగా దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించారు. ఏఎంఆర్ ఎండీ అల్లూరి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్స వానికి ముఖ్య అతిథులుగా మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయపు చైర్మన్ రఘువీర్ సింగ్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు, తాడిచెర్ల గ్రామస్థులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కె సత్యనారాయణ మూర్తి, డీజీఎం ఆర్ రవికుమార్, ఏఎంఆర్ అధికారులు, ఉద్యోగులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్‌గా వెంకట్రావు




మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పిన్నింటి వెంకట్రావు ఎన్నికైనట్లు తెలిపారు.మూడవ సారి డైరెక్టర్ గా వెంకట్రావు ఎన్నిక పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పి ఛైర్ పర్సన్ గండ్ర జ్యోతి,ప్రజాప్రతినిధులకు, రైతులకు,గ్రామ ప్రజలకు,మార్కెట్ కమిటీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మండల అధ్యక్షుడి ఎన్నిక



మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడిగా పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన బొమ్మ శ్రీకాంత్ గౌడ్ ను జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర రాజు గౌడ్ ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు జై గౌడ్ ఉద్యమ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ ప్రకటించారు. బొమ్మ శ్రీకాంత్ గౌడ్ గౌడ విద్యార్థులు, యువజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, వారిని ఐక్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు ఆయన సేవలను వినియోగించుకునేందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు కిరణ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌడ జాతి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## లోక్ అదాలతో కేసులు పరిష్కారం



టేకుమట్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో పెండింగ్ లో ఉన్న కేసులను ఫిబ్రవరి 11వ తారీఖున భూపాలపల్లి జిల్లా కోర్టు నందు జరగబోయే లోక అదాలత్ ద్వారా సివిల్ చీటింగ్ క్రిమినల్ దొంగతనం క వరకట్న వేధింపుల కేసులు పరిష్కారం అవుతాయని టేకుమట్ల ఎస్సై చల్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు కావున గ్రామాలలో ఉన్న పెండింగ్ కేసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కొయ్యూరు నాగులమ్మ వద్ద నాగపడిగ విగ్రహ ప్రతిష్ట

మల్హార్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు గ్రామ సమీపంలోని దట్టమైన అడవిలో సహజ సిద్ధంగా వెలసిన నాగులమ్మ ఆలయ పరిసరాల్లో ఐదు తలల నాగపడిగ విగ్రహ ఆవిష్కరణ ఏఎమ్మార్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. తాడిచర్ల పరిసరాల్లో బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ సంస్థ ఎండి అల్లూరి మహేశ్వర్ రెడ్డి కుమారుడు నితీష్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నాగపడిగ శిలా విగ్రహానికి బ్రాహ్మణ వేద పండితులు ప్రత్యేక పూజలు, యాగం నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం ఏఎమ్మార్ సంస్థ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా నాగులమ్మ భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## షర్మిల పాదయాత్రపై బీఆర్ఎస్‌కు అభ్యంతరం లేదు

- పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చు
- వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సూరయ్య



నెక్కొండ, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : నేటి నుండి మండలంలోని కొనసాగనున్న వైఎస్ షర్మిల పాదయాత్ర పైన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్య%శీ%తరం లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చని కానీ నిరాధారమైన, అసత్యమైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పైన, ఎమ్మెల్యేల పైన రెచ్చగొట్టే ప్రసంగాలు, వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఖచ్చితంగా నిరసన తెలియచేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరిగిన 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఉమ్మడి జిల్లాకు నాయకత్వం వహించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి నేటి వరకు ఎన్నో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూన్నరని తెలిపారు. ప్రజాసేవ చేస్తున్న ఎమ్మెల్యే పై నిరాధారమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే షర్మిల పాదయాత్రకు అడ్డుకుంటమని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు ఎవరైనా ప్రజా సమస్యలపై మాట్లాడవచ్చని పాదయాత్రలు కూడా చేయవచ్చన్నారు. కానీ రాజకీయ దురుద్దేశంతో తెలంగాణ ఆస్థిత్వాన్ని, ఉద్యమ నేపథ్యాన్ని, ఉద్యమ కారులను అవమానించే విధంగా మాట్లాడితే ప్రజాక్షేత్రంలో మీకు నిరసన తప్పదన్నారు. ఈ సమావేశంలో నెక్కొండ పిఏసీఎస్ చైర్మన్ మారం రాము, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీఆర్ఏఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, చల్ల చెన్నకేశవ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మండల నాయకులు తాటిపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, విరస్వామి, ఈదునూరి రమేష్, రేగుల అశోక్, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ జంజీర్ ప్రారంభించిన ట్రాఫిక్ పోలీస్



మట్టెవాడ, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ అదేశాల మేరకు వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో తోపుడు బండ్ల వ్యాపారస్థుల నుండి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తోపుడు బండ్లను నిర్దిష్ట ప్రాంతంలోనే వ్యాపారం నిర్వహించుకునే విధంగా కట్టడి చేయడం కోసం వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో హైదరాబాద్ తరహాలోనే ఆపరేషన్ జంజీర్ నిర్వహణకు ప్రణాళికను రూపొందించారు. ఈ ఆపరేషన్ జంజీర్లో భాగంగా ఉదయాన్నే చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు రోడ్లపైకి వచ్చే తోపుడు బండ్ల వ్యాపారస్థులు తమ తోపుడు బండ్లను రోడ్లపై అటు ఇటు నడిపిస్తూ టాఫిక్ అంతరాయం కలిగించకుండా వుందేంకు గాను ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు తోపుడు బండ్లుకు చైన్ తలిగించి తాళం వేసి తాళంచేవి ట్రాఫిక్ పోలీసులు తమ వద్దనే భద్ర పర్చుకుంటారు. తోపుడు బండ్ల వ్యాపారస్తులు తిరిగి ఇంటి వెళ్ళే సమయంలోనే తోపుడు బండ్లకు వున్న తాళాన్ని ట్రాఫిక్ పోలీసులు తొలగిస్తారు. ఆపరేషన్ జంజీర్ కార్యక్రమాన్ని తొలిసారిగా ఇన్స్పెక్టర్ బాబులాల్ అధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వరంగల్ పోచమ్మమైదానంలోని తోపుడు బండ్లకు ట్రాఫిక్ పోలీసులు చైన్ వేసి తాళం చేసారు. ఆపరేషన్ జంజీర్ ఉద్దేశాన్ని వ్యాపారస్థులకు వివరించారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు రాజబాబు, డేవిడ్, ఆర్ఎస్ఐ లు, పూర్ణచంద్ర రెడ్డి, శ్రవణ్ కుమార్, తోపుడు బండ్ల ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు లింగమూర్తి, అధ్యక్షుడు ఫక్రుద్దీన్ తో ఇతర వ్యాపారస్థులు పాల్గోన్నారు.

## దుర్గామాత పండుగ తేదీ ఖరారు



బచ్చన్నపేట, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : మండలంలోని కొన్నే గ్రామంలో దుర్గమాత ఉత్సవాల ముహూర్తం తేదీ ఖరారు చేసినట్లు సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ తెలిపారు. బుధవారం దుర్గమాత ఆలయ ఆవరణలో గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలతో కలిసి సమావేశమై ఈ నెల 25, 26 తేదీన ఉత్సవాలు జరపాలని నిర్ణయించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి సిద్దిరాములు, పురోహితులు మిన్నలాపురం హన్మాంతారావు, దుబ్బుల పూజారులు శ్రీనివాస్, నర్సింహులు, కిరణ్, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు పసుల ఎల్లమ్మ, దశరథ, జవ్వాజి నర్సింహులు, కూరామ్ వెంకటేష్ కోడూరి శివకుమార్, గ్రామ పెద్దలు కొప్పురపు సిద్ధారెడ్డి, తాటికొండ నర్సింహాచారీ, యాట రాంచంద్రయ్య,పిట్టల ఇస్తారీ, శివకుమార్, నరేష్, ఉప్పల్ లింగారెడ్డి, వంచ కిష్టారెడ్డి, పసుల సిద్దిరాములు, కనకయ్య, చెవిటి శ్రీకాంత్, రమేష్ రెడ్డి, శ్రీను, బాల్ రెడ్డి, జయందర్ రెడ్డి, చెరుకు కిష్టారెడ్డి, కర్రే నర్సయ్య, గుత్తి సిద్దులు, చెవుల నర్సయ్య, చుంచు నాందేవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి షర్మిల పాదయాత్ర

- వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య

జనగామ, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కూతురు షర్మిల నిర్వహించ తలపెట్టిన ప్రజాప్రస్థాన యాత్ర తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఆదరణ పొందడంతో అది ఓర్చుకోలేని పాలకులు నాయకులు అడ్డు తలిగి ఎక్కడైతే నిలుపుదల అయిందో అక్కడి నుండే మొదలు పెట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని, జనగామ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ జిల్లా వైఎస్ఆర్పి అధ్యక్షుడు సమ్మయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 02 నుండి నర్సంపేట జిల్లా చిన్నారావు పేట నియోజక వర్గం నుండి మళ్లీ పాదయాత్రను మొదలు పెడుతుందని అన్నారు. ప్రజా ప్రస్థాన పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఎన్ని శక్తులు అడ్డువచ్చిన ఎదుర్కొరని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిల విజయ బావుటా మోగిస్తుందని అన్నారు. ఫిబ్రవరి రెండవ వారంలో జనగామ జిల్లాలో షర్మిల పాదయాత్ర నర్సంపేట జిల్లాలో ప్రజాప్రస్థానం యాత్ర పూర్తి చేసుకున్న అనంతరం జనగామ జిల్లాలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుండి ఫిబ్రవరి రెండో వారంలో మొదలవుతుందని ఇందుకు గా కార్యకర్తలు అభిమానులు నాయకులు షర్మిల పాదయాత్ర లో అత్యధికంగా పాల్గొని షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మునగాల మంజుల, జిల్లా యూత్ అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంఘాల ఇర్మియ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, ఐటీ వింగ్ అధ్యక్షుడు మేడ ప్రశాంత్, కొడకండ్ల మండల అధ్యక్షుడు వెంకన్న, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, రఘునాథపల్లి మండల అధ్యక్షుడు నరేష్, జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు కే శివ, రేణుక, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ



వరంగల్, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : మామునూరు నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన టి కపాకర్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలను అందజేశారు.

## లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 15 మంది



మట్టెవాడ, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 15 మందికి వాహనదారులకు, కోర్టులో గుర్రపు వీరస్వామి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వరంగల్ 18,200/- రూపాయలు జారిమాన విధించినారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 5 గురికి 2 రోజులు జైలు శిక్ష విధించి, మహబూబాబాద్ సబ్ జైల్ కు పంపనైనది. జిల్లెల కొమురయ్య, జూపాక రాజు, బుగ్గ కుమార్, అందవెల్లి వీరబాబు, దూపల్లి శ్యామ్, మరో 5 గురికి 7000/- రూపాయలు జారిమాన విధించారు.

## నూతన టెక్స్‌టైల్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపూర్ లో బుధవారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ సరస్వతి టైల్స్ శానిటరీ హబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని బద్రు నాయక్, కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షులు మునీంద్ర బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సాంబయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లా

## గిరిజనులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్ డిమాండ్



కాటారం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెంచిన 10 శాతం రిజర్వేషన్ అన్ని శాఖలలో అమలు చేయాలని లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు అజ్మీర ఫూల్ సింగ్ నాయక్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు వినతిపత్రం అందజేశారు. పార్లమెంటులో బిఆర్ఎస్ పార్టీ తరపున బిఆరెస్ ఎంపీలచే కేంద్ర ప్రభుత్వంపై 10 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు ఒత్తిడి తీసుకోవాలని,గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనె పట్టాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని,అటవీ హక్కుల చట్టం 2006 ను సవరణ చేసి 2015 వరకు ఆమోదం తెలుపుటకు పార్లమెంటులో గిరిజనుల తరపున బిఆర్ఎస్ ఎంపీలు గళం విప్పాలని బుధవారం హైదరాబాదులో ఆర్థిక,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఫూల్ సింగ్ నాయక్ వినతి పత్రం అందజేశారు, ఏజెన్సీ(ఐటిడిఏ)ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం జీవో నెంబర్ మూడును రద్దు చేసిందని,ఆ జీవోను యధాతథంగా కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిగా నడుస్తున్న అంగన్వాడి టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించి 40000 జీతం ప్రకటించాలని కోరారు.బిజెపి ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న మోసాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని బిఆర్ఎస్ పార్టీ మాకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.గిరిజన గురుకులాల్లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి రెగ్యులేషన్ చేయాలని,ఆర్సిఓ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి(నంగారా భేరి) జాతీయ అధ్యక్షులు దాసురామ్ నాయక్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర ఫూల్ సింగ్ నాయక్,రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ప్రకాష్ రాథోడ్ ఉన్నారు.


## బస్టాండ్ ఆవరణలో ఉద్రిక్తత

- బస్సులను అడ్డుకున్న భూఆక్రమణదారులు



కాటారం, ఫిబ్రవరి 1, మనం న్యూస్: బస్టాండులోకి బస్సులను రానీయకుండా భూ ఆక్రమణదారులు ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో గారేపల్లి బస్టాండ్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది సంఘటన వివరాలలోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పట్టణంలోని గారేపల్లి లో బస్టాండ్ నిర్మాణానికి 1988 ఆగస్టు మూడో తారీఖున బొప్పారం గ్రామానికి చెందిన వూర రంగమ్మ ఆర్టీసీ బస్టాండ్ కు స్థలం ఇవ్వడానికి ఇష్టపూర్వకంగా ఎకరం భూమి ఇస్తున్నట్లు ఒప్పంద పత్రం రాసి ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఎకరం భూమి గిఫ్ట్ ఇస్తున్నట్లు రంగమ్మ పత్రం రాసి ఇవ్వడంతో సర్వేనెంబర్ 35 స్థలంలో బస్టాండ్ నిర్మించారు. కాలక్రమేనా ఈ ప్రాంతంలో భూములకు విపరీతమైన ధర పలకడంతో ఊర రంగమ్మ కు చెందిన సమీప బంధువులు ఆ స్థలం మాదేనంటూ 2017 సంవత్సరంలో బస్టాండ్ ను కూలగొట్టారు ఆర్టీసీ అధికారులు ఆ స్థలము ఆర్టీసీ దేనని హైకోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకొని వచ్చి బుధవారం బస్టాండ్ లోకి బస్సులను తీసుకు వెళ్లడానికి ప్రయత్నించారు. కొందరు గ్రామస్తులు, భూఆక్రమ ణదారులు ఆర్టీసీ అధికారులను అడ్డుకొని బస్టాండ్ లోకి బస్సులను వెళ్ళనీయమని రభస చేశారు. 2017లో బస్టాండ్ కూలగొట్టడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు కూలగొట్టిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 2021 జులై 19 న 35 సర్వే నెంబర్ గల భూమి ఆర్టీసీకి చెందుతుందని కాటారం తహసీల్దార్ ఆర్టీసీ అధికారులకు తెలియజేశారు. ఈ భూమి ఆర్టీసీకే చెందుతుందని స్పెషల్ ట్రిబ్యునల్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఈ2/42/2021 లేఖ ద్వారా మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సమాచారం పంపించారు. బుధవారం గారేపల్లిలోని బస్టాండ్2 లోకి బస్సులు నడిపించడానికి ఆర్టిసి అధికారుల బృందం విచ్చేసింది. ఆర్టీసీ బస్సులను బస్టాండ్2 ఆవరణలోకి రానీయమని భూఆక్రమణదారులు, కొందరు స్థానికులు బస్సులను రానీయకుండా అడ్డుకొని ఆర్టీసీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. గారెపల్లి2 లో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని పోలీసులకు సమాచారం అందడంతో కాటారం ఎస్ఐ-2 సుధాకర్ వచ్చి గొడవ జరగకుండా పరిస్థితిని అదుపులోకి తీసుక వచ్చారు. బస్టాండ్ లోకి బస్సులు నడవాలని పూర్వ కరీంనగర్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంవో (ఆపరేషన్)చంద్రరావు, డిప్యూటీ ఆర్ ఎం మెకానికల్ శివశంకర్, విఅండ్ ఎస్ఓ రవీందర్,ఆర్టీసీ ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు, డిఎంలు శ్రీనివాస్, మల్లేశం, మల్లయ్య, ప్రతిమ రెడ్డి, బివికే మూర్తి, సివిల్ ఏఈ శ్రీనివాస్, ఆర్టీసీ సీనియర్ ఉద్యోగులు రాజిరెడ్డి, ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కోట రాజబాబు కుటుంబాన్ని పరామర్శించిన మంథని ఎమ్మెల్యే



మహదేవపూర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మాహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాబు తల్లి కోట లక్ష్మి ఇటీవల అనారోగ్యం తో వృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యేదుద్దీళ్ల శ్రీధర్ బాబు .ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ ఎంపీటీసీ ఆకు తోటి సుధాకర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత.ప్రకాశ్ రెడ్డి కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి. కాటారం ఎంపీపీ పంతకాని సమ్మన్న. ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల మహిళా అధ్యక్షురాలు ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మన ఊరు-మన బడితో సర్కారు బడులకు మహర్దశ

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి అమ్రాదికుర్దు గ్రామాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ పాఠశాలల్లో నూతనంగా నిర్మించిన మౌలిక వసతులను ప్రారంభోత్సవం చేశారు.

సర్కారు బడులను సంరక్షించు కోవ డానికి తెలంగాణ ప్రభుత్వం నూతన విధానం తీసుకొచ్చి, బడులను బాగు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుంద న్నా రు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**– గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి**

వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మోమిన్ పేట్ మండల పరిధిలోని అమ్రాదికుర్దు గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**– చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

ధారూర్ మండల పరిధిలోని కుక్కింద గ్రామ సర్పంచ్ ధారూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కారంజ్ వీరేశం పంచదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులర్పించిన, వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్



మెతుకు ఆనంద్ఎమ్మెల్యే గారితో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కెవిపిఎస్ డైరీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



వికారాబాద్, పిబ్రవరి 1, మనం న్యూస్: వికారాబాద్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా కెవిపిఎస్ 2023 నూతన డైరీని ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందని కెవిపిఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ ఆవిష్కరణ అభినందనీయం అన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమారపు రవి మాట్లాడుతూ..... కేవీపీఎస్ ఆత్మగౌరవం సమనత్వం కుల నిర్మూలన కోసం నిరంతరం రాజీ లేని పోరాటాలు చేస్తుంది అన్నారు దేశంలో కులాలు పోవాలి మతాలు పోవాలి మనుషులంతా సమానమే, లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానంగా ఉండాలని కేవీపీఎస్ జ్యోతిభాపులే అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రజల మధ్య ప్రజలకు చేదోడుగా వాదోడుగా ఉండి కేవీపీఎస్ పనిచేస్తుంది అన్నారు. రాబోయే కాలంలో మనమందరం కూడా మనువాదుల మత ఉన్మాదంలో పడకుండా ప్రజాస్వామ్య దేశంలో అందరూ లౌకిక ప్రజాస్వామ్యం కోసం పని చేయాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలో రోజు రోజుకు దళిత గిరిజనులపై కులం పేరుతో, మతం ముసుగులో దాడులు పేరుగుతున్నవి వెంటనే అరికట్టాలని భారత రాజ్యాంగం లో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. మనమంతా భారత రాజ్యాంగంను కాపాడుకునేందుకు కలసికట్టుగా పనిచేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్, శ్రీనివాస్, హరికృష్ణ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఆనంద్, శ్రీనివాస్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కోసం 2017లో చేసిన తీర్మానాలను అమలు చేయాలి



- **బీసీల సంక్షేమం కోసం 20 వేల కోట్ల బడ్జెట్ ని కేటాయించాలి**
- **విదేశీ విద్య కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి రుణాలు మంజూరు చేయాలి**
- **జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు, కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్**

తాండూర్, ఏప్రిల్ 1, మనం న్యూస్: బీసీల సంక్షేమం కోసం 2017 సంవత్సరంలో చేసిన 210 తీర్మానాలని వెంటనే అమలు చేయాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీల అభివృద్ధి కోసం 20 వేల కోట్లు బడ్జెట్ను కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్ చేశారు.ఈరోజు ఉదయం బీసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ బిసి మండలాల అధ్యక్షులు లక్ష్మణ చారి నరేందర్ బసంత్ కుమార్ కార్యదర్శి బోయ రాధాకృష్ణ సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్ జుంటుపల్లి వెంకట్ శ్రీనివాస్ అజిత్ ఠాకూర్ సురేందర్ తదితరులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.బిసి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ మాట్లాడుతూ 2017లో బీసీ ప్రజాప్రతినిధులతో కెసిఆర్ అధ్యక్షతన మూడు రోజులు చర్చించి 210 తీర్మానాలకు ఆమోదం తెలిపారు కానీ అవి నేటి వరకు అమలు కాకపోవడం చాలా విచారకరమని బీసీల సంక్షేమం కోసం 210 తీర్మానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 6న అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీ బీసీల సంక్షేమం కోసం 20వేల కోట్లు బడ్జెట్ను కేటాయించాలని బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం నాలుగు వేల కోట్ల బడ్జెట్ను కేటాయించి 7 సంవత్సరాల క్రింద అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఎంబీసీ కార్పొరేషన్కు రెండువేల కోట్లు 12 బీసీ కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తి ప్రకారం రెండు వేల కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు విదేశీ విద్య రుణాల కోసం ప్రభుత్వం గత సంవత్సరం 60 వేల కోట్లు కేటాయించిందని అవి ఏ మూలకు సరిపోవడం లేదని అందుకని 60 వేల కోట్లని 300 కోట్లకు పెంచాలని విదేశీ విద్య కొరకు అప్లై చేసిన ప్రతి విద్యార్థికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో 271 గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో ఉన్నాయని దాదాపుగా 300 సంక్షేమ హాస్టల్లు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటి కొరకు పూర్తంగులతో ఆధునికమైన భవనాల కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ విద్యార్థులకు ఉపకార వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్ యాలాల మండల అధ్యక్షులు లక్ష్మణ చారి తాండూర్ మండల అధ్యక్షులు బసంత్ కుమార్ బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ బీసీల కోసం సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని బీసీ స్టడీ సర్కుల కోసం అదనంగా 200 కోట్లు కేటాయించాలని బీసీ బందు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీల కోసం రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

## దళితులపై దాడి చేస్తే ఊరుకోం: ప్రజాసంఘాల హెచ్చరిక






- **యాలాల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**
- **దళిత యువకుడిపై దాడి చేసిన శివ స్వాములను వెంటనే అరెస్ట్ చేయాలి**
- **తహసీల్దార్ గోవిందమ్మకు వినతిపత్రం**

తాండూర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా యాలాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నాడు,దళిత యువ'కుడి పై దాడి చేసిన శివ స్వాములను వెంటనే అరెస్ట్ చేయాలనీ కోరుతూ కెవిపిఎస్ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యాలాల మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మనిద్దరం దళిత యువకుడి పై దాడి చేసిన సంఘటనను తెలియజేస్తు స్థానిక తహసిల్దార్ గోవిందమ్మకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ యాలాల మండల పరిధిలోని దేవనూర్ గ్రామంలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహిం చినందుకు అదే గ్రామానికి చెందిన మరో సామాజిక వర్గం యువకుడు అయిన బోడుక నరేందర్, అతని స్నేహితులు కక్ష గట్టి కావాలని గొడవ పెట్టుకున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే నరేష్, మరో వ్యక్తి గొడవపడుతుండగా నీకు ఎంత ధైర్యంరా లంజా కొడకా మా దోస్తిని కొడుతున్నా వారా అని కులం పేరుతో దూషించి, యాలాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్స్న పెనుగులాటల మధ్యనే ముకుమ్మడిగ దాడి చేసిన శివ స్వాములను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోఅన్ని మతాలు సమానం, లౌకిక ప్రజా స్వమ్య దేశం లో చట్టాన్ని చేతులోకి తీసుకొని దళిత యువకుడి పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసిన శివ స్వాములను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత దేశ సాంప్రదాయం ప్రకారం హిందూ మతం లో మాల ధరణ ధరించి పవిత్రంగా ఉండాల్సిన శివ స్వాములు బూతు మాటలు తిట్టడం ఏంటని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. పోలీసుల ముందే ఓ దళిత యువకుడిపై వందమందికి పైగా ముక్కుమ్మడి దాడి చేయడం సరైన సంస్కారం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దళిత యువకుడిని ముకుమ్మడిగా దాడి చేసి (చంపడానికి) హత్య చేయడానికి ప్రయత్నం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం కేఎన్పిఎస్ రాష్ట్ర నాయకులు ఎ చంద్రప్ప, కేవీపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఉప్పలి మల్కయ్య, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మెట్లీ ఆశన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప,ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రప్ప, అంబేద్కర్ సంఘం కోడంగల్ అధ్యక్షుడు యు రమేష్ బాబు, బి.ఎస్.పి పార్టీ తాండూర్ డివిజన్ ఇంచార్జి అరున్ రాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షులు ఏరాన్ పల్లి శ్రీనివాస్, స్వేరో అధ్యక్షుడు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు మహేందర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా (కెఎన్ పిఎస్) కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు లక్ష్మయ్య, చిన్ని కృష్ణ,దళిత నాయకులు గుమ్మడి రత్నం, మెట్లి కృష్ణ, నర్సిములు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ వర్గానికి భారీ షాక్

తాండూర్ టౌన్ ఫిబ్రవరి 1 (మనం న్యూస్): తాండూర్ పట్టణ పరిధిలో గల రాజీవ్ కాలనీ 6 వ వార్డు చెందిన, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి అనుచరుడు కౌన్సిలర్ వెంకన్న గౌడ్ తన వార్డ్ అభివృద్ధి కొరకై ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో జతకట్టాడు. ఈ సందర్భంగా కౌన్ ఫ్లోర్ వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.. రాజీవ్ కాలనీ ఇందిరమ్మ కాలనీ, అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తోనే సాధ్యమని, అందుకే తన వార్డ్ యొక్క అనుచరులతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని కలిశానని, త్వరలో మా వార్డులో పర్యటిస్తానని మాకు హామీ ఇచ్చాడని, అలాగే కౌన్సిల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నరసింహులు కు తన యొక్క పూర్తి మద్దతు తెలుపుతున్నానని ఆయన తెలిపాడు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఇంతియాజ్ బాబా, కరాటే సాయన్న, మరియు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్మెట్ట మండల బెస్ట్ ఫోటోగ్రాఫర్, డిజైనర్‌గా వలబోజు రమేష్



నర్మెట్ట, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : నర్మెట్ట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ ను ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా నర్మెట్ట మండల ఫోటోగ్రాఫర్ అండ్ బెస్ట్ డిజైనర్ వలబోజు రమేష్ ను ఎన్నిక చేయడం జరిగింది వారికి రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ సంఘం అందించిన అవార్డును నర్మెట్ట మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బుధవారం వలబోజు రమేష్ ను శాలువాతో సత్కరించి బెస్ట్ అవార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మండల అధ్యక్షులు కొంపల్లి భాస్కర్ ముఖ్యఅతిథిగా జిల్లా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కుటుంబ భరోసా జిల్లా కన్వీనర్ వలబోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు వారి నైపుణ్యతను వారి ప్రతిభను ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనతో ముందుకు వెళుతూ వారి యొక్క వత్తిని కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ గోపగోన శ్రీనివాస్, నర్మట్ట మండల ఉపాధ్యక్షులు గుండేటి రామచందర్, కంతి చరణ్, ఫోటోగ్రాఫర్లు సుధాకర్, అరుణ్ కుమార్, ఆంజనేయులు, మహేష్, శ్రీకాంత్, సంపత్, రాజేష్, అనిల్, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## నెక్కొండలో నేటి నుండి వైఎస్ షర్మిల పాదయాత్ర

- **సుదీర్ఘ విరామం తర్వాత ప్రారంభం**
- **పలు షరతులతో అనుమతి ఇచ్చిన పోలీసులు**
- **ఆటంకం కలగకుండా పోలీసుల చర్యలు**



నెక్కొండ, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : వైయస్సార్ టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల చేపట్టిన పాదయాత్ర నేడు నెక్కొండ మండలంలోకి అడుగుపెట్టనుంది. గత కొన్ని రోజుల క్రితం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం శంకరంతండా గ్రామంలో వైయస్ షర్మిల పాదయాత్రను బిఆర్ఎస్ నాయకులు అడ్డుకున్న విషయం తెలిసిందే. శాంతి భద్రతల దశ్య పోలీసులు ఆమె పాదయాత్రకు అనుమతిని రద్దుచేసి పాదయాత్ర నిలిపివేశారు. కొన్ని రోజుల విరామం తర్వాత పోలీసుల అనుమతితో నేటి నుండి ఆమె పాదయాత్ర పున ప్రారంభం కానుంది. చెన్నారావుపేట మండలం శంకరంతండా గ్రామంలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమై ఆమె పాదయాత్ర లింగగిరి గ్రామం మీదుగా నెక్కొండ మండలం సూరిపల్లి క్రాస్ రోడ్డుకు సాయంత్రం మూడు గంటలకు చేరుకోనుంది. తోపనగడ్డ గ్రామం మీదుగా సాయంత్రం నాలుగు గంటలకు ఆమె పాదయాత్ర మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్ కు వస్తుంది. అక్కడ ఆమె ప్రజలతో మాట ముచ్చట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. రాత్రి నెక్కొండ మండలంలో బస చేయనున్నట్లు వైఎస్ఆర్టిపి నాయకులు తెలిపార. గురువారం ఉదయం ఆమె పాదయాత్ర మండలంలోని సాయిరెడ్డిపల్లి, ఏబి తండా మీదుగా పర్వతగిరి మండలంలోకి ప్రవేశించనున్నది.

**పాదయాత్రకు సహకరించాలన్న ఏసిపి......**

నేటి నుండి ప్రారంభం కానున్న వైఎస్ షర్మిల పాదయాత్రకు బిఆర్ఎస్ నాయకులు సహకరించాలని నర్సంపేట ఏసిపి సంపత్ రావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐహాథిరామ్, ఎస్సై సీమాపర్వీన్ తో కలిసి మండల బిఆర్ఎస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని సూచించారు. బిఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, చెన్నకేషవ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివకుమార్, సారంగపని, వీరభద్రయ్య హాజరయ్యారు.

## భీమారం ప్రభుత్వ పాఠశాలలో కబడ్డీ పోటీలు

- **కబడ్డీ అసోసియేషన్ హసన్ పార్టీ జోన్ చైర్మన్ రవీందర్ గౌడ్**

హసన్‌పర్తి, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55 వ డివిజన్ భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ హసన్ పర్తి జోన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు ఆటికం రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2 గురువారం హసన్ పర్తి, ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన కబడ్డీ క్రీడాకారులు (పురుషులు స్త్రీలు) సీనియర్స్, జూనియర్స్ భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కబడ్డీ క్రీడాకారులు మహిళలు పురుషులు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. కబడ్డీలో పాల్గొంటున్న క్రీడాకారులు వారి వెంట ఆధార్ కార్డుతో పాటు ఒక పాస్ ఫోటోను తీసుకురావాలన్నారు. ఈ సెల క్షన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాబట్టి అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ అజీజ్ ఖాన్, కబడ్డీ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల సారంగపాణి, నేతాజీ యూత్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## విద్యుదాఘాతంతో యువ రైతు మృతి



వికారాబాద్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: విద్యుత్‌షాక్‌తో యువ రైతు మృతి చెందిన సంఘటన బుధవారం నాడు వికారాబాద్ మండలంలోని పెండ్లిమడుగు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఘనపురం రంగారెడ్డి 35 సంవత్సరాలు సాయంత్రం సమయంలో పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లి విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఇంటికి ఒక్కగానొక్క కొడుకు మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్ధం నిర్వహించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బిచ్చి రెడ్డి గ్రామస్తులు కోరారు.

## ఆలంపల్లి దర్గాలో జడ్పీ చైర్ పర్సన్ ప్రార్థనలు




వికారాబాద్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి సమీపంలో గల, హజ్జత్ అలం షహీద్ రహ్మాతుల్ల హుస్సేన్ దర్గా వద్ద మైనారిటీ నాయకులతో కలిసి బుధవారం వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిఆర్ఎస్ యువజన విభాగం భాగం రాష్ట్ర నాయకులు వడ్ల నందు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ ,పిఎసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో ఘనచరిత్ర కలిగిన ఆలంపల్లి ఉరుసు షరీఫ్ కు ప్రాముఖ్యత ఉందని ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ దర్గా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిద్దలూరు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ,మైనార్టీ నాయకులు జహంగీర్, సిదిక్ తదితరులుపాల్గొన్నారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి



కేయూ, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల యొక్క సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని ఫార్మసి డిపార్ట్మెంట్లో యూనివర్సిటీ కాంట్రాక్టర్ అధ్యాపకుల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల రెండవ తారీకు నాడు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ అయిన అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు అట్లాగే మరికొంతమంది విద్యావేత్తలు ప్రొఫెసర్లు , జేయల్, డిఎల్, పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్ అధ్యాపక సంఘం నాయకులు 11 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు ఈ సమావేశానికి హాజరవుతారు అని ఈ సమావేశంలో ముఖ్యంగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు యొక్క సమస్యలు యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, చెప్పి అట్లాగే సమాన పనికి సమాన వేతనం ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, సెల్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులరేషన్ చేయాలని, చెప్పి ఎనిమిది సంవత్సరాలు గనుక పూర్తి చేసినట్లయితే కాంట్రాక్ట్ సర్వీసు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు ఎలిజిబులిటీ ఇవ్వాలని, చెప్పి అట్లాగే రిటైర్మెంట్ బెనిఫిట్ అన్ని విశ్వవిద్యాలయాలలో అమలు చేయాలని చెప్పి తదితర డిమాండ్లతో ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ అనేది నిర్వహించబడుతుంది కాబట్టి ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ గా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్‌డి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే మధుకర్ రావు, డాక్టర్ సుజాత, డాక్టర్ సునీత, డాక్టర్ బ్లెస్సీ ప్రియాంక, శశిధర్, డాక్టర్ ఉషా కిరణ్ మై తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



తుంగతుర్తి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండల పరిధిలోని గొట్టి పర్తి ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ హోదాలలో పనిచేసి అలరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం షేక్ ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలు నేరవేరేలా కష్టపడి చదివి మంచి భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ, మంజుల, ఫజల్, అబ్‌ఖాన్, భానుప్రియా, మంగు రాజు, లింగయ్య, కిరణ్, మమత తదితరులు పాల్గోన్నారు.

# నల్గొండ
## సూర్యాపేట-యాదాద్రి

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండల పరిధిలోని కోటపహడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం అల్పాహారం ప్రారంభించారు. ఎస్విఎస్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ సహకారంతో అల్పహార కార్యక్రమాన్ని ఎంఈఓ ధారసింగ్, ఎస్సై రాఘవేందర్‌రెడ్డి అందించారు. వార్షిక పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు సాయంత్రం అధనపు తరగతుల సందర్భంగా ఈ అల్పాహారం కొనసాగుతుందని తెలిపారు.

## దేవాలయంలో బెంచీల ఏర్పాటు



తిరుమలగిరి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: పట్టణంలోని కట్టమైసమ్మ, ముత్యాలమ్మ దేవాలయా సెంటర్‌లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సిమెంట్ బెంచీలు భక్తుల సౌకార్యార్థం ఏర్పాటు చేశారు. దాత లయన్స్ క్లబ్ కోశాధికారి డాక్టర్ సురేష్‌కూమార్ యాదవ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జలగం రాంచందర్ గౌడ్, కార్యదర్శి ఐతే శ్రీనివాస్, సభ్యులు వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## వాహనదారులకు నాణ్యమైన వస్తువులను అందించాలి

- ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య యాదవ్



జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): వాహన దారులకు నాణ్యమైన వస్తువులను అందించాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో ఏడీఎంఎస్(విద్యుత్ వాహనాల) షోరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంఎస్ ఆల్ ఇండియా కోర్‌కమిటి మెంబర్ గార్లపాటి వీరారెడ్డి, షోరూం ఓనర్ గొల్ల వెంకన్న జ్యోతి, కుంట్ల గోపి, ఎల్ఎన్ రాజు, కుదురుపాక ఉదయ్, నున్న అంజయ్య, గిలకత్తుల వీరయ్య, దుబ్బాక ఎల్లంరాజు, వీరారెడ్డి, శ్రీను, నరహరి, పుల్లయ్య, గీస వీరయ్య, నాగులు, గొల్ల ఉప్పలయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన శేపూరి రవీందర్



చిట్యాల, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 3 వార్డు కు చెందిన నూనె లింగమ్మ పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. చిట్యాల మాజి జడ్పీటీసీ ఒకటవ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి లక్ష్మీ నరసయ్య, గాలి చంద్రయ్య, తులసి వెంకులు తదితరులు పాల్గొన్నారు

## పావని సామిల్ మిల్లు ప్రారంభోత్సవం



త్రిపురారం, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): త్రిపురారం మండల కేంద్రములో అడవిదేవులపల్లి రోడ్డు గల శ్రీ శ్రీ పావని సా మిల్ మిల్లును స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి తో కలిపి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ గృహ నిర్మాలకు సంబంధించిన అన్ని రకాల కలపను మిల్ యాజమాన్యం అందుబాటులో ఉంచారని మండల,పరిసర ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో భారస జిల్లా నాయకులు మార్తి భారత్ రెడ్డి, అనుముల సుదాకర్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, అయోధ్య, రమేష్ ,మిల్లు నిర్వహకులు చేపూరి మట్టయ్య, చెపూరి వెంకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

తుంగతుర్తి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మిట్టగడుపుల విజయ్‌కూమార్ ఆరోగ్యపరిస్థితి బాగోలేదని తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్ బుధవారం రూ. 10వేలను ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల ఆదుకుంటుందని స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్ కూమార్ ఇలాంటి సేవ కార్యక్రమాలకు ఎల్లప్పుడు ముందుంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యూత్ అధ్యక్షుడు పాగుల శ్రీనివాస్ రెడ్డి, సాగర్, కొమరమల్లు, కుంట మధు, ఆశోక్, సుధాకర్, రాము, సైదులు, రాజు తదితరులు పాల్గోన్నారు.

### మన ఊరు-మన బడి ద్వారా
# ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

- కార్పొరేట్ పాఠశాలల దీటుగా మౌలిక వసతులు
- ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వం
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): పాఠశాలలను పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన చేసి పాఠశాలలను బలోపేతం చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మనబడి/ మనబస్తీ - మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కతాలగూడ యం కె వి పద్మనగర్ ప్రాథమిక పాఠశాలలను సోమవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్త లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి,మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను బాగు చేయుటకు సుమారు 7289 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని అన్ని పాఠశాలలో మౌలిక వసతులను కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సమర్థత, నైపుణ్యంతో పని చేస్తున్నారని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. సరైన విద్యను అభ్యసించిన వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రంలో ఉన్న 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు, మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని చెప్పారు. డ్యూయల్ డెస్క్ బెంచ్ లు, గ్రీన్ బోర్డులు, విద్యుదీకరణ, టాయిలెట్స్ నిర్మాణం, కిచెన్ గదుల నిర్మాణం, తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తెలిపారు.

వీటన్నిటిని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొందని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 517 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి మొదటి విడతలో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడం జరుగుతోందని, అందులో రాష్ట్రంలోనే అత్యధికంగా నేడు 13 పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి బిక్ష పతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తాల పర్యవేక్షణలో రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను ఒకే రోజు ప్రారంభించే అవకాశం కలిగిందని అన్నారు. ప్రభుత్వ



పాఠశాలలకు పూర్వ వైభవం రాబోతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల యాజమాన్య కమిటీ ల సహకారం ఎంతో ఉందని,ఇందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమణాచారి, ఎంపీపీలు కరీం పాషా, విజయలక్ష్మి, జడ్పిటిసి పాశం రాంరెడ్డి, చిట్ల వెంకటేశం మండల విద్యాధికారులు నరసింహ, అరుంధతి, రాము, ప్రధానోపాధ్యాయులు తరాల పరమేశ్ యాదవ్, దమనేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాలకు కొత్త కాంతులు

- మన ఊరు-మన బడి పథకం ద్వారా పాఠశాలలకు మహర్దశ
- సకల మౌలిక వసతులతో ప్రారంభించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మునుగోడు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పథకంలో భాగంగా 916000 రూపాయలతో మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక విద్యాలయాన్ని కొత్త కాంతులతో మెరుగుదిద్ది బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు సమూలంగా మార్పులు జరుగుతాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృడ సంకల్పంతో చేపట్టిన పథకమని విద్యార్థులకు నాణ్యమైన విద్య సకల మౌలిక వసతులతో అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. తదనంతరం 25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బుడిగజంగాల కాలనీలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, తహసిల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో ఏ జానయ్య,



పిఆర్ డి ఈ రఘుపతి, ఎంపీటీసీలు ఈదా నిర్మల, బొడ్డు శ్రావణి, నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,గుర్రం సత్యం, నకరేకంటి యాదయ్య, బండారు మల్లేష్, పందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం



త్రిపురారం, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ లో రెండు రోజుల ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ యస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ ఇచ్చే శాస్త్ర సాంకేతిక వాడుకొనే రైతుల ఆదాయాన్ని గుర్తింపు చేసుకోవాలన్నారు. సత్యనారాయణ పర్యావరణ నిపుణులు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు విషతులమైన పురుగుమందులను విచ్చలవిడిగా వాడడం వల్ల భూమి లో ఉన్న అనంత కోటి జీవరాశులు నాశనమయ్యాయి జీవరాశి పశు పక్షువులకు సంబంధించి ప్రకృతి సిద్ధమైన ఆహార చక్రాలు ధ్వంసమై దీనివల్ల క్యాన్సర్, షుగర్, గుండె జబ్బులు భయంకరమైన వ్యాధులు మనవాలి వినాశనం అంచుకు చేరుతుందన్నారు. జిల్లా వైవిధ్య నిపుణులు సురేష్ గుప్తా, సేద్య విభాగపు శాస్త్రవేత్త డా,, టి భరత్, ఈ కార్యక్రమంలో 50 మంది రైతులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి స్పష్టమైన కంటిచూపు అందించాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరాన్ని వార్డుకౌన్సిలర్ ములకలపల్లి రాంగోపితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజలు కంటి వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్స్ , డా. సుష్మ, మల్లిక, రామకృష్ణ,శివ, వరలక్ష్మీ, వీరయ్య, మంగమ్మ, వెంకమ్మ, మల్లయ్య, నవీన్, ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజక వర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు సీపీఐ నాయకులు మాట్లాడుతూ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడానికి లబ్దిదారులు 41మందిని ఎంపిక చేయగా 30మందికి మాత్రమే ఇండ్లు ఉన్నాయని మిగిలిన వారికి రూ. 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారాంపురం గ్రామంలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు పూర్తి చేసి అర్హులైన ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాలకూరి బాబు, కోప్పొజు సూర్యనారాయణ, అనంతు వీరబాబు, చింతకాయల కనకయ్య, గుర్వయ్య, రవి, వెంకన్న, శ్రీనివాస్, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాన్



ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 1, (మనం న్యూస్): ఆత్మకూర్(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబమైన తాడూరి పిచ్చమ్మ భర్త తాడూరి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ సహకారంతో 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం, బూతు అధ్యక్షులు ఏదుల్ల మల్లారెడ్డి, లోడి బద్రి, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు సోలిపురం నర్సింహ్మారెడ్డి, బిజెపి వార్డుమెంబర్ లోడి వెంకన్న, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోడి మణికాంత్, బిజెపి సీనియర్ నాయకులు రావుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి నాభిశిల ప్రతిష్టాపనకు విరాళం



ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 1, (మనం న్యూస్): ఆత్మకూర్(ఎం) మండలంలోని గ్రామ బొడ్రాయి పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి కమ్మగాని శ్రీను రూ.51,116 విరాళంగా గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపిటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్‌లకులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్త, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపిటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఎస్సై మధు, ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, ఆలయ పోషకులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తుమ్మల మురళీధర్‌రెడ్డి, రచ్చ గోవర్ధన్, బొబ్బల ఇంద్రారెడ్డి, కోరె వెంకన్న, లోడి వెంకన్న, పాలకమండలి సభ్యులు, యువజన నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకిర్యాల గ్రామంలో నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ బృందం పర్యటన

- మహిళా సంఘాల కార్యకలాపాలను పరిశీలించిన పలు రాష్ట్రాల సభ్యులు



బీబీనగర్, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు పనితీరుపై అధ్యానం చేయడానికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నేషనల్ రూరల్ లైవ్లీవుడ్ మిషన్ (ఎన్ ఆర్ ఎల్ ఎం) బృందం సభ్యులు మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలతో సమావేశమై సంఘాల పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంఘం సభ్యులు ఎలా పొదుపు చేస్తారు, అదేవిధంగా బ్యాంకు లింకేజీ స్త్రీ నీది లోన్ తీసుకోవడం, చెల్లింపు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్న సంఘాలు, గ్రామ సంఘం, మండల సమైక్య మీటింగ్ కి హాజరై లోన్ల ద్వారా వారి జీవనోపాదులను ఏ విధంగా పెంపొందించుకుంటున్నారన్న అంశాలపై చర్చించారు. అనంతరం బృందం సభ్యులు మాట్లాడుతూ సంఘాల పనితీరును అభినందించారు. తమ రాష్ట్రాలలో కూడా ఇదే విధంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ జోజప్ప సార్, ఎన్ఆర్ఎల్ఎం టీం లీడర్ రామచంద్ర రెడ్డి , ఏపీఎంలు శ్రీనివాస్, సుధాకర్, మల్లేష్, సిబిఒ ఆడిటర్ మాధవి, సీసీలు మల్లేష్, నర్మదా, శ్రీలత, శ్రీనిధి మేనేజర్ ఆలీ, అకౌంటెంట్ స్వప్న, గ్రామ సంఘం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి



జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దాతలు సహకరించాలని డాక్టర్ గోళ్లబోయిన అంబేద్కర్ అన్నారు. బుధవారం దిశ గ్రామీణాభివృద్ధి సేవ సంస్థ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దిశ సేవసంస్థ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు కీర్తి శే. గోళ్లబోయిన పుష్పలత స్మరకర్తంగా డాక్టర్ గోళ్లబోయిన అంబేద్కర్ బహుమతులు అందజేస్తు అన్వెల్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఒక రూపాయి చొప్పున ప్రతి సంవత్సరము జనవరి 26న ఇస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ పాటించాల్సినిదిగా కోరారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అక్కులు, రేఖల బెంజిమెన్, పగిడిమర్రి శ్రీరాములు, రెంటాల కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడుదాం

తిరుమలగిరి, ఫిబ్రవరి 1, (మనం న్యూస్): ఆసంఘటిత రంగ కార్మికులను ఆటో భవన నిర్మాణం అమాలి తదితర రంగాల కార్మికులకు కార్మిక చట్టాలని వర్తింప చేయాలని శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇచ్చే వరకు పోరాడాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం కోరారు. బుధవారం తిరుమలగిరిలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్లో ఎఫ్‌టియు జిల్లా సదస్సు జిల్లా నాయకులు రామోజీ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తికి కారణమైన ఆసంఘటిత రంగ కార్మికులకు కేంద్రంలో ఉన్న మోడి రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ఎటువంటి చట్ట బద్దమైన హక్కుల కల్పించడంలో ఘెరంగా విఫలమయ్యారని ఆరోపించారు. పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండా అధికార బలంతో 126 సంవత్సరాల క్రితం పోరాడి




సాధించుకున్న కార్మికు చట్టాలను మార్చే అధికకారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. రామయ్య, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్షులు సింహాద్రి, వ్యవసాయ కార్మిక రాష్ట్ర నాయకులు మట్టిపల్లి అంజన్న, పిఓఎల్ జిల్లా నాయకులు కర్ణాకర్, పరుశరాం, వీరబాబు, కొండన్న, చంద్రకళ, విజయమ్మ, నర్సయ్య, దుర్గన్న, లక్ష్మి, హుస్సేన్, రాము, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను విమర్శిస్తే నాలుక కోస్తాం..

**- నియోజకవర్గంలో అభివృద్ధి బీజేపీ నాయకులకు కనిపించడం లేదా..?**

**- జీఎస్టీతో అన్ని రాష్ట్రాలను దోచుకుంటోంది మోదీ ప్రభుత్వం కాదా..?**

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతోన్న మంత్రి కెటిఆర్‌పై విమర్శలు చేస్తే బిజెపి నాయకుల నాలుకలు కోస్తామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్ హెచ్చరించారు. రాష్ట్రంలోనే అభివృద్ధి లో ముందు వరుసలో ఉన్న సిరిసిల్ల నియోజకవర్గం బిజెపి నాయకులకు కనిపించడం లేదా.? అని ప్రశ్నించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీతో అన్ని రాష్ట్రాలను దోచుకుంటోంది మోడీ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి చేస్తూ యువతకు ఉపాధి అవకాశాల్లో భాగంగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, అపరెల్ పార్క్ , అగ్రికల్చర్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, జేఎన్ టి యు ఇంజనీరింగ్ కాలేజీ, నర్సింగ్ కళాశాల కెటిఆర్ వల్లే వచ్చిందని గుర్తుచేశారు. కెటిఆర్ గురించి బిజెపి నాయకుల వ్యాఖ్యలు సరిగా లేవని, నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని ఆయన హెచ్చరించార. కెసిఆర్, కెటిఆర్‌ల గురించి బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ప్రజలే తరిమికొడుతారని హెచ్చరించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సిరిసిల్ల ప్రాంతానికి ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని కనీసం ఒక నవోదయ స్కూల్ కూడా తీసుకురాలేని పరిస్థితిలో ఆయనున్నారన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జెడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు జబ్బార్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అప్సర, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి , సీనియర్ నాయకులు నంది కిషన్, ఎలగందుల నర్సింలు, మీసం రాజం, నరసయ్య, రమేష్, వరద సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**

కరీంనగర్ కలెక్టరేట్, జనవరి 1 (మనం న్యూస్)ః జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, 18 సంవత్సరాల పైబడిన వారి కుటుంబ సభ్యుల కోసం బుధ, గురువారాల్లో కంటి వెలుగు శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు తాడూరు కరుణాకర్, గాండ్ల శ్రీనివాస్ వైద్య సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

తిమ్మాపూర్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జయంత్ కుమార్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఆకుల జయంత్‌కుమార్ ప్రధాన కార్యదర్శిగా పరకాల ప్రవీణ్‌లు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా రాపెల్లి భాస్కర్, కోశాధికారిగా కాయితి మహేందర్, కార్యవర్గ సభ్యులుగా దాసరి శిరీష, అల్లే రమేష్, అహ్మద్‌అన్సారి ఆలీ, జానా దయానంద్, నాయిబాబు, జక్కని రాజా రమేష్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రాపెల్లి సంతోష్ కుమార్, కరణాల భద్రాచలం, తడుక విశ్వనాథం, మేడి కిషన్, ఇరుకుల ప్రవీణ్ కుమార్, సహాయకులుగా సీనియర్ జర్నలిస్టులు కాంభోజ ముత్యం, మచ్చ ఆనందం, పాలమాకుల శేఖర్‌లు వ్యవహరించారు.

### పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిచడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

శంకరపట్నం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా కెసిఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. శంకరపట్నం మండంల కేశవపట్నం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నిర్వహించిన మన ఊరు మన బడి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న డైనింగ్ హాల్, జిమ్ సెంటర్‌ల నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రసమయి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో ఆధునీకరించేందుకే ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేస్తోన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థిని, విద్యార్థులు చదువుల్లో రాణించి, ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ హనుమంతు, ఎంపిటిసి సభ్యులు అనిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### హమాలీలకు దుస్తుల పంపిణీ

కరీంనగర్, జనవరి 01 (మనం న్యూస్)ః కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లో పని చేస్తున్న హమాలీలకు రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మేయర్ సునీల్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నవ దశ వార్షికోత్సవం

కరీంనగర్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః కరీంనగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నవదశ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా ఉదయం నుండి వివిధ రకాల పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిపారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం, పంచసూక్త మాన్య సూక్త హోమం, పూర్ణాహుతి, అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, ఆయన సతీమణి కార్పొరేటర్ యాదగిరి అపర్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు మల్లికార్జున రాజేందర్ రజని, ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు చల్ల హరి కృష్ణ పద్మ, ఆలయ కమిటీ సభ్యులు డివిజన్ మహిళలు, పెద్దలు, ఆలయ అర్చకులు బైరి అనిల్ కుమార్, తిరుణగిరి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

### సబ్ స్టేషన్‌కు ట్రాన్స్ ఫార్మర్ మంజూరు

మెట్ పల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట గ్రామంలోని సబ్ స్టేషన్ కు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయినట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసిన చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎండి గోపాల్ రావు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మక్కపేట సబ్ స్టేషన్‌కు 50లక్షల రూపాయలతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు చేపట్టినట్లు తెలిపారు. అమ్మక్కపేట సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి అయినా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ లేక ప్రారంభానికి నోచుకోలేదని, ఈ విషయం ఇబ్రహీంపట్నం ప్రజాప్రతినిధులు గత నెలలో తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. సిఎండి గోపాలరావును ఫోన్‌లో సంప్రదించి, ఇక్కడి విద్యుత్ సమస్యలను వివరించి తక్షణ మంజూరుకు ఏర్పాట్లు చేయవల్సిందిగా కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ స్థాపన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని, త్వరలోనే పూర్తి స్థాయిలో ఫీడర్లు తదితర నిర్మాణ పనులు ముగించి అందుబాటులోకి తీసుకురావడానికి విద్యుత్ శాఖ కార్మికులు రేయింబవళ్లు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు.

### మండల ఎస్టీ మోర్చా నూతన కమిటీ

శంకరపట్నం, ఫిబ్రవరి 01 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని బుధవారం నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల అధ్యక్షులు, కేశవపట్నం ఎంపిటిసి సభ్యులు ఏనుగుల అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా లోకిని కుమారస్వామి, లోకిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కేసరపు ప్రశాంత్, లోకిని తిరుపతి, కార్యదర్శులుగా రాయపురం రమేష్, కొమురయ్య, కోశాధికారిగా తిరుపతి,సదయ్య, మండల కార్యవర్గ సభ్యులుగా కెంసారపు పవన్, కెంసారపు అనిల్, లోకిని శ్రీనివాస్, లోకిని రమేష్, లోకిని సాయిరాం, బండి శ్రీనులను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షులు గుర్రం సంతోష్, గొల్లపల్లి రజినీకాంత్, మండల నాయకులు పాల్గొన్నారు.

### అందుబాటులోఆర్టీసీ సేవలు

మల్లాపూర్ ఫిబ్రవరి 1 ( మనం న్యూస్ ) విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ఆర్టీసీ అద్దె బస్సుల సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ భూక్యా గోవింద నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సిర్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో టి ఎస్ ఆర్ టి మెట్ పల్లి బస్సు డిపో వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి డిపో ఆధ్వర్యంలో వివిధ పథకాలు స్టూడెంట్ బాస్ కాసులు, బోధకాలకు కన్సేషన్, డయాలసిస్ కి ఫ్రీ పాస్ ఆర్టీసీ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు .అలాగే విహారయాత్రలకు, తీర్థయాత్రలకు బస్సు డిపో నుండి అద్దె బస్సులను అందించనున్నారని అలాగే కార్గో సేవలు వినియోగించుకోవాలని సర్పంచ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగు రాంరెడ్డి,మెట్ పల్లి డిపోఎస్‌టిఐ జిపి సింగ్,సిఆర్‌సి సురేష్, జంగల్ మేనేజర్ రాఘవ, కార్గో ఉపేందర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 01 మనం న్యూస్ ః పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు బాలికల ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిత్యం ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పాలనను కొనసాగిస్తున్నారని ఎన్నికల ముందు నుండి మొదలుకొని పంట డబ్బులను బ్యాంకులో జమ చేసేంతవరకు అండగా నిలుస్తున్నారని అన్నారు. వికలాంగులు,వృద్ధులు,ఒంటరి మహిళలు,వితంతులు లాంటి వారిక పెన్షన్లను అందిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యమంత్రి దేశవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించేందుకు బిఆర్ఎస్ స్థాపించి ముందుకు సాగుతున్నారని రానున్న రోజుల్లో ప్రజలందరూ ముఖ్యమంత్రికి అండగా నిలిచి దేశవ్యాప్తంగాఅభివృద్ధి పథంలో పచనించేలా తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ నిషాద్ రఫీక్,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సాజిద్, మెడికల్ క్యాంపు అధికారులు డాక్టర్ శ్రీజ,హెచ్ ఈవో శ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల మేనేజర్ అలీముద్దీన్,వార్డ్ ఆఫీసర్స్ రమేష్,ఏఎన్ఎంలు శారధ,రమా,ఆర్‌పిలు మంజుల ఆశావర్కర్లు స్వప్నలతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### సీసీ రోడ్ల నిర్మాణానికి 9.48 కోట్ల నిధులు మంజూరు

**- మంజూరు చేసిన మంత్రి దయాకర్ రావుకు కృతజ్ఞతలు**

**- మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు**

మంథని,ఫిబ్రవరి 01 మనం న్యూస్ ః పంచాయతీరాజ్ శాఖ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన నూతన సీసీ రోడ్లకు డ్రైనేజీ ప్రతిపాదనలు పంపగా మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. మంథని,రామగిరి,ముత్తారం ,కమాన్‌పూర్,పాలకుర్తికి గాను 9 కోట్ల 48 లక్షలు నిధులు మంజూరైనట్లు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే పంచాయితీరాజ్ శాఖ నుండి చిన్న ఓదాల,గుమునూరు, దంతలపల్లి, లక్ష్మీపూర్,గాజులపల్లి,కాకర్లపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలకు సీసీ రోడ్డు నిధులు మంజూరీ చేయించిన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు కు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు నాగుల రాజయ్య, వేల్పుల రాజయ్యలతో పాటు తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెండే రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కనవేన ఓదులు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనవరి నెలలో 106 శాతం ఉత్పత్తి సాధించిన ఏఎల్పీ

**- 90 శాతం సాధించిన ఆర్జీ-3 ఏరియా**

**- జీఎం ఏపీఏ,జియం ఆర్జీ-3**

రామగిరి,ఫిబ్రవరి 01 మనం న్యూస్ ః జనవరి నెలకు రామగుండం-3 ఏరియ 6.4 లక్షల టన్నులకు గాను 5.75 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 90 శాతం సాధించింది. ఓసి-1 గని 3.40 లక్షల టన్నులకు గాను 3.47 ల టన్నులు సాధించి 102 శాతం సాధించింది. ఏప్రిల్ నుండి జనవరి వరకు ఆర్జీ- 3 ఏరియా మొత్తమ్మీద 87 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించింది. మట్టితొలగింపు (ఓబి) లో రామగుండం-3 జనవరి నులకు 60 లక్షల క్యూబిక్ మీ లక్ష్యానికి గాను 51.12 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టి తొలగించి 85 శాతం సాధించింది.ఓసి-1 సిహెచ్‌పి నుండి జనవరి నెలలో 8.16 లక్షల టన్నుల బొగ్గు రవాణ కాగా పదినెలలో 58.42 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయబడింది. ఉత్పాదకత (ఓఎంఎస్) జనవరిలో ఆర్జీ-3,12.46 పదినెలలకు 9.68 సాధించింది. ఏఎల్పి గని జనవరి నెల 1.82 లక్షల టన్నులకు గాను 1.92 ల టన్నులు ఉత్పత్తి చేసి 106 శాతం సాధించింది. పదినెలలకు 73 శాతం ఉత్పత్తి సాధించింది. ఓసీ-1 ఉత్పత్తి ఆశాజనకంగా ఉందని తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మిగిలి ఉన్నకాలంలో మనం లక్ష్యాన్ని సాధించాలని,సెంటనరి కాలనీలో సుందరంగా




నిర్మించిన పబ్లిక్ పార్క్ను ప్రజలందరూ వినియోగించుకొని ఆరోగ్యవంతులు కావాలి అని జియం ఆర్జీ-3 టి.వెంకటేశ్వరరావు కోరారు. ఏపిఏ జియంగా బుధవారం రిపోర్ట్ చేయడం జరిగిందన్నారు.

మీ సహాయ సహకారాలు ఏళ్ల వేళల ఉండాలని కోరారు. ఈ నెలలో 106 శాతం, ఏప్రిల్ నుండి జనవరి వరకు 73 శాతం ఉత్పత్తి ని ఏఎల్పి సాధించింది. ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేసిన ఉద్యోగులందరికి అభినందనలు తెలిపారు. కార్మికుల కార్మిక నాయకుల సహకా రంతో లక్ష్యాన్ని సాధిద్దాం అని జీఎం ఏపిఏ కే.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ లు పి.ఎలిషా,సీతారామం,ఫైనాన్స్ ఏజీఎంపి శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు ఎన్.రాధాకృష్ణ,ఎం.నరేందర,కే.నాగేశ్వర్‌రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురామ్,ఐఈడీడీజియం కే.చంద్రశేఖర్,పర్సనల్ డిజి ఎం విలాస్,శ్రీనివాస్, పోద్దార్,సివిల్ ఎస్ ఈ పద్మరాజులతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం ప్రారంభం

కరీంనగర్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్)ః డాక్టర్ రజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న రజనీ ఫెర్టిలిటీ సెంటర్, శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు బుధవారం ప్రారంభించారు. పది మంది పిల్లలు లేని దంపతులకు ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సనందించడానికి ఈ శిబిరాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం డాక్టర్ బిఎన్.రావు మాట్లాడుతూ మాతృత్వం అనేది ప్రతి మహిళ జీవితంలో ఒక వరం లాంటిదని, అలాంటి వరాలను పేద ప్రజలకు అందించాలనే సదుద్దేశ్యంతో రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఎంతో ఖర్చుతో కూడుకున్న ఐవిఎఫ్ వైద్యాన్ని అందించాలన్న ప్రయత్నానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్ డాక్టర్ బంగారి రజనీ



ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ శిబిరాన్ని ఈ నెల 1 నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు, ఈ క్యాంపుకు హాజరైన వారిలో పది మంది దంపతులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి ఉచితంగా ఐవిఎఫ్ చికిత్సనందించనున్నట్లు తెలిపారు. రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లి బంగారి లక్ష్మీ స్మారకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్నట్లు తెలిపారు. గతంలో రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా తల్లితండ్రులుగా మారిన దంపతులు ఈ శిబిరానికి హాజరై, వారి సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. వారి పిల్లలకు డాక్టర్ రజనీ ప్రియదర్శిని ఈ సందర్భంగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగన్ మోహన్ రావు, జాయింట్ సెక్రటరీలు డాక్టర్ ఎంఎల్ఎన్.రెడ్డి, డాక్టర్ అలీం, కరీంనగర్ ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంకిరణ్ పొలాస, ఎఫ్ఓజిఎస్ఐ అధ్యక్షులు డాక్టర్ చంద్రమతి, సెక్రెటరీ డాక్టర్ కొల్లూరి రాధ, కోశాధికారి డాక్టర్ నీలిమ, కరీంనగర్ మాజీ ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్.లక్ష్మణ్, కరీంనగర్ ఐఎంఎ మహిళా విభాగం ప్రతినిధులు డాక్టర్ ఝాన్సి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ విజయలక్ష్మిలతో పాటు రజనీ ఫెర్టిలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరానికి సుమారు 140 మంది పిల్లలు లేని దంపతులు హాజరయ్యారు.

## కనీస మద్దతు ధర కల్పించి పత్తి రైతులను ఆదుకోవాలి

**- క్వింటల్‌కు 15 వేలు రూ.ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి**

**- టిడిపి మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాదాడి శ్రీనివాస్‌రెడ్డి**

మంథని,ఫిబ్రవరి 01 మనం న్యూస్ ః పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాదాడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పత్తి రైతులు అరుకాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఆరుకాలము పండించిన పంట చేతికి చేరేసరికి ధరల్లో హెచ్చుతగ్గులతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పెద్దపల్లి జిల్లాలో అధిక వర్షాభావంతో పంటలు దిగుబడిరాకా, కూలి ఎక్కువ ఇచ్చి పత్తి పంటను రైతు ఇంటికి తెచ్చి అమ్మకానికి తీసుకెళ్తే రోజు రోజుకు ధరను దళారులు తగ్గిస్తూ రైతులను ధగాచేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరేతనట్టు చోద్యం చూస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సీసీఐ ని రంగంలోకి దించి రైతులకు క్వింటాలుకు 15 వేలు వెచ్చించి



కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పత్తికి కనీస మద్దతు ధర కల్పిస్తూ పత్తి రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్‌చేశారు. రైతుల పక్షాన రైతులకు న్యాయం జరిగేవరకు టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెండె రాజయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు మెండే లక్ష్మి,మంథని, మహ ముత్తారం,మంథని ముత్తారం,మహదేవపూర్,కాటారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మేదరవైన ఓదెలు, అందే భాస్కరాచారి, రాజ్ మహమ్మద్,వీరమల్ల రాజబాబు,చీర్ల మల్లారెడ్డి,జిల్లా యువత నాయకులు బదుగు మహేష,తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## క్రీడల పోస్టర్ విడుదల కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా



వనపర్తి, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: అమాత్య స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలో జరగనున్న జాతీయ క్రీడల స్ఫూర్తితో వనపర్తి జిల్లాలో నిర్వహించే క్రీడల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష విడుదల చేశారు. నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2023 క్రీడలను గచ్చిబౌలిలో 2 ఫిబ్రవరి నుండి 5 వరకు జరగనున్న జాతీయ స్థాయి క్రీడల స్ఫూర్తితో వనపర్తి జిల్లాలో వచ్చే ఉగాదికి క్రికెట్ వాలీబాల్ కబడ్డీ చెస్ వంటి క్రీడలను నిర్వహించనున్నట్లు నేషనల్ మాస్టర్స్ గేమ్స్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొగిలి సత్యా రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యం ఉన్నప్పటికీ ఆర్థిక వెనుకబాటుతనం వల్ల ముందుకు పోవడం లేదనే ఆలోచనతో జిల్లాస్థాయి క్రీడల పోటీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పైన పేర్కొన్న క్రీడలపై ఆసక్తి ఉన్న యువత 9000 306 719 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తే జరిమానాలు తప్పవు



జడ్చర్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జాతీయ రహదారిపై రాంగ్రోట్లో ప్రయాణిస్తే జరిమానాలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం 44వ జాతీయ రహదారి పై కావేరమ్మపేట దగ్గర రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. రాంగ్ రూట్లో వాహనదారులు ప్రయాణించటం వల్ల కలిగే అనర్థాలను అవగాహన కల్పించారు. చాలామంది వాహనాదారులు ప్రమాదం అని తెలిసి కూడా రాంగ్రోట్లో వస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరైనా రాంగ్ రూట్లో వస్తే వారికి మొదట అవగాహన కల్పిస్తూ వారికి తప్పకుండా చాలన్ ద్వారా జరిమానాలు వేస్తామని అన్నారు. ముఖ్యంగా యువత వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర ఎన్నికల బడ్జెట్ ఏ రంగానికీ మేలు చేయదు

నారాయణపేట, ఫిబ్రవరి 1, మనం న్యూస్: బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ రంగానికి మేలు చేయదని,కేవలం వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే బడ్జెట్‌లో ఎన్నికలు జరిగే కొన్ని రాష్ట్రాలకు మాత్రమే(కర్ణాటక కు 5,300 వేల కోట్లు) నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిదని నారాయణపేట కాంగ్రెస్ నాయకులు పుర కౌన్సిలర్ ఎండి సలీం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆచరణలో సాధ్యం కాని విధంగా బడ్జెట్ ను రూపొందించారన్నారు. వ్యవసాయానికి అరకొర నిధులను కేటాయించి, చేనేత, మరియు ఇతర రంగాలకు ఉత్తచేయి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా సాధించడంలో బీజేపీ మరియు బిఆర్ ఎస్ ఎంపి లు విఫల మయ్యారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉద్యోగులకు ప్రోత్సాహకాలు, యువతకు ఉపాధి కల్పనకై నిధుల కేటాయింపు లేకపోవడంతో వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. వెనుకబడిన నారాయణపేట జిల్లాకు కొత్తగా కృష్ణ-వికారాబాద్ రైల్వే లైను ఏర్పాటు ఊసే ఎత్తకపోవడం దారుమణ మన్నారు. ఆర్థిక బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం విడ్డురంగా ఉందన్నారు.

## విజయవంతం అయిన పశువైద్య శిబిరం



పెబ్బేరు, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జాతీయ సేవా పథకంలో భాగంగా వైద్యశాఖ పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో వనపర్తి జిల్లా సహకారంతో పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ వారు ఏడు రోజులు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక పశు వైద్య శిబిరం విజయవంతమైనది అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విజయవంతం కావడంలో సహాయ సహకారాలు అందించిన జిల్లా ప్రశు వైద్యాధికారి పశు వైద్యులకు పశు వైద్య సిబ్బందికి స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులు మరియు మత్స్య కళాశాల సిబ్బందికి పశు వైద్య కళాశాల అసోసి యేషన్ డిఎన్. డాక్టర్ ఉదయ్ కుమార్ గారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. స్థానిక సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి సునీత రాధాకృష్ణ గారు,సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు గారు,మాజీ ఎంపీటీసీ కట్ట శ్రీనివాస్ రెడ్డి తాటికొండ కృష్ణ, గోవిందు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో పేట - కొడంగల్ ఎత్తిపోతల గురించి మాట్లాడాలి

నారాయణపేట, ఫిబ్రవరి 1, మనం ప్రతినిధి: రాబోయే అసెంబ్లీ సమావేశాలలో జిల్లా ఎమ్మెల్యేలు జీవో 69 అమలు చేసి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడి జిల్లా రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా జల సాధన సమితి కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు.పాలమూరు - రంగారెడ్డి ద్వారా చివరి ఆయకట్టు అవుతుంది కావున పేట జిల్లాకు సాగునీరు వచ్చే అవకాశం లేదు అని అన్నారు.ప్రస్తుతం కొల్లాపూర్, గద్వాల్ లో చివరి ఆయకట్టు వరకు నీళ్ళు ఇవ్వాలని రైతులు ,ప్రజా ప్రతినిధులు ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీళ్ళు వరద జలాలు కావున భవిష్యత్తు లో ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన కూడా చివరి ఆయకట్టు అయిన పేట జిల్లా కు సాగునీరు ఇవ్వాలని ఉద్యమాలు చేయవసి వస్తుందని అన్నారు. కావున చరిత్ర లో పేట జిల్లా ఎమ్మెల్యే నిలువాలంటే 69 జీవో ద్వారా నే రైతులకు సాగునీరు ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వానికి తెలియచేయాలని కోరారు.

## విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనందించాలి

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శాంత కుమారి
- దేశానికే ఆదర్శం మన పాఠశాలలు
- ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్
- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత ఏది...? ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని, బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మన ఊరు-మన బడి, 'మన బస్తీ-మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో 26 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు పూర్తయిన వెల్దండ యంఆర్సీ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ శాంత కుమారి, శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్, శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన నూతన ఫర్నిచర్ ను వారు తిలకించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మౌలిక వసతుల కల్పనలో దేశంలో రాష్ట్రం ముందంజల్లో ఉందన్నారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె వెల్లడించారు. ఉపాధ్యాయులు పాఠ శాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయా లన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఓ అరగంట మెడిటే షన్‌తో పాటు క్రీడలను నిర్వహించాలన్నారు. తద్వారా విద్యార్థులకు మేధా శక్తిని పెంపొందుతున్నారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులు విద్యను అభ్య సించేందుకు యోగ ఒక మంచి సాధన అని ప్రతిరోజు విద్యార్థులకు నిర్వ హించాలని ఉపాధ్యాయులను ఆమె కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యా వైద్యానికి అధిక ప్రాధా న్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రానున్న అసెంబ్లీ బడ్జెట్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. మన ఊరు - బడి పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.7,289 కోట్లతో 12 రకాల మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల విద్యలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఉపా. ద్యాయులు కూడా ప్రశాంత వాతావరణంలో పాఠాలు బోధించే అవకాశం కలిగిందన్నారు. గ్రామాలలోని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన చేపట్టి, దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1100 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి 6 లక్షల మంది విద్యార్థులకు విద్యనందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక లక్షా 25 వేల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్‌నని కొనియాడారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం మీ భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. నాగర్ కర్నూలు జిల్లాలో మొదటి విడతలో రూ. 80.75 కోట్లతో 290 స్కూళ్ళను ఆధునీకరి స్తున్నామని, మూడు దశల్లో అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొట్టమొదటిగా వెల్దండ పాఠశాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మొదటి విడతలో భాగంగా 39 కోట్ల రూపాయలతో 107 పాఠశాలలను ఆధునికరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తూ బదిలీలు, పదోన్న తులు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి శాసనమండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మన ఊరు మన బడి పథకం క్రింద - పాఠశాలల్లో పరిశుభ్రమైన త్రాగునీరు, టాయి లెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదులు, మంచి లైటింగ్ సదుపాయం, భోజన వసతి ఏర్పాట్లు, గ్రీన్ బోర్డులు, డిజిటల్ తరగతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని పనులతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం నేడు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత లేని విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టిందని విమర్శిం చారు. పేద ప్రజల అభ్యున్నతికి బడ్జెట్ ఏమాత్రం సహాయ పడేలా లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో మొట్టమొదటిగా ప్రారంభం చేస్తున్న వెల్దండ పాఠశాల అని జిల్లాలో 290 పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, ఆర్ అండ్ బి ఈఈ భాస్కర్, మండల విద్యాధికారి శంకర్ నాయక్, సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సత్యం, రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తాం

- ప్రభుత్వ ప్రాధాన్య పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి
- జిల్లా నూతన కలెక్టర్ జి. రవి



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రజలందరి సహకారంతో మహబూబ్ నగర్ జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని నూతన జిల్లా కలెక్టర్ జి. రవి తెలిపారు. బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ గతంలో తనకున్న అనుభవంతో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, అందరి సహకారంతో జిల్లాను ముం దుకు నడిపిస్తానని తెలిపారు. తాను మహ బూబ్ నగర్ జిల్లాకు కొత్త అయినప్పటికీ, త్వరలోనే జిల్లా గురించి పూర్తిగా తెలుసుకొని గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్ల మాదిరిగానే అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతో జిల్లాను ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.మహబూబ్ లాంటి జిల్లాలో పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే .చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్య తలు చేపట్టిన జి. రవి, ఐ ఏ ఎస్ (2015 ) స్వస్థలం మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ధర్మారం గ్రామం. వరంగల్ లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఎల్ కె జి నుండి 5వ తరగతి వరకు చదివారు. ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు కోరుకొండ సైనిక్ స్కూల్లో విద్యాభ్యాసం చేశారు. వరంగల్ ఆర్ ఈసి కళాశాలలో బీటెక్ పూర్తి చేసి, ఏపీ జెన్కోలో ఇంజనీర్ గా పనిచేశారు. అనంతరం గ్రూప్-1 ద్వారా ఎంపికై 2008 లో నల్గొండ జిల్లాలో శిక్షణ పొందిన తర్వాత పాల్వంచ, అదిలాబాద్, దేవరకొండ ఆర్డిఓ గా పనిచేశారు. అనంతరం నల్గొండ డిఆర్ఓగా పనిచేశారు. జిల్లాల విభజన తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ గా, హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ గా పని చేస్తూనే హైద్రాబాద్ ఇన్చార్జి జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా మూడు సంవత్సరాలు పని చేసిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌గా బుధవారం ఆయన పదవి బాధ్యత లను చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీక రించిన జిల్లా కలెక్టర్ జి. రవికి రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతి నిధులు జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## అర్హులందరికీ మూడు లక్షల రూపాయలు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 1, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇంటి స్థలం ఉన్న ప్రతి పేదవాడికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణం లోని బీసీ కాలనీలో లబ్ధిదారులకు దరఖాస్తు పెట్టి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల ప్రవేశపెట్టే బడ్జెట్లో ప్రత్యేక కేటాయించి అందరికీ మూడు లక్షల రూపాయలు అందిం చాలని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారని వాటిని త్వరితగతిన పూర్తి చేసి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇంటి స్థలాలు ఇచ్చే జీఓ ను రద్దు చేశారని దానిని పునరుద్ధరించి ఇంటి స్థలం లేని పేదవారికి ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ఐద్వా జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి కే గీత జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు కాశన్న సిఐటియు జిల్లా కోశాధికారి అశోక్ ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ నరసింహ బాలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికితీయడం కోసమే సైన్స్ ఫెయిర్



చిన్నంబావి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: చిన్నం బావి మండల కేంద్రంలోని దగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానాన్ని వెలికి తీయడం కోసమే సైన్స్ ఫెయిర్‌లో భాగంగా మండ లంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్ లను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా హాజరైన స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు సోమేశ్వరమ్మ, జిల్లా పరిషత్ సభ్యురాలు కేసి రెడ్డి వెంకట్రమణమ్మ చిన్నారెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, శ్రామిక వికాస కేంద్ర స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లక్ష్మణరావు పిల్లలు ప్రదర్శనలను తిలకించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం కోసం ఏర్పాటు చేసిన ఈ మండల స్థాయి సైన్స్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో మొదటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయ్యా వారిపల్లి మరియు పెద్ద దగడ పాఠశాలకు, ద్వితీయ బహుమతి కేజీబీవీ పాఠశాలకు, తృతీయ బహుమతి దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సువర్ణ కురుమ య్య, ఉప సర్పంచ్ గంగాధర్, అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ రామ స్వామి, కొప్పునూరు హై స్కూల్ చైర్మన్ నరసింహ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కెం గోవింద్, శ్రామిక వికాస కేంద్రం ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపాలు, మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్, ఎస్ వి కే సిబ్బంది హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ మార్పు కోసం కేవీపీఎస్ అలుపెరగని పోరాటం

- 2023 కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణలో మున్సిపల్ ఛైర్మన్



అలంపూర్, ఫిబ్రవరి 01 (మనం. న్యూస్) : సమాజ మార్పు కోసం కెవిపిఎస్ సంఘం అలుపెర గని పోరాటం చేస్తుందని మున్సి పల్ ఛైర్మన్ మనోరమ వెంకటేష్ పేర్కొన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో కెవిపిఎస్ 2023 డైరీని మున్సిపల్ ఛైర్మన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సి పల్ ఛైర్మన్ మాట్లాడుతూ.. కెవిపిఎస్ సంఘం సమాజంలో మార్పు కోసం అలుపెరగని పోరాటం చేస్తుందని, దళితులు విద్య ద్వారా ఆర్థికంగా ఎదిగితే కుల అసమానతలు తగ్గుతాయన్నారు. డైరీలో చట్టాల గురించి, జీఓల గుర్తించి క్లుప్తంగా వివరించారని, వీటిని సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. కెవిపిఎస్ సమాజ మార్పు కోసం మరిన్ని పోరాటాలు చేయాలని, రాబోయే రోజుల్లో తమ వంతు సహకారం సంఘానికి అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జోగుళాంబ గద్వాల జిల్లా కార్యదర్శి జి. రాజు, మండల అధ్యక్షులు కె. వెంకటస్వామి, టౌన్ కార్యదర్శి అయ్యప్ప, బిఆర్ఎస్ టౌన్ కార్యదర్శి వెంకట్రామయ్య శెట్టి, విశ్రాంత అధ్యాపకులు అబ్దుల్ హక్, సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి బి. నర్సింహ్మ, గ్రామస్తులు వెంకటస్వామి, మౌలాలి, నాగన్న, దేవ రాజు, దానేలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి


## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దాం

- బీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు వీరేష్



జడ్చర్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జడ్చర్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దామని జడ్చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు వల్లూరు వీరేష్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించేందుకు జడ్చర్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు, యువకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో భారీ ఎత్తున దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి విజయవంతం చేయాలని, సేవా కార్యక్రమాల్లో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## నేత్ర పరీక్షల శిబిరంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



వీపనగండ్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్ర మానికి బుధవారం నాడు ఎంపీపీ కమలేశ్వరరావు గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహ రెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌లో నిర్వహి స్తున్నటు వంటి కంటి వెలుగు కార్యక్ర మాన్ని స్వయంగా పర్యవేక్షణ చేశారు. అలాగే ఎంపీపీ కమలేశ్వరావు కంటి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు కళ్ళ అద్దాలు ధరించాలని తెలిపారు.అలాగే ఎంపీపీ కమలేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించినటువంటి కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు వైద్య బృందం ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేయాలి

- జనం మెచ్చిన నేత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ



జడ్చర్ల, ఫిబ్రవరి 1, మనం న్యూస్: జడ్చర్ల ఎమ్మెల్యే, జనం మెచ్చిన నేత డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పిలుపునిచ్చారు. బుధ వారం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తూ, నియోజక వర్గాన్ని అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఈనెల 3వ తేదీన శుక్రవారం జడ్చర్ల నియో జకవర్గం, మున్సిపాలిటీలో జరిగే జన్మదిన వేడుకలలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఒకవైపు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే మరోవైపు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే నాయకులు, కార్యకర్తలు, సాధారణ జనానికి ఆపదలో అండగా నిలుస్తూ జనం మెచ్చిన నేతగా గుర్తింపు పొందారని, జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనుకంజ వేయకుండా లక్ష్యసాధన కోసం లక్షణంగా ముందడుగు వేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మన నాయకుడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం 3వ తేదీ భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయని, 44వ జాతీయ రహదారి ఫ్లైఓవర్ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవీందర్ దంపతులు ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమంలో, బాదేపల్లి మార్కెట్ యార్డ్ గంజిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని, పట్టణ ప్రాంత మరియు అన్ని మండలాల గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగుతో పేదల కండ్లలో వెలుగులు నింపుతున్న తెలంగాణ ప్రభుత్వం

- కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలి
- సర్పంచ్ చక్రధర్ గౌడ్



చిన్నంబావి, ఫిబ్రవరి 1, మనం న్యూస్: చిన్నంబావి మండల కేంద్రంలోని అమ్మాయి పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక అమ్మాయి పల్లి సర్పంచ్ చక్రధర్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైనటు వంటి పథకాలను అందించింది అలాంటి పథకాలలో కంటి వెలుగు పథకం కూడా ఒకటి దానిలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి వారు కంటి వెలుగు లో భాగమై తమ కళ్ళను పరీక్షించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని అన్నారు. డాక్టర్ వంశీకృష్ణ కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి క్యాంపు నిర్వహణ తదితర విషయాల గురించి చర్చించడం జరిగింది. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ చక్రధర్ గౌడ్ తో పాటుగా డాక్టర్ వంశీకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, టిఆర్ఎస్ నాయకులు రామన్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యం అమృతం విషం

భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఆలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు. ఆలస్యం చేస్తే అమృతం కూడా విషం అవుతుంది అనే సారాంశం ఇది. ఇదే విషయం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విషయంలో కూడా ఇదే జరగనుందా అంటే ఔను అనే సందేహం కలుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఏకైక వ్యక్తి జలగం వెంగళరావు . అంతటి ప్రజాధరణ పొందిన ఏకైక వ్యక్తి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇక్కడ ఇద్దరు కూడా ఉమ్మడి జిల్లాలో వ్యక్తిగతంగా ,పార్టీలకు అతీతంగా ప్రజాధరణ పొందిన నేతలు. గత కాలంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ఖమ్మం ఎంపీగా గెలిచి తనతో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలు గెలిపించుకున్న చరిష్మా కలిగిన నాయకుడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో టిఆర్ఎస్( బి.ఆర్.ఎస్) లో చేరి ఒక వెలుగు వెలిగిన పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. తర్వాత కాలంలో ( 2019) ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కాకుండా నామ నాగేశ్వరాకి పార్లమెంట్ టికెట్ ఇచ్చి టిఆర్ఎస్ తరపున పోటీ చేసి విజయం సాధించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీగా గెలిచి ,ముగ్గురు ఎమ్మెల్యేలను గెలిపించుకునే విషయంలో శ్రీనివాసరెడ్డి చరిష్మా ఏమిటో కెసిఆర్ కి తెలిసి తన పార్టీలోకి ఆహ్వానించారు. ఇదంతా గతం.తక్కువ సమయంలో ప్రజా ఆదరణ పొందిన పొంగిలేటి .... ఉమ్మడి రాష్ట్రంలో , రాష్ట్ర విభజన సమయంలోను తక్కువ సమయంలో పార్టీలకు అతీతంగా ప్రజాధరణ పొందిన ఏకైక వ్యక్తి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి. ఎంతగా ప్రజాదరణ పొందారు అంటే ప్రతి పార్టీలో ఉన్న సామాన్య కార్యకర్త సైతం పొంగులేటి నాయకత్వం బలపరిచే విధంగా అకుంఠ దీక్షతో ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సైతం ప్రజలు సంసిద్ధం అయ్యారు.పార్టీ మారే విషయంలో తర్జుమా పడుతున్న పొంగిలేటి....పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారటం ఖాయం అని ఉమ్మడి జిల్లా ప్రజలు భావించారు. అందుకు అనుగుణంగానే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో తన అనుచరులతో ఆత్మీయ సమ్మేళన



పేరుతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసి అనుచరుల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలిసింది. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేరతారు అంటూ విపరీతంగా ప్రచారం కూడా జరిగింది. ఏమి జరిగిందో ఏమో కానీ ఆ కార్యక్రమం ఇప్పటివరకు జరగలేదు. తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైఎస్ షర్మిలను కలవటం ఒక సందర్భంలో వైయస్ సంక్షేమ పథకాలను ప్రస్తావించడం మళ్ళీ శ్రీనివాస్ రెడ్డి వైఎస్ఆర్సిటిపి వైయస్ షర్మిల పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయంటూ మళ్లీ వార్తలు గుప్పమన్నాయి. ఒకసారి బిజెపి మరొకసారి షర్మిల పార్టీ అంటూ ఇలా అనేక భిన్న అభిప్రాయాలు ప్రజల్లోకి వస్తున్నాయి. ఇంతవరకు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి నేను ఫలానా పార్టీలోకి చేరతాను అని ఇప్పటివరకు ప్రకటించలేదు.బిజెపిలో చేరితే లాభమా.. నష్టమా....పొంగిలేటి శ్రీనివాసరెడ్డి మొదట్లో అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేరతారంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చ జరిగింది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కొంత ఓట్ బ్యాంకు కలిగి ఉంది. అది కూడా హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో మాత్రమే కొంత ఓట్ బ్యాంకు సంపాదించుకుంది. అయితే అధికారం చేపట్టే అంత బలం బిజెపికి లేదు. ఒకవేళ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిజెపిలో చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మైనార్టీ ఓట్లు కోల్పోవాల్సి వస్తుంది. మైనార్టీలు మొదటి నుంచి బిజెపికి వ్యతిరేకమే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మైనార్టీల ఓట్ బ్యాంక్ గణనీయంగా ఉంది. అంతేకాదు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిజెపి ఆశించిన స్థాయిలో లేదు. నాయకులు కూడా ప్రజలకు తెలిసినంత గ్లామర్ లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉన్న అభిమానులు తప్ప బిజెపి వలన ఎలాంటి ఉపయోగం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు...వైయస్ షర్మిల పార్టీలో చేరితే ఉపయోగం ఏమిటి.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్సిపి లో చేరి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి విజయం సాధించారు .ఆయనతోపాటు తన అనుచరులను మూడు స్థానాల్లో ఎమ్మెల్యేగా గెలిపించడంలో తీవ్రంగా కృషిచేసి తన రాజకీయ చరిష్మా ఏమిటో చూపించారు. అప్పుడున్న పరిస్థితి వేరు తెలంగాణ రాష్ట్రం విభజన జరిగిన తర్వాత రాజకీయ పరిస్థితులు చాలా మారాయి. ఇటీవల తెలంగాణలో వైఎస్ షర్మిల పార్టీ పెట్టి పాదయాత్ర చేస్తుంది. పాదయాత్రలో జనాలు కొంచెం కనిపించిన అందరూ ఓటు వేస్తారని చెప్పలేం. అది కాకుండా తెలంగాణ రాష్ట్రంలో వైయస్ షర్మిల అంతగా ప్రభావం చూపే అవకాశాలు లేవు. ఒకవేళ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైయస్ షర్మిల పార్టీలో చేరితే, తాను మూడు సంవత్సరాలు కష్టపడి ప్రజల్లోకి వెళ్లి సంపాదించుకున్న ప్రేమ అభిమానం కార్యకర్తలు ప్రజల్లో ఉంటుంది అనేది ఖచ్చితంగా చెప్పలేం.పొంగులేటి కాంగ్రెస్ లో చేరాలని నాయకులు ,అభిమానుల ఒత్తిడి....? ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి తక్కువ కాలంలోనే అగ్ర నాయకులకు దీటుగా తన అనుచర వర్గాన్ని ఏర్పాటు చేసుకోవటమే కాకుండా ప్రజల మనసుల్లో కూడా స్థానం సంపాదించారు. పార్టీ మారే విషయంలో బిజెపి, వైఎస్ షర్మిల పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీ అయితేనే తమకు జరిగిన అవమానాలకు బదులిచ్చేందుకు సరైన వేదిక అని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం పడుతున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓట్ బ్యాంక్ కలిగి ఉంది. గత ఎన్నికల్లో కూడా ఆరు స్థానాలు గెలుచుకొని మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థులే కావటం గమనార్హం. మొదట్నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కు బలమైన ఓటు బ్యాంకు ఉంది. దాంతోపాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే తన అనుచర వర్గంతో పాటు కాంగ్రెస్ బలంగూడ తోడవడంతో పదికి పది స్థానాలు గెలుస్తారు అనటంలో ఎలాంటి సందేహం లేదు. అందుకనే పొంగేటి అభిమానులు ప్రజలు కాంగ్రెస్ పార్టీలోనే చేరితే భవిష్యత్తు ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఒత్తిడి చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి.


## మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్):ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో ప్రారంభించారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ చాక్పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం, అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యుత్తు సౌకర్యం, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాట్లును సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించి పరిశీలించారు.ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మన ఊరు...మన బడి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మాట్లాడుతూ విద్య వ్యవస్థలో సువర్ణ అధ్యాయం మొదలైంది ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు కార్పొరేట్ స్కూల్స్ లో కనిపించవు ప్రభుత్వ రంగం లో ఉన్న విద్య వ్యవస్థను కాపాడేందుకు సిఎం కేసీఆర్ 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని తీసుకువచ్చారు తెలంగాణ వ్యాప్తంగా 'మన ఊరు-మన బడి' కార్యక్రమానికి 10 వేల కోట్ల రూపాయలు కేటాయింపు సత్తుపల్లి నియోజకవర్గం లో 'మన ఊరు-మన బడి' లో 120 పాఠశాలలు ఎంపిక భారత దేశానికి రోల్ మోడల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ పాటశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన తెలంగాణ లో కంటి వెలుగు పథకాన్ని ఇతర రాష్ట్రాల్లో అమలు చేసే ఏర్పాట్లలో అయా ముఖ్యమంత్రులు ఉన్నారు కొంత మంది స్వార్థ పరులు అభివృద్ది పథకాలను విమర్శిస్తున్నారు స్వార్థం కోసం అవకాశం కోసం విమర్శలు చేస్తున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీతారామ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులకు కొద్ది రోజుల్లోనే నష్టపరిహారం చెల్లింపుకొంతమంది తప్పుడు పద్దతుల్లో అమాయక గిరిజనులను రెచ్చ గొడుతున్నారు,పట్టాలు ఇప్పిస్తానని గిరిజనుల వద్ద నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు అబ్దుల్ కాలం స్ఫూర్తి తో కలలను సహకారం చేస్తున్న ముఖ్యమంత్రి తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్

## షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి చెక్కుతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెళ్లి కానుకగా చీరను బహుమతిగా అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## రాష్ట్ర స్థాయి డ్యాన్స్ ప్రోగ్రామ్‌లో రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థి ప్రతిభ



ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): గత నెల 29న భక్తరామదాసు కళాక్షేత్రంలో కిరణ్ ఫౌండేషన్ కల్చరల్ డ్యాన్స్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కూచిపూడి, భరత నాట్యం డ్యాన్స్ ప్రోగ్రామ్‌లో వి.డి.ఓస్ కాలని, రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న బి. మహేష్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మూడవ బహుమతి సాధించాడని ఆ విద్యార్థికి పాఠశాల డైరక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ బహుమతిని, ప్రశంసాపత్రాన్ని బహుకరిస్తూ తమ విద్యార్థులు వివిధ రంగాలలో చదువుతో పాటు ప్రతిభను ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనటానికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని విజ్ఞప్తి చేసారు.

# ఉపాధికి ఉరేసిన కేంద్ర బడ్జెట్

భద్రాచలం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీల పైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా కమిటీ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ జిల్లా వ్యాప్త ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేలకోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి 40% పైగా నిధులను తగ్గించడం అంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిని కల్పించే బాధ్యత నుంచి తప్పుకోవాలని చూడటమే నన్నారు. దేశంలో 15 కోట్ల కుటుంబాలను ఉపాధికి దూరం చేయడమే అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలో 55 లక్షల జాబ్ కార్డులు కలిగిన కుటుంబాల



పనిమీద తీవ్రమైన ప్రభావం పడనున్నది గ్రామీణ ప్రాంత పేదలకు ఆహార భద్రతను కల్పించడం కోసం గత సంవత్సరం 2, 87, 194 కోట్లను బడ్జెట్లో కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1, 97,350 కోట్లకు తగ్గించిందని ఇది జిల్లాకు కూడా తీవ్ర నష్టం అన్నారు. అంటే సబ్సిడీ బియ్యం గోధుమలు పిండి పామాయిల్ వంటివి అందించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు తప్పుకో చూస్తున్నట్లు కనిపిస్తున్నది రైతులకు అందించే ఇన్పుట్ సబ్సిడీ రెండు లక్షల 25 వేల కోట్లు గత బడ్జెట్లో కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 1,75 వేల కోట్లకు తగ్గించింది ఒక్క యూరియా పైన నే 15 వేల కోట్లను తగ్గించటం ఆందోళన కలిగిస్తున్నది గిట్టుబాటు ధరల గురించి చట్టం తీసుకొస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం మాట వరసకు కూడా మాట మాట్లాడకపోవడం రైతుల మీద ఉన్న కపట ప్రేమకు నిదర్శనం దేశవ్యాప్తంగా ఉన్న కౌలు రైతులు పాడు సాగుదారుల భూ నిర్వాసితుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం మోడీ ప్రభుత్వ కుటిల బుద్ధికి నిదర్శనం విద్యా వైద్య రంగాల పైన గతం కంటే నామాత్రంగా 2000 కోట్లను అదనంగా కేటాయించి చేతులు దులుపుకోవడం దుర్మార్గమైనటువంటి ఆలోచన గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెట్టే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి తక్షణమే వీటి పైన పునరాలోచన ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

### 24 గంటల్లోగా ఎమ్మెల్యే

# గువ్వల బాలరాజు క్షమాపణ చెప్పాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): తిరుమలయపాలెం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ పాలేరు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో పాలేరు అసెంబ్లీ బీఎస్పీ అధ్యక్షులు వెన్నబోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారం ఉన్నదన్న అహంభావంతో స్థాయిని మరచి జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ మాయావతిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుని విమర్శించటం తగదన్నారు రాజ్యాంగాన్ని మారిస్తే ఏమవుతుంది అని అన్నటువంటి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ బహుజన సమాజ్ పార్టీ నాయకులను విమర్శించటం తగదు అన్నారు అలా వ్యంగ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడిన మాటలను వెనుకకు తీసుకుంటున్నాను అని బహుజన సమాజ్ పార్టీ నాయకులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని. లేకుంటే అతనిపై చర్య తీసుకోవడానికి వెనకాడబోమని గువ్వల బాలరాజు దళిత ద్రోహి అని 2014లో దళిత ముఖ్యమంత్రిని చేస్తామని టిఆర్ఎస్ మేనిఫెస్టోలో తెలిపితే గువ్వల బాలరాజు అనే వ్యక్తి దళితులకు ముఖ్యమంత్రి పదవి అవసరం లేదు అని చెప్పినటువంటి దళిత ద్రోహి అని తెలిపారు అలాగే బహుజన సమాజ్ పార్టీ అగ్ర నేత పేద విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపిన బహుజన



సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి గువ్వల బాలరాజు 24 గంటలు దాటక ముందే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మరొక మారు హెచ్చరించారు లేనిచో అతని కార్యక్రమాలు ఎక్కడున్నా సరే అతను బయటికి వెళ్లిన మరుక్షణమే బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల మైనటువంటి మేము అడుగడుగునా అడ్డుకుని తీరుతామని తెలియజేశారు ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా ఉపేందర్. ప్రధాన కార్యదర్శి మట్టే నాగేశ్వరరావు. సీనియర్ నాయకులు నల్లగట్టు శంకర్. జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి శ్రీకాంత్. మండల నాయకులు కొమ్ము పులే. వెంకన్న . నాగేష్. సుధాకర్ గౌడ్. బాలిని సాయి.తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

## లక్ష్య సాధనకు కఠినంగా శ్రమించాలి

**- పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్**

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): లక్ష్య సాధనకు కఠినంగా శ్రమించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ అవరణలోని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హైస్కూల్ ను చైర్ పర్సన్ హృదయ మేనన్‌తో కలసి పోలీస్ కమిషనర్ సందర్శించారు. విద్యార్థుల్లో వున్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ఉద్దేశ్యంతో చదువులతో పాటు ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పతాకాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. పిల్లల అభిరుచిని గుర్తించి చిన్న వయస్సు నుంచి వారి ఇష్టా ఇష్టాలను తెలుసుకోని వారు కోరుకున్న రంగాలల్లో రాణించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు,తద్వారా భావితారలల్లో ఉన్నత శిఖరాలను సులువుగా చేరవచ్చని అన్నారు.పాఠశాల స్థాయి నుంచి మానసిక ఒత్తిడి లేకుండా మన్సశాంతితో కాలం గడిపేలా చూడాలని సూచించారు.నిత్యం చదువులో మార్కుల కోసం కుస్తీనే కాకుండా, ఆటపాటలకు,సాహిత్య కళలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులలో ఉండే నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి కుమారస్వామి , ఆర్ఐ రవి పాల్గొన్నారు .

## పార్థసార స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): భీష్మ ఏకాదశి సందర్భంగా సత్తుపల్లిలోని గీత జ్ఞాన మందిరం పార్థసార స్వామి ఆలయంలో ప్రముఖ ప్రవచనకర్త నల్లాని చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ఉపదేశ పూర్వకంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణమాచార్య స్వామి లాంటి వారు జీయర్ స్వామి వారి ఆశీస్సులతో సమాజంలో ఆధ్యాత్మిక భావనలు పెంచేటట్లుగా తయారు చేస్తున్నారని ఇలాంటి కార్యక్రమాలకు తల వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన చెప్పారు ఈ సందర్భంగా రామకృష్ణమాచార్య ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందపాటి కేశవరెడ్డి , బాల లీలా కృష్ణ తాటికొండ వెంకటేశ్వరరావు, నాగారపు సుబ్బారావు, పురుషోత్తమరావు, కొనకల శంకర్రావు, పోలిశెట్టి శివ కుమార్, కొత్తూరు ఉమామహేశ్వరరావు ,ఎంపీపీ దొడ్డ హైమావతి శంకరరావు, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం అవుతున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి పరిశీలించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, ముంచిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన విధంగా మోటార్ సైకిల్ పంపిణీ స్కీము నేటికి కార్మికులకు అందని ద్రాక్ష లా మిగిలిపోయిందని చెప్పవచ్చు 2022 శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్ళు పంపిణీ చేస్తామని శాసనసభ సాక్షిగా ప్రకటించారు. కానీ నేటి వరకు అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటారు సైకిళ్ళు పంపిణీ చేసే పథకాన్ని వెంటనే ప్రారంభించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరుతున్నది అలాగే రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న ఈ క్రింది డిమాండ్లను పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కోశాధకారి జి.పద్మ మాట్లాడుతూ డిమాండ్ చేశారు.ప్రభుత్వాన్నితెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరుతున్నది1)ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణరంగ కార్మికులకు మోటార్ సైకిల్ పంపిణీ చేయాలి 2)రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ, ఏసీఎల్, డి సి ఎల్ తదితర అధికారులు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి 3)అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిర్మాణరంగ కార్మికులకు అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలి 4)రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 54 వేల క్లైముల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి 5)ప్రమాద బీమా పరిహారాన్ని ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచాలి. 6)సహజ మరణాలకు ఇచ్చే పరిహారాన్ని లక్ష నుండి 5 లక్షలకు పెంచాలి 7)వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే కార్మిక సంఘాల నాయకులతో నియమించాలి 8)ప్రభుత్వమే అన్ని గ్రామాలలో ఈశ్రం గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని చేపట్టాలి9) 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని 1979 వలస కార్మికుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.10 )కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి 11)వెల్ఫేర్ బోర్డు లోని నిధులన్నింటిని కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలి ఈ కార్యక్రంలో పాల్వంచ పట్టణ కన్వీనర్ కే సత్య పట్టణ కమిటి సభ్యులు జి.రాములు ఎస్.కె.రహీమ్ కార్మికులు.జె నాగరాజు,బి.నాగేష్.పి.నరసింహారావు ఎస్.కె శాకిర్ కుర్మయ్య రాజు తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్, కేటీఆర్‌లపై విమర్శలు చేస్తే సహించేది లేదు

ఏన్కూరు, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): సీఎం కేసీఆర్, కేటీఆర్ లపై విమర్శలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాములు నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు ఆదేశాల మేరకు విలేకర్ల సమావేశం నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివిధ నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సభలు నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ ను ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఆ పద్దతి మారకుంటే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే వివిధ పార్టీల నుంచి అనేక మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారని, అంతేగాని తన వల్లే ఖమ్మం జిల్లాలో చేరికల జరిగాయని, పార్టీ పటిష్టంగా మారిందని పొంగులేటి అనడం విడ్డురంగా ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతు బంధు అధ్యక్షులు మేడా ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాల కల్పన

**-మన ఊరు మనబడితో మారుతున్న ప్రభుత్వ పాఠశాలల దశ దిశ**

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**



కొండపాక, ఫిబ్రవరి 01, మనం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల, దుద్దెడ ప్రాథమిక పాఠశాలలను బుధవారం రోజున కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రూ.100 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విడతల వారీగా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు కనీస వసతులు కల్పించి కార్పోరేట్‌కు ధీటుగా రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా



ఉండడం కోసం ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెడుతుందని, ఇటీవల ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకానికి ప్రజల నుండి అపూర్వ స్పందన ఉందన్నారు. ప్రజలందరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం దుద్దెడ పాఠశాలలో రూమ్ టు రీడ్ సంస్థ వారు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆరె పల్లి మహదేవ్, పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎంపిపి రాగల సుగుణ దుర్గయ్య, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఈజిఎస్ రాష్ట్ర కమిటీ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, ఎం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, దుద్దెడ ఉప సర్పంచ్ ఆంజనేయులు, కుకునూరుపల్లి ఉప సర్పంచ్ బాల గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు దుర్గయ్య, పోల్కంపల్లి నరే ందర్, తెరాస మండల అధ్యక్షులు నూనె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో గుడిసెలు

**ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలి**

**111 సర్వే నెంబర్ గల భూమి ఎంత**



నర్సంపేట, ఫిబ్రవరి 1 మనం న్యూస్ ... నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న 111 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని నిరుపేదల నివాసానికి అందించాలని దళిత బహుజన రాజ్యాంగ పోరాట సమితి నాయకుడు ఉమ్మడి బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీలో 111 సర్వే నెంబర్ లో అచ్చమ్మ అనే వ్యక్తికి కొంత భూమి



ఉండగా పక్కన చెట్లు పుట్టలు గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమించుకుందని దానివెంట ఉన్న మరో ముగ్గురు వ్యక్తుల భూమిని కూడా ఆక్రమించుకొని సుమారు మూడు ఎకరాల భూమిని ఏర్పాటు చేసుకుందన్నారు. మొత్తం భూమిని రియల్టర్‌ల కు అమ్మకానికి పెట్టడంతో విషయం తెలుసుకున్న వారు తహసీల్దార్ కు వివరించగా భూమి రికార్డులను పరిశీలించి భూమి ఎవరిది కాదు ప్రభుత్వ భూమి ఎవరు కొనడం, అమ్మడం చేయరాదని బోర్డ్ ను ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో నిరుపేదలు గుడిసెలు వేయడంతో దౌర్జన్యంగా ఖాళీ చేయించి ప్రభుత్వ భూమి అని తెలియజేశారు. తిరిగి రియల్ ఎస్టేట్ వారు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకునేందుకు ప్రయతించిగా నివాసానికి ఇళ్ళు లేనివారు వచ్చి గుడిసెలను వేశారని తెల్పినారు. ఎవరికయినా 111 భూమి పై హక్కు ఉన్నట్లుగా రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నచో మీము వెంటనే ఖాళీ చేస్తామని అన్నారు. కావాలని మాపై బలవంతపు కేసులు రిజిస్టర్ చేసినా ప్రభుత్వ భూమిని పేదలు ఇచ్చే వరకు పోరాటం సాగుతుందని తెల్పినారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం





కోరుట్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): కథలాపూర్ మండలం సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతోన్న పొన్నం నవనీత, 8వ తరగతి విద్యార్థిని వేల్పుల రేవతి బుధవారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆహారంలో విష పదార్థాలు కలుపుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయులు ఆకుల లక్ష్మీనరసయ్య వారిని హుటాహుటిన కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరిశీలించిన అనంతరం, మెరుగైన చికిత్స కోసం జగిత్యాల ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్సనందిస్తున్నారు. విద్యార్థినిల ఆత్మహత్యయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రూ.7,289 కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం

**- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్ళు అభివృద్ధి చేసి అన్ని మౌలిక వసతుల కల్పన చేస్తున్నాం**

**- నాణ్యమైన బోధన, నాణ్యమైన భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే**

**- వారం పది రోజుల్లో ప్రభుత్వ స్కూల్ పిల్లలకు శానిటేషన్ కిట్స్**

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

## మన ఊరు- మన బడి / మన బస్తీ-మన బడి



ఖమ్మం, ఫిబ్రవరి 1 (మనం బ్యూరో) : ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రతి సామాన్యుడికి నాణ్యమైన, ఉన్నత విలువలు, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7,289 కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం





మన ఊరు- మన బడి / మన బస్తీ-మన బడిని చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను పూర్తి చేసిన పాఠశాలలను మంత్రి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలోని మామిళ్ళగూడెం ప్రాథమిక పాఠశాలను రూ.12.49 లక్షలు, శాంతి నగర్ ఉన్నత పాఠశాలను రూ. 1.14 కోట్లతో పూర్తి చేసి, పాఠశాలలను మంత్రి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించనున్నదని ఆయన తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్ళ అభివృద్ధి చేసి అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు ఆయన అన్నారు. మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9,123 సర్కార్ బడులలో రూ.7,289 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన బోధన, నాణ్యమైన భోజనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని, ప్రయివేటు స్కూల్ బంద్ అయి పిల్లలు అందరూ సర్కార్ స్కూళ్లకు వచ్చే విధంగా సకల వసతులు కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 426 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, 12 రకాల ప్రధాన అంశాలతో వసతులు కల్పించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని పాఠశాలలో వసతులు కల్పించి ప్రతి సామాన్యుడికి విద్యను అందిస్తామని పేర్కొన్నారు. పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించామని, ఒకవైపు బోధన, మరోవైపు వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పిల్లలు పుస్తక పఠనంతో పాటు నేర్చుకునేందుకు డిజిటల్ తరగతులు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు శానిటేషన్ కిట్స్ ఇవ్వబోతుందని, వారం పది రోజుల్లో ప్రభుత్వం ఇది ప్రారంభించనుందని అన్నారు. మన ఊరు-మన బడి వల్ల ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతాయయని, ఇక నుండి మరింత బలోపేతం అవుతాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక విద్యార్థి పైన తెలంగాణ ప్రభుత్వం 1.25 లక్షల రూపాయలు ఖర్చు పెడుతుందని, విదేశీ విద్యా కోసం వెళ్లే విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. స్కూళ్లలో సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల పైన దృష్టి పెట్టాలని, వచ్చే విద్యా సంవత్సరంలో సర్కారు బడులలో ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే విధంగా సిబ్బంది నాణ్యమైన విద్యాబోధనను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మన ఊరు-మన బడి/మన బస్తీ-మన బడి క్రింద జిల్లాలో మొదటి విడతగా 426 పాఠశాలల్లో పనులు చేపట్టినట్లు, 60 పాఠశాలలు పూర్తి స్థాయిలో పనులు చేసుకొని, పునఃప్రారంభం చేసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలల



అభివృద్ధికి విద్యా శాఖ రూ. 120 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెట్టుబడిగా పనులు చేపట్టిందని, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. మంచి ప్రాంగణంలో ఉల్లాసంగా, ఇష్టంగా చదవాలని, ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరి రావు, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణా లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా

# ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం

**- నిరుపేదలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యాన్ని అందిస్తోన్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే**

**-బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కొత్తపల్లి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): నిరుపేదలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యనందించాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 27.24 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదలకు మెరుగైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, వసతులు లేక చాలామంది పిల్లలు చదువుకు దూరం అయ్యారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యకు ఎవరూ దూరం కావద్దని ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా వేలాది కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. భవన మరమ్మత్తులు, పాఠశాలలకు రంగులు, అదనపు గదుల నిర్మాణం, టాయిలెట్స్. కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్, లైటింగ్, ఫర్నిచర్, డిజిటల్ తరగతులు పచ్చని పరిసరాలు పరిశుభ్రమైన తాగునీరు వంటి 12 రకాల వసతులతో పాఠశాలలనుఅధునాతనంగా తీర్చిదిద్ది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు. పేదలు కేజీ టు పీజీ వరకు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను అధునీకరణ చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడత 230 పాఠశాలల్లో ఆధునీకరణ కొరకు 92 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడాన్ని చిన్నచూపుగా భావించే పిల్లల తల్లితండ్రులు , తెలంగాణ ఆవిర్భావం తరువాత ఇప్పుడు అదే ప్రభుత్వ పాఠశాలలో సీటు ఇప్పించమని కోరే స్థాయికి తెలంగాణ విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేస్తోన్నట్లు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోని, ప్రజల మన్నలను పొందేలా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. గతంలో చదువు కొందరికి మాత్రమే అందుబాటులో ఉండేదని, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తల్లితండ్రులు చిన్నతనంలోనే మగపిల్లలను కూలీ పనులకు పంపి, ఆడపిల్లలకు పెళ్లిల్లు చెసేవారని, ఆ పరిస్థితులు మారాలన్న ఉద్దేశ్యంతో అందరికి అందాలనే సంకల్పంతో కేజి మొదలుకొని పీజీ వరకు ఉచితంగా చదువుకునే అద్బుత అవకాశాలను కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సరస్వతి సమానులని గంగుల కొనియాడారు. పిల్లలందరు బడి ముగిసి ఇంటికి వెళ్లిన వెంటనే సెల్ ఫోన్, టివి వంటి వాటికి కొంత దూరంగా ఉండాలని, ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగిన మీకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించి సత్కరించుకోవాలన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకోవాలని గురుకులాలను ఏర్పాటుచేసి ప్రతి ఒక్క విద్యార్థిపై లక్షా ఇరవై వేలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఒక్క తెలంగాణ మాత్రమేనన్నారు. కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ మాట్లాడుతూ పిల్లలందరు చదువుకొవడానికి వీలుగా మూడేళ్ల వయస్సులోని పిల్లల కోసం ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాల నుండి 10వ తరగతి వరకు అద్భుతంగా చదువుకునే అవకాశాలను ఒకే పాఠశాలలో కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా వారిలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేలా వాలీబాల్, కబడ్డి వంటి ఆటలు ఆడుకోవడానికి ఆట స్థలాలను కూడా ఏర్పాటు చేస్తోన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థికి ఎక్కడ అసౌకర్యం కలుగకుండా మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ, పిల్లలకు మంచి విద్యా అవకాశాలను కల్పించడంతో పాటు చక్కటి వాతావరణాన్ని అందించేలా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా కనీస మౌళిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉన్న 230 పాఠశాలలను జిల్లాలో గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధిని ప్రత్యక్ష పర్యవేక్షణలో పనుల జరిగేలా ఎస్.ఎమ్.సిని ఏర్పాటు చేసినట్లు, మొదటి విడతలో జిల్లాలో 18 మోడల్ పాఠశాలలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన బోధనోపకరణాలను మంత్రి, జిల్లా కలెక్టర్ లు పరిశీలించి వాటిని గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోనగర మేయర్ వై.సునీల్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, జట్పిటిసి సభ్యులు కరుణ, పంచాయతీ రాజ్ ఇఇ శ్రీనివాసరావు, తహసీల్దార్ లక్ష్మి నరసింహ రావు, ఎంపిటిసి సభ్యులు పట్టెం శారద, భూక్య తిరుపతి నాయక్, యంపిడిఓ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ వైద్యరంగంలో పెను మార్పులు

**- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్**



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2, మనం బ్యూరో: మహబూబ్‌నగర్ జిల్లాలోనే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి ఇక్కడ ప్రజలకు ఇక్కడే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందజేస్తామని రాష్ట్ర ఎక్సైజ్,క్రీడలు ,సాంస్కృతిక ,పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన నర్సింగ్ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి సదుపాయాలు ఉండేవి కాదని, అలాంటిది కోవిడ్ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి మహబూబ్‌నగర్ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుతో పాటు, నర్సింగ్ కళాశాల వచ్చిందని, ఫిజియోథెరపీ కళాశాలకు కూడా త్వరలో రాబోతున్నదని, బిఎస్సి నర్సింగ్ నాలుగు సంవత్సరాల కోర్సు రావడం సంతోషమని తెలిపారు. వైద్యవృత్తిలో డాక్టర్ తర్వాత అత్యున్నత సేవలు అందించేది నర్సులు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. రోగి ప్రాణాలు కాపాడడంలో నర్సులు ఎనలేని పాత్ర పోషిస్తారని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 4,5 డిగ్రీ కళాశాలలతో పాటు 10 జూనియర్ కళాశాలలు, మెడికల్ కళాశాల, నర్సింగ్, ఫిజియోథెరపీ వంటి కళాశాలలు వచ్చాయని ,ఇకపై ప్రజలు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేదని, ఇక్కడే వైద్యం చేయించుకోవచ్చని ,వచ్చే సంవత్సరం నాటికి పాత కలెక్టరేట్ స్థానంలో 500 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు .నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు మంచి విద్యతో పాటు ,నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని, సంవత్సరం నాటికి నర్సింగ్ కళాశాలకు భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. జిల్లాలో వైద్య రంగంలో పెనుమార్పులు వచ్చాయని ,2014 కు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులనుప్రజలు భేరీజువేసుకోవాలని తెలిపారు.మున్సిపల్ ఛైర్మన్ కె.సి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్ ,మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్ ,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ,ఉప వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, ఉప వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ జీవన్, వార్డు కౌన్సిలర్ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు లక్ష్మీ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పెట్రేగిపోతున్న ఫిల్టర్ ఇసుక మాఫియా



మహబూబ్‌నగర్, జనవరి 1, మనం బ్యూరో: పట్టణ శివారు చుట్టూ ప్రక్కల ఫిల్టర్ ఇసుక మాఫియా జోరు కొనసాగుతుంది మట్టిని కడిగి ఇసుకగా మార్చిగా భవన నిర్మాణాలకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి కుత వేటు దూరంలో ఉన్న జమిస్తాపూర్ ధర్మపురి మధ్య కుంట లోనే ఏకంగా మోటర్ వేసి మట్టిని ఫిల్టర్ చేసి వందల సంఖ్యలో ట్రాక్టర్‌లలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత యంత్రాం గానికి నెలనెలా మామూళ్ల పర్వం కొనసాగడంతో ఆయా శాఖల అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదనే ఆరోపణలు న్నాయి. .జమీస్తాపూర్, ధర్మాపూర్ గ్రా మాల మధ్య ఫిల్టర్స్ తయారు చేస్తున్న ఓ మాజీ ప్రజా ప్రతినిధి పర్య వేక్షణలోనే ఈ తతంగం అంతా జరుగుతుందనే విషయం సంబంధించిన శాఖ అధికారులు అందరికీ తెలిసినప్పటికీ ఫిల్టర్ ఇసుక తయారీపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని చుట్టుపక్కల గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.అదేవిదంగామాచన్ పల్లి, రామచంద్రపురం గ్రామాల మధ్యలో రైల్వే లైన్ ప్రక్కన యదేచ్ఛగా మట్టిని కడిగి ఇసుకాగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని నెలలుగాఫిల్టర్ ఇసుకదందా కొనసాగుతున్నప్పటికీ అధికారులు అటు వైపు చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంటి నిర్మాణం కోసం అవసరమైన నాణ్యమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పలువురు ఈ ఫిల్టర్ ఇసుక వాడి నిర్మాణాలు కొనసాగిస్తుండటంతో ఫిల్టర్ ఇసుక మాఫియా లక్షల్లో అర్థిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు జిల్లా అధికారులు నాణ్యతలేని ఫిల్టర్ ఇసుక అమ్మకం దారులపై తగిన గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**– తహసీల్దార్ వివరణ........**

రూరల్ పరిధిలో మట్టిని కడిగి ఇసుక తయారు చేస్తున్న విషయంపై ఎమ్మార్వో వివరణ కోరగా సిబ్బందిని పంపించి డంపులను సీజ్ చేయడంతో పాటు నాలకుంట, మాచన్ పల్లిలో ఫిల్టర్ ఇసుక తయారి కేంద్రాలను గుర్తించి కుంటలలో వున్న బోరు మోటార్లను, పైపులను స్వాధీనం చేసుకుని తగిన చర్యలు చేపడతామని రూరల్ తహసిల్దార్ ఆర్. పాండు నాయక్ తెలిపారు.

# తాగుబోతు టీచర్ మాకొద్దు



మహబూబాబాద్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్) : గార్ల మడల పరిధిలోని సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత బోధించే తాగుబోతు టీచర్ మాకొద్దు అంటూ విద్యార్థులు రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. విద్యార్థిని విద్యార్థులు చెప్పిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా సీతంపేట ప్రభుత్వ ఉన్నతపా ఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు గంగావత్ క్రిష్ణ ప్రతి రోజు మద్యం సేవించి పాఠశాలకు వచ్చి తమతో అసభ్యంగా ప్రవర్తించేవాడని అతని చేష్టలు భరించలేక జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేయగా క్రిష్ణసార్ ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు క్రిష్ణను జనవరి 30న జిల్లా విద్యాశాఖ అధికారి మళ్ళి ఇదే పాఠశాలకు పంపారని ఆ తాగుబోతు కీచక టీచర్ మాకొద్దు అంటూ నేడు పాఠశాలకు తాళం వేసి రోడ్డుపై రాస్తారోకో చేయటం జరింగిందని విద్యార్థులు తెలిపారు. రక్షించండి రక్షించండి పిల్లల భవిష్యత్తును రక్షించండి, వద్దు వద్దు మాకీ తాగుబోతు మ్యాస్ టీచర్, సంస్కారం లేని ఉపాధ్యాయుడు చదువు చెప్పడం దండగా వంటి నినాదాలు చేస్తూ దాదాపు 4 గంటలపాటు విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై రాస్తా రోకో చేయడంతో ఎక్కడి కక్కడ ట్రాఫిక్ ఏర్పడగా గార్ల ఎస్ఐ వెంకన్న కల్పించుకొని విద్యార్థులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినపదపటికి విద్యార్థులు వినకపోవడంతో ప్రేక్షకపాత్ర వహించారు. ఇక్కడ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలను మండల విద్యాధికారి పూల్ చంద్ డి.ఇ.ఓకు వివరించడంతో స్పందించిన డి.ఇ.ఓ ఆ తాగుబోతు టీచర్ ను వేరే స్కూల్ కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థు లు శాంతించి తిరిగి పాఠశాల తాళాలను తీసి క్లాస్ రూమ్ లకు వెళ్లారు.

# విద్యకు పునరుజ్జీవం పోస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

- నూతన హంగులతో సర్కార్ బడులు
- 12 రకాల సదుపాయాలతో మోడల్ స్కూళ్లు
- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని మౌలిక వసతులతో ప్రభుత్వ పాఠశాలలు
- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



గార్ల, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): రాష్ట్రంలో విద్యకు పునర్జీవనం పోస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని నూతన హంగులతో 12 రకాల సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్ని మౌళిక వసతులతో ఉచిత విద్యను అందించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే ఓ మహత్తర కార్యక్రమమే మనఊరు-మనబడి అని ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. బుధవారంనాడు గార్ల మండల పరిధిలోని పెద్దకిష్టాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గంగావత్ కుంతి అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మోడల్ పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దారు రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుందని,విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.ఎంఇఓ పూల్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకై చేపడుతున్న పథకాలలో మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా కల్పించేటువంటి వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అన్నారు.ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పెద్దకిష్టాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, పేద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో ఉచితంగా కార్పోరేట్ విద్యనందించడానికి రాష్ట్ర ప్రభుత్వం భవనాలకు మరమ్మతులు, రంగులు, అదనపు తరగతులు, కాంపౌండ్ వాళ్ళు, టాయ్ లెట్స్, మంచి లైటింగ్, ఫర్నీచర్, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన త్రాగునీరు, డైనింగ్ హాల్స్ వంటి అన్ని విధాలా మౌళిక వసతులు కల్పించిందని, దానిలో భాగంగా ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని విద్యార్థులందరు వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని

ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ , మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ , సర్పంచ్ కుంతి,విద్యా కమిటీ చైర్మన్ మోతిలాల్,ఎంపీటీసీ పరంగిణి ,ఎంఈఓ పుల్ చంద్ , తహశీల్దారు రాము, ఎంపీ ఓ రజిని ,సీఐ బాలాజీ , డి ఈ వెంకట్ రెడ్డి , ఏఈ శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల నిరసన

మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సీతారాంపురం లో భాషా పండిత సంఘాల ఉమ్మడి ఐక్య వేదిక పోరాట మరియు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యాచరణలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్స్, తెలుగు, హిందీ, ఉర్దూ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు తొమ్మిదవ, పదవ తరగతి ఉన్నత తరగతుల బోధనను బహిష్కరిస్తూ వారికి జాబ్ చార్ట్ ద్వారా పనిచేయాల్సిన తరగతులు 6, 7, 8 అని మాత్రమే తెలియజేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ 2 భాషా పండితులను వ్యాయామ ఉపాధ్యాయులను అప్గ్రేడ్ చేస్తున్నామని చెప్పి ఇప్పటివరకు కూడా అది అమలు చేయకపోవడంతో ప్రభుత్వానికి వారి యొక్క నిరసనను తెలియజేశారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయబద్ధమైన వారి యొక్క హక్కును పొందడానికి సహకారం అందించాలని ఉపాధ్యా యులు రాజకుమారి వ్యాయామ ఉపాధ్యాయురాలు, కే. వెంకన్న తెలుగు భాష ఉపాధ్యాయులు, ఎం సురేష్ తెలుగు భాష ఉపాధ్యాయులు, సఫియా బేగం హిందీ ఉపాధ్యాయురాలు, ఏ ఉమాదేవి హిందీ ఉపాధ్యాయురాలు, అందరూ కలిసి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ తేళ్ళ శ్రీనివాస్ గారికి దరఖాస్తు రూపంలో వారి యొక్క విన్నపము అందజేశారు.

## విద్యార్థులను అభినందించిన నవీన్‌రావు

మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): హైదరాబాద్ ఘట్కేసర్ ఎన్ఎఫ్సీ నగర్లో జనవరి 27 28 29 వరకు జరిగిన తెలంగాణ రాష్ట స్థాయి సబ్ జూనియర్, కాడెట్ బాల, బాలికల తైక్వాండో పోటీలో మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ పొందారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి జూనియర్ 32 కేజీ విభాగంలో లవత్ ఉమేష్ చంద్ర బంగారు, కేడెట్ 53 కేజీ విభాగంలో హాలావత్ జగదీష్ పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. బుధవారం విద్యార్థులను జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అభినందించారు. మరిపెడకు చెందిన క్రీడాకారులను తైక్వాండో తీర్చి దిద్దిన జిల్లా కార్యదర్శి, కోచ్ కల్లేపల్లి రమేష్, కోసని మానసను కూడా అభినందించారు

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మరిపెడ ఎస్ఐ సంతోష్**

మరిపెడ, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు మొబైల్ వాడితున్నప్పుడు ఎవరికి కూడా ఓటిపీలు చెప్పరాదని, అనవసర లింకులను ఓపెన్ చేయరాదని మరిపెడ ఎస్ఐ సంతోష్ సూచించారు. బుధవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్స్ ఉపయోగిస్తూ పబ్జీ, లోన్ యాప్, ఫేస్బుక్, వాట్సప్,ఇన్స్టాగ్రామ్ మొదలైన ఆటలు, విరివిగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఉపయోగిస్తున్నారన్నారు. ఈ సమయంలో బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని ఫోన్లో చేసి మోసాలు చేస్తుంటారని, అలాంటి సమయంలో బ్యాంకుకు వెళ్లి మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అదే విధంగా సోషల్ మీడియాలో బెట్టింగ్ లో పాల్గొనరాదని హెచ్చరించారు. పర్సనల్ ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతుబంధు సంబంధించిన అధికారులమంటూ ఫోన్ చేస్తే తొందరపడి సమాచారం ఇవ్వరాదన్నారు. అనుకోకుండా సైబర్ మోసాల బారిన పడితే వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని, 1930 నంబర్ కు ఫోన్ చేసి దగ్గరలో ఉన్న పీఎస్ను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఎస్ఐ ఝాన్సి, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, రాజకుమారి, వెంకన్న, సురేష్, సఫియా బేగం, ఉమాదేవి, తదితరులున్నారు.

## మన ఊరు-మన బడి పనులను ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): కురవి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి పనులను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రారంభించారు. కేసీఆర్ నాయకత్వం లో పాఠశాలలు పూర్తిగా అభివృద్ధి లోకి వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేట్ స్కూల్స్ ను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్, పీఆర్ ఈఈ సురేష్, డీఈ మహేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య,సొసైటీ చైర్మన్ లు దొడ్డ గోవర్ధన్ రెడ్డి,గార్లపాటి వెంకట్ రెడ్డి,సర్పంచ్ నూతక్కి పద్మా నరసింహా రావు,ఎంపీటీసీ చిన్నం భాస్కర్,ఎంపీడీఓ సరస్వతి, తహశీల్దార్ ఇమ్మనియెల్,మండల స్పెషల్ ఆఫీసర్ నర్మదా, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్, ఎస్ఎంఎస్ చైర్మన్ ఉపేందర్,ఆర్బీఎస్ గ్రామ కన్వీనర్ బెడద వీరన్న,మేక నాగిరెడ్డి,బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం, యూత్ మండల నాయకులు బాణోత్ గణేష్,బీఆర్ఎస్ నాయకులు భద్రయ్య,రాజన్న,స్కూల్ హెచ్ఎం సావిత్రి, ఏఈ శ్రీనివాస్, ఎంపీఓ రఘుపతి రెడ్డి,విద్యార్థులు, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు




మహబూబాబాద్, ఫిబ్రవరి 1 (మనం ప్రతినిధి):కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్ని మౌళిక వసతులతో ఉచిత విద్యను అందించి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం మనఊరు-మనబడి అని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలం తీగలవేణి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుజాత అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శైలజా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యపట్ల ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.ఎంపిపి సుజాత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకై చేపడుతున్న పథకాలలో మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా కల్పించేటువంటి వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని నా కోరిక అని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా తీగలవేణి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, పేద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో ఉచితంగా కార్పోరేట్ విద్యనందించడానికి రాష్ట్ర ప్రభుత్వం భవనాలకు మరమ్మతులు మరియు రంగులు, అదనపు తరగతులు, కాంపౌండ్ వాళ్ళు, టాయ్ లెట్స్, మంచి లైటింగ్, ఫర్నీచర్, పచ్చని పరిసరాలు, పరిశుభ్రమైన త్రాగునీరు, డైనింగ్ హాల్స్ వంటి అన్ని విధాలా మౌళిక వసతులు కల్పించిందని, దానిలో భాగంగా ఈ పాఠశాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని విద్యార్థులందరు వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ రెడ్డి, ఎం.పి.పి.సుజాత,వైస్ ఎం.పి.పి.ఆర్య వీరయ్య, ఎంపిటిసి వాసుదేవరెడ్డి, డిటీడీవో ఎర్రయ్య,ఎంపిడిఓ,హెచ్ ఎం.భిక్షపతి , జిల్లా అధికారులు,ప్రజలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణం



కొమురవెల్లి, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామంలో రూ. 15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలో నూతనంగా ఏర్పడ్డ రసూలాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో ఈజిఎస్ నిధుల నుండి రూ. 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. చాలా రోజుల నుండి ఇంటి ముందర రోడ్డు ఎంతో ఇబ్బందికరంగా ఉందని, వీధిలో నడవాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఈజిఎస్ నిధుల నుండి రూ. 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు రాములు, ప్రధానోపాధ్యాయులు హరీష్, ఉపాధ్యాయులు అశోక్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్లా మౌలానా, రవి, గ్రామా తెరాస అధ్యక్షులు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల సహాయ నిరాకరణ



దౌల్తాబాద్, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో భాషా పండితులు, పిఈటిలకు అవకాశం ఇవ్వనందున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భాషా పండితులు, పిఈటిలు రాష్ట్ర పండిత జేఏసి పిలుపు మేరకు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యకు వినతిపత్రాలు సమర్పించారు. జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పని చేస్తూ గత 22 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమోషన్‌లకు నోచుకోని దుస్థితి పండితులకు దాపురించిందని, వెట్టిచాకిరీ చేయిస్తూ అవమానాలు భరించే పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. చట్ట ప్రకారం ఉన్నత పాఠశాలల్లో ఎస్ఏలు మాత్రమే ఉండాలి కానీ, భాషా పండితుల విషయంలో అధికారులు వివక్ష చూపుతున్నారన్నారు. ఎస్ఏలతో సమానంగా విద్యాబోధన చేస్తున్నా వారికి సరైన న్యాయం జరగడం లేదన్నారు. సీఎం కేసీఆర్ పండితుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మొండిచేయి చూపారని వారు వాపోయారు. ప్రభుత్వం వెంటనే భాషా పండితులకు, పిఈటిలకు ప్రమోషన్‌లు కల్పించాలని, లేని పక్షంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 9, 10 తరగతులకు పాఠాలు బోధించమని తెలియజేశారు. తమ జాబ్ చార్టు ప్రకారం 6, 7, 8 తరగతులకు మాత్రమే బోధిస్తూ విధులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా పండితులు పర్శరాములు, హిందీ భాషా పండితులు జరీనా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

నంగునూరు, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః నంగునూరు మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బుధవారం ఐడి కార్డులు, షూలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. సర్పంచ్ పాఠశాల విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకొని వారికి తనవంతు సహకారం అందించడం పట్ల తన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతు సహకారం అందించాలని, ఇందుకు ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, మండల ఉపాధ్యక్షురాలు కర్ణకంట రేణుక వేణుగోపాలచారి, ఉప సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాజా, మండల పిఆర్‌టియు అధ్యక్షులుపార్ధసారథి, నాయకులు సత్యనారాయణరెడ్డి, శనిగరం కనకయ్య, కొత్తపల్లి రవి, నగేష్, ఉపాధ్యక్షులు రామస్వామి, లింగం, సురేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, రామ్‌గోపాల్‌రెడ్డి, రాములు,



కిషన్, ఏఎంసి చైర్మన్‌లు, వార్డెన్ రాజేశ్వరితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన

బెజ్జంకి, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం కింద నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టిందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం రోజున బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ. 41.09 లక్షలతో నిర్మించిన వసతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులతోపాటు విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే మన ఊరు మన బడి కార్యక్రమం లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశల వారీగా 12 రకాల మౌలిక వసతుల కల్పన చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మానకొండూరు నియోజకవర్గంలో రూ. 10.73 కోట్లతో మరమ్మతుత్లు, రంగులు వేయడం, కిచెన్‌షెడ్‌లు, అదనపు తరగతి గదులు, ప్రహారీ గోడలు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికల ద్వారా పాఠశాలలను పటిష్టపరుస్తుందన్నారు.

## చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తలపెట్టిన ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేయాలని భూంపల్లి కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటస్వామి గౌడ్, ఎంపిటిసి ఉమారాణి బాలాగౌడ్ అన్నారు. బుధవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రం నుండి బైక్ ర్యాలీగా తొగుట మండలానికి బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజల ఆశాజ్యోతి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తలపెట్టిన ఆత్మగౌరవ పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, తొగుట మండల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

మిరుదొడ్డి, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపుతో బాధపడుతున్న వారు చూపించుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి కంటి వెలుగు శిభిరం వద్దకు తీసుకువచ్చి చూపించాలని సూచించారు. ఆయన వెంట ఎంపిడిఓ రాజిరెడ్డి, జెడ్పిటిసి లక్ష్మి లింగం, సర్పంచ్ రాములు, ఎంపిటిసిలు నర్సింలు, లక్ష్మి మల్లయ్యతోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ఎంపీ ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యం

దౌల్తాబాద్, ఫిబ్రవరి 01, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తీసుకువెళ్తున్నారని దౌల్తాబాద్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆమె విలేకర్లతో మాటాల్డుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి అవసరమైన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పథాన నిలుపుతున్నాడన్నారు. తాజాగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. దీనికిగాను నియోజకవర్గంలోని 145 గ్రామపంచాయతీలకు రూ. 14.5 కోట్లు నిధులు మంజూరు చేశారని, ఇందుకు ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఎంతో కాలంగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణ ప్రజలకు మెండి చేయి

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే బడ్జెట్ విధానాలను ప్రకటించి తెలంగాణ రాష్ట్రా ప్రజలకు మొండి చేయి చూపి కేంద్రం తన పక్షపాత బుద్ధిని చూపిందని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్ణాటక రాష్ట్రంపై కరుణ చూపి, విభజన చట్టంలో హామీలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్శిటీ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధిని కూడా దెబ్బ కొట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను నిరుత్సాహ పరిచిన బడ్జెట్ ను నిరసిస్తూ రేపు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సీపీఐ పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ పార్టీ 500 మంది కార్యకర్తలతో మార్చి 17 నుండి ఏప్రిల్ 17 వరకు ఎర్ర దండు లాంగ్ మార్చ్ బయ్యారం నుండి హైదరాబాద్ వరకు చేపట్టే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన పోడు సాగుదారులకు భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని, నిరుపేదలకు రెండు పడక గధులు కేటాయించాలంటూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను విరమించుకోవాలనే డిమాండ్ లతో ఈ పాదయాత్ర చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ పార్టీ రాష్ట్ర నేతలు విష్వేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి విజయ్ సారథి లు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 1 (మనం న్యూస్): ఈరోజు ఈరోజు అనగా 1 ఫిబ్రవరి 2023 నాడు ఆర్టీసీ కాంట్రాక్టు ఉద్యోగులు మెరుపు సమ్మెకు దిగారు. యాజమాన్యం కనీస వేతన చట్టాన్ని పాటించటం లేదని తమ కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం చెల్లించే వరకు విధులకు హాజరయ్యేది లేదని వెలిబుచ్చారు. ఆర్టీసీ పరిధిలో 26 ప్రైవేట్ బస్సులు తిరుగుతున్నాయని వాటి మీద ఆధారపడి 60 మంది దాకా పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు.

# భారత క్రికెట్ భవిష్యత్ సూపర్ స్టార్లు వారే

### క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లే



న్యూఢిల్లీ: భారత క్రికెట్ భవిష్యత్తు తారలుగా యువ క్రికెటర్లు అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్ మారతారని క్రికెట్ దిగ్గజం అనిల్ కుంబ్లే తెలిపాడు. వీరిద్దరూ ఎదుగుతున్న తీరు అద్భుతంగా ఉందని కొనియాడాడు. ఐపీఎల్‌లోని పంజాబ్ కింగ్స్ తరపున అర్ష్‌దీప్ ఆడుతున్న విషయం తెలిసిందే. అనిల్ కుంబ్లే గత సీజన్ వరకు పంజాబ్ జట్టుకు డైరెక్టర్‌గా వ్యవహరించాడు. ఈ క్రమంలో అత్యంత తక్కువ వ్యవధిలోనే అర్ష్‌దీప్ కీలక పేసర్‌గా మారడం అద్భుతమని కుంబ్లే అన్నాడు. గతేడాది ఆసియా కప్, టీ20 ప్రపంచకప్‌లో అర్ష్‌దీప్ కీలక బౌలర్‌గా మారాడు. ''అర్ష్‌దీప్‌తో కలిసి పని చేశా. టీమ్‌ఇండియా కోసం అతడు ఎదుగుతున్న తీరు అద్భుతం. రాబోయే కాలంలో భారత బౌలింగ్ సూపర్ స్టార్‌గా మారతాడు'' అని కుంబ్లే తెలిపాడు. గత జులైలో టీ20 అరంగేట్రం చేసిన అర్ష్‌దీప్ 25 మ్యాచుల్లో 39 వికెట్లు తీశాడు. కేవలం మూడు వన్డేలను మాత్రమే ఆడిన అర్ష్‌దీప్ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.యువ ఆటగాడు ఇషాన్ కిషన్ నైపుణ్యమున్న బ్యాటర్ అని, భవిష్యత్తులో తప్పకుండా ఉన్నత శిఖరాలకు వెళ్తాడని కుంబ్లే అభిప్రాయపడ్డాడు. ''బ్యాటిం గ్‌లో ఇషాన్ కిషన్ సూపర్బ్. వచ్చిన అవకాశా లను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయ త్నిస్తున్నాడు. అందుకే అతడు కూడా భవిష్యత్ సూపర్ స్టార్‌గా ఎదుగుతాడు'' అని వెల్లడించాడు. అయితే కుంబ్లే అభిప్రాయానికి భిన్నంగా మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ మరో ఇద్దరిని ఎంపిక చేసుకొన్నాడు. ఉమ్రాన్ మాలిక్, తిలక్ వర్మ వైపు మొగ్గు చూపాడు. తిలక్ వర్మ నాయకుడిగా మారే సత్తాఉందనితెలి పాడు. ''ఉమ్రాన్ బౌలింగ్ చాలా వేగంగా ఉంటుంది. ఇప్పటికే భారత్ తరపున ఆడుతున్నాడు. అతడు కూడా సూపర్ స్టార్‌గా మారతాడు. బ్యాటింగ్‌లో తిలక్ వర్మకే నా ఓటు. గత కొన్నేళ్లుగా అతడి ఆటతీరును పరిశీలించండి. కేవలం బ్యాటింగ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లేదు. భవిష్యత్తులో జట్టును నడిపించగల సత్తా కూడా అతడిలో ఉంది'' అని పటేల్ వ్యాఖ్యానించాడు.

# న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం

- టీ20 సిరీస్ కైవసం



అహ్మదాబాద్: నరేంద్రమోడీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన చివరిదైన మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో దుమ్మురేపిన భారత్.. బౌలింగ్‌లో అదరగొట్టడంతో 168 రన్స్ భారీ తేడాతో గెలిచి సిరీస్‌ను 2–1తేడాతో కైవసం చేసుకుంది. టీ20ల్లో టీమిండియాకు ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. 235 రన్స్ భారీ టార్గెట్తో బరిలోకి దిగిన కివీస్ 12.1 ఓవర్లలో 66 రన్స్ చేసి ఆలౌటైంది. భారత బౌలర్లు దుమ్మురేపడంతో న్యూజిలాండ్ బ్యాటర్లు పరుగులు సాధించేందుకు అష్టకష్టాలు పడ్డారు. ఓపెనర్ ఫిన్ అలెన్ (3)ను మొదటి ఓవర్లోనే పెవిలియన్‌కు పంపిన పాండ్యా కివీస్ వికెట్ల ఖాతా తెరిచాడు. అనంతరం రెండో ఓవర్లో కాన్వే (1), చాప్మన్ (0)ను ఔట్ చేసిన అర్ష్‌దీప్ న్యూజిలాండ్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఫిలిప్స్ (2), బ్రేస్వెల్ (8) శాంట్నర్ (13) కూడా పూర్తిగా విఫలమవడంతో 9ఓవర్లలోనే 53 రన్స్‌కు 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. డార్లైల్ మిచెల్ (35) ఒక్కడే పోరాడినా మిగతా బ్యాటర్ల నుంచి మద్దతు కరవవడంతో కివీస్ భారీ ఓటమి మూటగట్టుకుంది. ఇండియా బౌలర్లలో కెప్టెన్ హార్దిక్ 4 వికెట్లతో అదరగొట్టగా.. అర్షదీప్, ఉమ్రాన్ మాలిక్, శివం మావి చెరో 2 వికెట్లు దక్కించుకున్నారు.

కాగా, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోర్ సాధించింది. అద్భుత ఫామ్‌తో ఇరగదీస్తున్న యంగ్ ఓపెనర్ శుభ్మన్ గిల్ టీ20ల్లో తొలి సెంచరీ (63 బంతుల్లో 126 నాటౌట్)తో మెరవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 234/4 స్కోర్ చేసింది. మొదటగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఇషాన్ కిషన్ (1) మరోసారి విఫలమయ్యాడు. అనంతరం రాహుల్ త్రిపాఠి (44)తో కలిసి గిల్ బాదుడే లక్ష్యంగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ ప్రత్యర్థి బౌలర్లను ఆడుకోవడంతో స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. అయితే తొమ్మిదో ఓవర్లో త్రిపాఠిని ఔట్ చేసిన సోధి రెండో వికెట్‌కు 80 రన్స్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఆపై సూర్యకుమార్ (24) గిల్‌కు సపోర్ట్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే 12 ఓవర్లో గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్య ఔటైనా.. గిల్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. లిస్టర్ వేసిన 16వ ఓవర్లో రెండు సిక్సర్లతో పాటు టిక్నర్ వేసిన తర్వాతి ఓవర్లో రెండు సిక్సులు ఓ ఫోర్ బాది సెంచరీకి దగ్గరగా వచ్చాడు. ఆపై 18వ ఓవర్లో మరో సిక్స్ బాది టీ20ల్లో మొదటి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక, హార్దిక్ (30) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించడంతో టీమిండియా భారీ స్కోర్ నమోదు చేసింది.

# బడ్జెట్లో క్రీడారంగానికి భారీ నిధులు.. క్రీడల మంత్రిత్వ శాఖకు రూ. 3,397.32 కోట్లు

### గతేడాది కంటే 358 కోట్లు అదనం



న్యూఢిల్లీ: 2023–2024 కేంద్ర బడ్జెట్లో క్రీడా రంగానికి తగిన ప్రాధాన్యం లభించింది. క్రీడాకారులకు గుడ్ న్యూస్ చెప్పిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భారీ కేటాయింపులు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఈసారి బడ్జెట్ కేటాయించారు. వచ్చే ఏడాది జరగనున్న ఒలింపిక్స్‌తో పాటు ఈ ఏడాది జరగనున్న ఆసియాన్ గేమ్స్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తోంది. అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలోని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు ఈసారి 3,397.32 కోట్ల రూపాయలు ఇచ్చారు. గతేడాదితో పోల్చితే 358కోట్ల రూపాయల నిధులను పెంచారు నిర్మలమ్మ. గతేడాది 2022–23 బడ్జెట్‌లో క్రీడలకు రూ.3,062.60 కోట్లు కేటాయించారు. 2017–18లో రూ.1943 కోట్లు, 2018–19లో రూ.2197 కోట్లు, 2019–20లో రూ.2776 కోట్లు, 2020–21లో రూ.2826 కోట్లు, 2021–22లో 2596 కోట్లు.. ఇక గతేడాది 3వేల కోట్ల మార్కును టచ్ చేసిన క్రీడా బడ్జెట్ ఈ సారి 3,397 కోట్ల రూపాయలకు పెరిగింది. క్రీడల అభివృద్ధిలో భాగంగా క్రీడాకారులకు నేషనల్ క్యాంప్‌లు, శిక్షణ, మౌలిక వసతుల కల్పన, శిక్షణ కార్యాలయాల్లో వసతులు, సరికొత్త క్రీడా సామగ్రి ఏర్పాటు తదితర అవసరాల కోసం కేంద్ర క్రీడాశాఖ ఈ మొత్తాన్ని ఖర్చు చేయనుంది. అయితే స్పోర్ట్స్ బడ్జెట్‌ను గతం కంటే భారీగా పెంచిన కేంద్రం.. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా–సాయ్‌ను మాత్రం చిన్నచూపు చూసినట్లు కనిపిస్తోంది. ఖేలో ఇండియాకు ఏకంగా 1,045 కోట్ల రూపాయలు కేటాయించిన నిర్మలా.. సాయ్‌కు మాత్రం 785 కోట్ల రూపాయలతో సరిపెట్టింది. నిజానికి ప్రతి ఏడాది సాయ్ కంటే ఖేలో ఇండియాకే ఎక్కువ నిధులు కేటాయిస్తుంది కేంద్రం. క్రీడా రంగ అభివృద్ధికి సంబంధించి ఖేలో ఇండియాకు నిధుల పెంపు సానుకూల సంకేతం అయినప్పటికీ.. సాయ్, జాతీయ క్రీడా సమాఖ్యలకు నిధులు తక్కువ కేటాయించడంపై విమర్శలు వ్యక్తమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా క్రీడా మౌలిక సదుపాయాల ఏర్పాటు, పరికరాలను అందించడం, జాతీయ శిబిరాలను నిర్వహించడానికి సాయ్ నోడల్ సంస్థగా ఉంది. అలాంటి సాయ్‌కు స్థాయికి తగినట్లుగా నిధులు కేటాయింపు జరిగిందా అనే కచ్చితంగా అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. అటు నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్‌కు రూ.325 కోట్లు నేషనల్ సర్వీస్ స్కీమ్‌కు కూడా 325 కోట్లు.. నేషనల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్‌కు రూ.15 కోట్లు కేటాయించారు.

# క్లిష్ట పరిస్థితుల్లోనూ.. ప్రశాంతంగా ఉండటం అలా వచ్చిందే..సూర్యకుమార్ యాదవ్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ చరిత్రలో ఎంఎస్ ధోనీది ప్రత్యేక స్థానం. టీమ్ ఇండియాకు టీ20, వన్డే ప్రపంచ కప్‌ను అందించిన నాయకుడు. ఒత్తిడి సమయ ంలోనూ తనదైన అద్భుతమైన నిర్ణయాలతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించిన మిస్టర్ కూల్ కెప్టెన్. నిశ్శబ్దంగా కర్తవ్య బాధ్యతలను నిర్వర్తించిన ధోనీని టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తాడు. క్లిష్టమైన ట్రాక్‌లపైనా భారత్‌ను అద్భుతంగా నడిపించిన ధీశాలిగా అభివర్ణించాడు. టీ20ల్లో టాప్ ర్యాంకర్‌గా ఉన్న సూర్యకుమార్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడుతున్నాడు. కీలకమైన రెండో మ్యాచ్‌లో విజయతీరాలకు చేర్చిన సూర్య.. సిరీస్‌ను తేల్చే మూడో టీ20లోనూ రాణించేందుకు సన్నద్ధమవుతున్నాడు. సవాల్ విసిరిన లక్నో ట్రాక్‌పై ఎలాంటి ఆందోళన లేకుండా జట్టును గెలిపించడంపై సూర్యకుమార్‌ను విలేకర్లు ప్రశ్నించగా.. సిరీస్ మొదలైన రాంచీ నుంచే (ధోనీ సొంత రాష్ట్రం) ప్రారంభమై ఉంటుందని సరదాగా వ్యాఖ్యానించాడు.''న్యూజిలాండ్‌తోటీ20 సిరీస్‌రాంచీలో ప్రారంభమైంది. అక్కడి నుంచే 'ప్రశాంతంగా ఉండే వైఖరి' వచ్చి ఉంటుంది. అయితే, నేను అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టకముందు దేశవాళీ క్రికెట్‌ను భారీ స్థాయిలో ఆడాను. అది చాలా సహాయ పడింది. ఛాలెంజింగ్ విసిరే పిచ్‌ల మీదే ఆడటం బాగా ఉపయోగపడింది. అక్కడ ఏదైతే నేర్చుకొన్నానో.. దానినే ఇక్కడ అమలు చేస్తున్నా. సీనియర్ల ఆటను చూడటంతో పాటు, క్లిష్ట సమయాల్లో వారు ఎలా హ్యాండిల్ చేశారనేది వారి మాటల్లోనూ తెలుసుకోవడం కూడా అక్కరకొచ్చింది'' అని సూర్యకుమార్ వెల్లడించాడు.న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో కీలకమైన మూడో మ్యాచ్‌కుఅహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సిద్ధమైంది. ఇరు జట్లూ 1–1తో సమంగా నిలిచాయి. సిరీస్ విజేతను తేల్చే మ్యాచ్ కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇటీవల అండర్–19 మహిళల ప్రపంచకప్‌ను గెలిచిన భారత జట్టు ప్లేయర్లను బీసీసీఐ సత్కరించనుంది. క్రికెట్ దిగ్గజం సచిన్ చేతుల మీదుగా నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలను సిద్ధం చేసింది.

# విధ్వంసం.. ఊచకోత.. అంతకుమించి..

### బీపీఎల్‌లో విండీస్ వీరుడి సునామీ శతకం



ఢాకా: బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే అత్యంత ప్రమాదకర బ్యాటింగ్ విధ్వంసం మంగళవారం (జనవరి 31) ఖుల్నా టైగర్స్–కొమిల్లా విక్టోరియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లకు చెందిన నలుగురు బ్యాటర్లు రికార్డ స్థాయిలో 26 సిక్సర్లు బాదారు. ఇందులో కొమిల్లా విక్టోరియన్స్ ఆటగాడు జాన్సన్ చార్లెస్ చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఈ విండీస్ వీరుడు 56 బంతుల్లో 5 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో అజేయమైన 107 పరుగులు చేసి తన జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. చార్లెస్ సునామీ శత కం.. విధ్వంసం, ఊచకోత అన్న పదాలను దాటిపోయి, ఇంకే పదం వాడాలో తెలియనంత రేంజ్‌లో సాగింది. చార్లెస్‌కు పాక్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ (39 బంతుల్లో 73; 8 ఫోర్లు, 4 సిక్సర్లు) బీభత్సమైన హాఫ్ సెంచరీ తోడ వ్వడంతో ప్రత్యర్థినిర్దేశించిన 211 పరుగుల భారీ టార్గెట్‌ను కొమిల్లా విక్టోరి యన్స్ మరో 10 బంతులు మిగిలుండగానే ఛేదించి రికార్డు విజయం సాధిం చింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఖుల్నా టైగర్స్.. తమీమ్ ఇక్బాల్ (61 బంతుల్లో 95; 11 ఫోర్లు, 4 సిక్సర్లు), షాయ్ హోప్ (55 బంతుల్లో 91 నాటౌట్; 5 ఫోర్లు, 7 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోవడంతో నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోర్ చేసింది. విండీస్ బ్యాటర్ హోప్ సిక్సర్ల వర్షం కురిపించాడు. మహ్ముదుల్ హసన్ జాయ్ (1) తక్కువ స్కోరుకే ఔట్ కాగా.. అనంతరం కష్టసాధ్యమైన 211 లక్ష్యాన్ని ఛేదిం చేందుకు బరిలోకి దిగిన కొమిల్లా విక్టోరియన్స్.. ఆది నుంచే ఎదురుదాడికి దిగింది. ఓపెనర్ లిటన్ దాస్ (4) రిటైర్డ్ హర్ట్‌గా, కెప్టెన్ ఇమ్రుల్ ఖయేస్ (5) త్వరగా ఔటైనప్పటికీ.. మహ్మద్ రిజ్వాన్, జాన్సన్ చార్లెస్ బౌండరీలు, సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్ల దుమ్ముదులిపారు. వీరిద్దరి ధాటికి కొమిల్లా విక్టోరియన్స్ 18.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కొమిల్లా విక్టోరియన్స్.. సిల్హెట్ స్ట్రయికర్స్, ఫార్చ్యూన్ బారిషల్ జట్లతో సహా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది.

# మహిళల ఐపీఎల్ వేలానికి ముహూర్తం ఖరారు..

### ఫిబ్రవరి 11, 13 తేదీల్లో నిర్వహించే అవకాశం




న్యూఢిల్లీ:మహిళల ఐపీఎల్‌కు సంబంధించిన తొట్టతొలి వేలానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ముందు అను కున్న విధంగా వేలం ప్రక్రియను ఫిబ్ర వరి తొలి వారంలో కాకుండా ఫిబ్ర వరి 11, 13 తేదీల్లో నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు సమాచారం. మెజార్టీ శాతం డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీలను (ఐదులో నాలుగింటిని) దక్కించుకున్న యాజమాన్యాలు దుబాయ్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో బిజీగా ఉండనుండటం వేలం తేదీల్లో మార్పులకు కారణంగా తెలుస్తోంది.అందుకే ఐఎల్‌టీ20 ఫైనల్ ముగిసాక ఈ తంతుని నిర్వహించాలని ఆయా ఫ్రాంచైజీల యాజమాన్యాలు బీసీసీఐని కోరాయట. ఈ విషయంపై అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది. మరోవైపు వేలం ప్రక్రియను ఢిల్లీ లేదా ముంబై నగరాల్లో నిర్వహించే అవకాశం ఉంది. మహిళల టీ20 వరల్డ్ కప్ ముగిశాక మార్చి 4 – 24 మధ్యలో డబ్ల్యూపీఎల్‌ను నిర్వహిం చాలని బీసీసీఐ భావిస్తోంది.**డబ్ల్యూపీఎల్‌కు సంబంధించిన వివరాలు..**

**లీగ్లో మొత్తం జట్లు: 5**


మ్యాచ్‌ల సంఖ్య (అంచనా): 22

వేదికలు (అంచనా): బ్రబౌర్న్ స్టేడియం (ముంబై), డీవై పాటిల్ స్టేడియం (ముంబై)

**జట్లు తదితర వివరాలు..**

1. అదానీ స్పోర్ట్స్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ (అహ్మదాబాద్, 1289 కోట్లు)
2. ఇండియా విన్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ముంబై, 912.99 కోట్లు)
3. రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (బెంగళూరు, 901 కోట్లు) 4. జేఎస్‌డబ్ల్యూ జీఎంఆర్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఢిల్లీ, 810 కోట్లు)
5. క్యాప్రీ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లక్నో, 757 కోట్లు)

# ఇక సోషల్ మీడియా మోత మోగిపోవాలి..




నిమ్మళంగా కనపడే నిప్పుకొండ లాంటి పవన్ కళ్యాణ్, నిలువెత్తు రాజసంలా ఉండే బాలకృష్ణలు కలిస్తే మాటల తూటాలు పేలాల్సిందే అంటూ ఆహా ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. క్రేజీ ఎపిసోడ్కిట రెడీ అవ్వండి అంటూ ఆహా వాళ్లు ప్రోమోని రిలీజ్ చేసి ఎపిసోడ్‌పై అంచనాలని పెంచారు. ఫ్యాన్ అకౌంట్స్ పోస్ట్ చెయ్యడానికి రెడీ చేసిన డీపీ, ఆహా రిలీజ్ చేసిన కాసేపట్లోనే వైరల్ అయిపోయింది. అన్ని ఫ్యాన్ అకౌంట్స్ కామన్ డీపీని పోస్ట్ చేస్తున్నాయి.అన్‌స్టాపబుల్ షోకి గత రెండు సీజన్స్‌లో ఎంతోమంది స్టార్స్ వచ్చారు కానీ పవన్ కళ్యాణ్‌కి చేస్తున్న రేంజ్ సెలబ్రేషన్స్ మాత్రం ఏ హీరోకి చెయ్యలేదు. బాప్ ఆ ఆల్ ఎపిసోడ్స్ అంటూ ఆహా ఈ సీజన్ క్లోజింగ్ ఎపిసోడ్‌ని గట్టిగా ప్రమోట్ చేస్తుంది. ఫ్రైడే రిలీజ్ కావాల్సిన పవన్ కళ్యాణ్–బాలకృష్ణల ఎపిసోడ్‌ని ఫ్యాన్స్ కోసం ఒక్కరోజు ముందే అంటే గురువారం నైట్ 9 గంటలకే స్ట్రీమ్ చెయ్యనున్నారు. ప్రభాస్ వచ్చినప్పుడు ఆహా క్రాష్ అయ్యింది, ఇప్పుడు పవన్ కళ్యాణ్ అభిమానుల దెబ్బకి ఇంకేం అవుతుందో చూడాలి.కొంచెం ఫన్, కొంచెం పాలిటిక్స్, కొంచెం పర్సనల్ ఇలా పవన్ కళ్యాణ్ ని సంబంధించిన అన్ని విషయాలని బాలయ్య ఆడియన్స్‌కి తెలిసేలా చెయ్యబోతున్నాడట. ఒక టాక్ షో హిస్టరీలోనే ముందెన్నడూ లేని రికార్డ్స్‌ని క్రియేట్ చేసిన అన్‌స్టాపబుల్ షో సీజన్ 2 పవన్ కళ్యాణ్ ఎపిసోడ్‌తో ఎండ్ అయిపోతే మరి సీజన్ 3 ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? దాని అప్డేట్ ఎప్పుడు ఇస్తారు? సీజన్ 3 ఉంటుందా లేక ఇక్కడితో బాలయ్య టాక్ షోకి ఎండ్ కార్డ్ పడుతుందా అనేది తెలియాలి అంటే ఈ బాలయ్య–పవన్ కళ్యాణ్‌ల ఫైనల్ ఎపిసోడ్ వచ్చే వరకూ వెయిట్ చెయ్యాల్సిందే.


# 30 రోజుల్లో మైత్రీ మూవీ మేకర్స్ హ్యాట్రిక్!?



మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రారంభించినప్పుడు వరుసగా 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్', 'రంగస్థలం' చిత్రాలతో హ్యాట్రిక్‌ను సాధించింది. ఆ తర్వాత కొన్ని పరాజయాలు ఎదురయ్యాయి. తిరిగి 'ఉప్పెన', 'పుష్ప', 'సర్కారు వారి పాట'తో మరోసారి హ్యాట్రిక్‌ను ఈ సంస్థ అందుకుంది. మొదటి హ్యాట్రిక్ తర్వాత ఎలాగైతే కొన్ని పరాజయాలను అందుకుందో, సెకండ్ హ్యాట్రిక్ తర్వాత కూడా మూడు పరాజయాలను చవిచూసింది. అయితే ఈ యేడాది ప్రారంభంలోనే మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ జైత్ర యాత్ర మొదలెట్టింది. జనవరి 11న వచ్చిన బాలకృష్ణ 'వీర సింహారెడ్డి', 12న విడుదలైన చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'తో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్‌ను అందుకుంది. ఆ ఊపుతోనే ఇప్పుడు 30 రోజులు గడవకముందే ముచ్చటగా మూడో చిత్రం 'అమిగోస్'ను ఫిబ్రవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ 'అమిగోస్' మూవీలో మూడు భిన్నమైన పాత్రలతో జనాలను మెప్పించబోతున్నాడు. రెండు దశాబ్దాల క్రితమే షార్ట్ ఫిల్మ్ మేకర్‌గా అవార్డులను అందుకుని, ఆపైన 'వలయం' అనే ఫీచర్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన రాజేంద్ర రెడ్డి 'అమిగోస్' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. చిత్రం ఏమంటే 'అమిగోస్' అనేది ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల సొంత నిర్మాణ సంస్థ పేరు. టైటిల్ అనౌన్స్ మెంట్ నుండి జనాలలో ఆసక్తిని కలిగిస్తున్న 'అమిగోస్' కోసం నందమూరి బాలకృష్ణ 'ధర్మక్షేత్రం'లోని 'ఎన్నో రాత్రులొస్తాయి కానీ' అనే పాటను రీమిక్స్ చేశారు. తాజాగా విడుదలైన ఈ పాట సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. అలానే కళ్యాణ్ రామ్ గత చిత్రం 'బింబిసార' చక్కని విజయాన్ని అందుకోవడం, మైత్రీ మూవీ మేకర్స్ తిరిగి సక్సెస్ ట్రాక్ మీదకు రావడం 'అమిగోస్' కు కలిసొచ్చే అంశాలు. ఈ సినిమాలో ఏమాత్రం కొత్తదనం ఉన్నా తెలుగు ప్రేక్షకులు ఆదరించడం ఖాయం. ఇప్పటికే విడుదలైన సినిమా పాటలు, ప్రచార చిత్రాలను చూస్తుంటే ఆ కళ 'అమిగోస్'లో స్పష్టంగా కనిపిస్తోంది. సో నెల రోజుల వ్యవధిలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ హ్యాట్రిక్ సాధించే ఆస్కారం ఉంది. అదే జరిగే మైత్రీ మూవీ మేకర్స్ తన జర్నీలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించినట్టు!!


మనం సినిమా

# 'తెలుసా.. మనసా' అంటున్న పార్వతీశం



'కేరింత' ఫేమ్ పార్వతీశం హీరోగా జశ్విక హీరోయిన్‌గా వైభవ్ దర్శకత్వంలో వర్షా ముందాడ, మాధవి నిర్మిస్తోన్న న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్ స్టోరి 'తెలుసా.. మనసా..'. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రమిది. పల్లెటూరిలో బెలూన్స్ అమ్ముకునే మల్లిబాబు, అదే ఊర్లో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ సుజాతను ప్రేమిస్తాడు. ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ ఉంటుంది కానీ ఎప్పుడూ దాన్ని వ్యక్తం చేసుకోరు. అయితే ఉన్నట్లుండి మల్లిబాబు కలలు కూలిపోతాయి. సుజాతకు దూరం కావాల్సి వస్తుంది. మరి వారిద్దరూ కలుసుకున్నారా? లేదా? అనేదే ఈ చిత్ర కథ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. బుధవారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేసి చిత్ర యూనిట్‌కి అభినందనలు తెలిపారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు పార్వతీశం,జశ్వికతో పాటుసీనియర్‌నటీమణి రోహిణి హట్టంగడి కూడా ఉన్నారు.నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ స్వరాలు సమకూర్చుతున్న ఈ సినిమాకు ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కు సమంత క్షమాపణ



నటుడు విజయ్ దేవరకొండ అభిమానులకు సమంత క్షమాపణలు చెప్పారు. విజయ్‌తో కలిసి నటిస్తోన్న 'ఖుషి' షూట్‌లో తాను అతి త్వరలోనే పాల్గొంటానని ట్వీట్ చేశారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌ను ఆమె ట్యాగ్ చేశారు. అసలేం జరిగిందంటే..విజయ్ దేవరకొండ – సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఖుషి' గతేడాది పట్టాలెక్కింది. ఫీల్ గుడ్ ప్రేమకథా చిత్రంగా ఇది మొదలైంది. కశ్మీర్ నేపథ్యంలో ఈ కథ సాగనుంది. గతేడాది షూట్‌ను మొదలుపెట్టారు. కశ్మీర్ పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లోనూ సినిమాకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ క్రమంలోనే సమంత మయోసైటిస్ బారిన పడటంతో ఆమె కొన్ని నెలలపాటు షూట్‌కు దూరంగా ఉన్నారు. దీంతో సినిమా వాయిదా పడింది.కాగా, మయోసైటిస్ నుంచి కోలుకున్న సమంత ఇటీవల 'సిటాడెల్' కోసం రంగంలోకి దిగారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోని ఆమె తాజాగా ట్విటర్‌లో షేర్ చేయగా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేశారు. ''మేడమ్.. 'ఖుషి' సంగతి ఏం చేశారు?'' అని ప్రశ్నించారు. దానిపై స్పందించిన సామ్.. రౌడీ బాయ్ అభిమానులకు సారీ చెప్పి.. అతి త్వరలో సెట్లోకి అడుగుపెడతానని గుడ్‌న్యూస్ చెప్పారు.


# యంగ్ హీరో చేతికి 'కబ్జా'..




### మార్చి 17న విడుదల

కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ స్థాయిలో వస్తున్న మరో సినిమా 'కబ్జా'. ఉపేంద్ర, కిచ్చా సుదీప్ లాంటి స్టార్ హీరోస్ నటిస్తున్న ఈ పీరియాడిక్ గ్యాంగ్ స్టర్ డ్రామా మార్చ్ 17న ఆడియన్స్ ముందుకి రానుంది.శ్రియ హీరోయిన్‌గా నటిస్తున్న కబ్జా మూవీకి రవి బసూర్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బిగ్గెస్ట్ ఎస్సెట్‌గా నిలవనుంది. ఆర్ చంద్రు డైరెక్ట్ చేస్తున్న కబ్జా మూవీని చంద్రు, అలంకార్ పాండియన్ కలిసి ప్రొడ్యూస్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో అన్ని భాషల్లో రిలీజ్ కానున్న ఈ మూవీపై తెలుగు లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఈ అంచనాలని కాష్ చేసుకోవడానికి యంగ్ హీరో నితిన్ రెడీ అయ్యాడు. నితిన్‌కి చెందిన 'రుచిరా ఎంటర్టైన్మెంట్స్', 'ఎన్ సినిమాస్' సంయుక్తంగా కబ్జా సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని అనౌన్స్ చేస్తూ నితిన్ అఫీషియల్‌గా ట్వీట్ చేశాడు. హీరోగా గత కొంతకాలంగా ఆశించిన స్థాయి హిట్స్ అందుకోలేక పోతున్న నితిన్, ఇటీవలే కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మూవీని తెలుగులో రిలీజ్ చేశాడు. లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ కమల్ హాసన్‌కే కాదు నితిన్ బ్యానర్ కూడా చాలా హెల్ప్ అయ్యింది. మంచి ప్రైస్‌కి విక్రమ్ రైట్స్ కొన్న నితిన్, తెలుగులో సాలిడ్ ప్రమోషన్స్‌ని చేసి మంచి డబ్బులు వెనకేసుకున్నాడు. ఇప్పుడు మరో లార్జర్ దెన్ లైఫ్ సినిమా అయినా కబ్జా మూవీని కూడా నితిన్ అదే రేంజులో ప్రమో ట్ చేస్తే అతని డిస్ట్రిబ్యూషన్‌లో మరో విక్రమ్ రేంజ్ హిట్ తెలుగులో వచ్చే ఛాన్స్ ఉంది. ఉపేంద్ర మూవీకి, కిచ్చా సు దీప్‌కి తెలుగులో మంచి గుర్తింపుతో పాటు మార్కెట్ కూడా బాగానేఉంది.సో అది నితిన్‌ని ఇంకాస్త కలిసొచ్చే విషయం.

# మా దేవుడు నువ్వేనయ్యా... మా కోసం వచ్చావయ్యా



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పుడు అంటే పాన్ ఇండియా సినిమాలు ఎక్కువ అయ్యి యాక్షన్ మోడ్ లోకి వెళ్తున్నాయి కానీ ఒక దశాబ్దం క్రితం వరకూ ప్రతి సినిమాలో కామెడీ ఉండేది. కామెడీ అంటే బ్రహ్మానందం గారు ఉండాల్సిందే. వెయ్యికి పైగా సినిమాలలో కనిపించి, ఒక్క డైలాగ్ కూడా చెప్పకుండా కేవలం ఎక్స్‌ప్రెషన్స్‌తో మనల్ని నవ్వించిన బ్రహ్మానందం ఇటీవలే సినిమాలు బాగా తగ్గించారు. అప్పుడప్పుడూ జాతిరత్నాలు, వీర సింహా రెడ్డి లాంటి సినిమాల్లో అలా కనిపించి మనల్ని కాసేపు నవ్వించి వెళ్ళిపోతున్నారు కానీ బ్రహ్మానందం మార్క్‌తో ఫుల్ లెంగ్త్ సినిమా రాలేదు. మీమ్ పేజస్‌ని, ట్రోల్స్‌కి, సరదా జోకులకి ఇలా ఈరోజు సోషల్ మీడియాలో జరిగే ప్రతి కాన్వర్జేషన్‌కి బ్రహ్మానందం టెంప్లేట్లే నడిపిస్తున్నాయి. ఆయన మరోసారి ఫుల్ లెంగ్త్ కామెడీ క్యారెక్టర్ సినిమా చేస్తే ఎలా ఉంటుంది? మనం ఎంతగానో వెయిట్ చేస్తున్న ఆ మ్యాజిక్‌ని తెరపై మరోసారి చూపించడానికి దర్శకుడు తరుణ్ భాస్కర్ రెడీ అయ్యాడు. మన 'బ్రహ్మీ'ని రీలాంచ్ చేస్తున్నట్లు తరుణ్ భాస్కర్ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చాడు. 'నేను కామెడీ సినిమా చేస్తున్నాను, కామెడీ అంటే కామెడీ కింగ్ బ్రహ్మానందం ఉండాల్సిందే. మన ప్రతి ఇంట్లో ఉండే తాత క్యారెక్టర్ లో వీల్ చైర్‌కే పరిమితం అయిన వరద అనే క్యారెక్టర్‌లో బ్రహ్మానందం నటిస్తున్నారు' అంటూ తరుణ్ భాస్కర్ అనౌన్స్ చేశాడు. ఒక పోస్టర్‌ని కూడా రిలీజ్ చేస్తూ కీడా కోలా చిత్ర యూనిట్ నుంచి బ్రహ్మానందంకి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాడు. 'పేరు వరద–పోసేది పితుకంత' అంటూ బయటకి వచ్చిన ఈ పోస్టర్‌లో బ్రహ్మీ కలర్ ఫుల్‌గా భలే ఉన్నాడు. మరి ఈ పాన్ ఇండియా మూవీ బ్రహ్మీని మళ్లీ మనకి పూర్తి స్థాయి కామెడీ క్యారెక్టర్ లో చూపించి ఫుల్ మీల్స్ పెడుతుందేమో చూడాలి.

# ఇన్నాళ్లకు మైకేల్ జాక్సన్ బయోపిక్..

### హీరోగా జాఫర్ జాక్సన్ పేరు తెరపైకి..



పాప్ రారాజు మైకేల్ జాక్సన్ మరణం ఇప్పటికి మిస్టరీగానే ఉంది. 50 ఏళ్ళ వయస్సులో ఆయన మృతి చెందారు. ఇక ఆయన మరణాన్ని ఇప్పటికి సంగీత అభిమానులు జీర్ణించుకోలేకపో తున్న విషయం తెల్సిందే. ఆయన మన మధ్యలేకపోయిన బ్రేక్ డాన్స్ రూపంలో నిత్యం జీవించే ఉన్నాడు. మైకేల్ చనిపోయాకా ఆయన బయోపిక్ ను తీయడానికి చాలామంది ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మైకేల్ జీవితం అంటే వివాదాల పూతోట. సర్జరీలు, గొడవలు, ప్రేమలు, పెళ్లిళ్లు.. ఇలా అన్ని వివాదాలే. అవన్నీ కూడా సింగింగ్ రారాజు మీద అభిమానాన్ని చంపలేకపోయాయి. మూడుసార్లు ఆస్కార్ ను అందుకున్న జాన్ లోగన్. ఇక ఈ సినిమాకు అంటోనియో పుకో దర్శకత్వం వహిస్తుండగా మైకేల్ జాక్సన్ కుటుంబం నిర్మిస్తోంది. ఇక ఈ బయోపిక్‌లో మైకేల్ పాత్రలో ఎవరు నటిస్తారు అనేది పెద్ద ప్రశ్న. మైకేల్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న జాఫర్ జాక్సన్ లైన్‌లోకి వచ్చాడు. జాఫర్.. మైకేల్ తమ్ముడు కుమారుడు.. పాప్ సింగర్ అండ్ డాన్సర్. అతను కూడా ఈ పాత్ర చేయడానికి అదృష్టం చేసుకున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేసిన డైరెక్టర్.. త్వరలోనే ఈ బయోపిక్‌ను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారట. మరి ఈ బయోపిక్‌ను ఇండియాలో కూడా రిలీజ్ చేయమని అభిమానులు కోరుకుంటున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.